మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 02.09.2026 | సంపుటి : 01 | సంచిక : 244 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 02.09.2026 | Volume : 01 | Issue :244 | Pages : 12 | Cost : 2/- |




## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు

మిగతా2లో...

## కొండా వ్యవహారంపై పంచాయితీ

- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- దాదాపు గంట పాటు జరిగిన సమావేశం
- మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై రిపోర్ట్




## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో

మిగతా2లో...

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

- రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించి నట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400..

మిగతా2లో...

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

- సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు




## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

- 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన
- నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ




## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

అధికారులు, గణేశ్ ఉత్సవ సమితితో మంత్రి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** సెప్టెం బర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సన్నాహక సమావేశం జరిగింది.ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని

మిగతా2లో...

## ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

- ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదు
- ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ నివేదికపై బండి



**కరీంనగర్,సెప్టెంబర్ 01 :** ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై దుష్ప్రచారాలు తగవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై బండి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించు కోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్

మిగతా2లో...

## మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

మత్స్యకారులతో చంద్రబాబు మాటామంతీ



**నర్సాపురం,సెప్టెంబర్ 01 :** పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజ కవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్య మంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చ టించారు. తిరుమని స్వామి

మిగతా2లో...

బుధవారం, సెప్టెంబర్ 02, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# కొండా వ్యవహారంపై పంచాయితీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. మంగళవారం నాడిక్కడ లోధీ రోడ్ లోని కేసీ వేణు గోపాల్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. దాదాపు గంటసేపు పార్టీ, పాలనా అంశాలపై చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ, శాఖల మార్పు, మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం చైర్మెన్ జీ చిన్నారెడ్డిల తీరుపై క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు మరికొందరు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్న తీరు, దానివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న రాజకీయ నష్టం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానం ఫోకస్ చేయాలనీ సీఎం కోరినట్టు తెలిసింది. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దీనిపై లోతైన విచారణ జరిపిన తర్వాతే... నివేదికను అధిష్టా నంకు అందజేసినట్లు వివరించారు. మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి రిపోర్ట్ అందజేశారు. ఆయా శాఖల వారీగా పనితీరు వివరాలు, మంత్రుల వ్యవహారం, పార్టీలో మంత్రి పదవులు ఆసిస్తున్న నేతల పేర్లను ప్రస్తా వించినట్లు తెలిసింది. వీటితో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చ జరిగింది. సుదీర్ఘ కాలంగా పార్టీ వెన్నంటే ఉన్న సీనియర్లు, యువ నేతలకు అవకాశం కల్పిం చాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే సందర్భంలో వెయ్యి రోజుల పాలన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కార్య క్రమాలను తెలియజేశారు.

**నేడు కేసీతో మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ భేటి**

పార్టీ లైన్ దాటుతున్న నేతలకు చెక్ పెట్టేలా నేడు అధిష్టానం కీలక సమావేశం నిర్వహించనుంది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో ఏఐసీసీ హెడ్ ఆఫీసులో బుధవారం ఈ భేటి జరగనుంది. ఇందులో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు హాజరుకానున్నారు. ఈ భేటిలో కీలకంగా మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిల అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన తీరుపై రాష్ట్ర వ్యాప్త సంబురాలు, క్షేత్రస్థా యిలో పార్టీని మరింత బలోపేతం వ్యవ హారాలపై చర్చించనున్నారు. పార్టీ చీఫ్ ఖర్గేతోనూ పీసీసీ చీఫ్ భేటి కానున్నారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు.

ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళు న్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్ద్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

# కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు.

కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకు న్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి,

వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

# రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

**● దుర్మార్గ చర్యగా అభివర్ణించిన మంత్రి జూపల్లి**



**నాగర్ కర్నూల్,సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్య అని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మత రాజకీయాలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన సోనియాగాంధీ కుటుంబం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా ఈరోజు (మంగళవారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్ది హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

# యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్దిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రశాంతంగా గణెళిశ్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణెళిశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణెళిశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.

మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గ్టటెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణెళిశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణిం చారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# బండారి గూడెం గ్రామస్తులకు అండగా బిజెపి యువ నాయకుడు పూనేంసురేష్



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్. 1** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం బండారి గూడెం రహదారి నిర్మాణం సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్న పెద్దార్కూర్ పంచాయతీ బండారుగూడెం గ్రామంలో రోడ్డు మరమ్మత్తులు రిపేర్ వర్క్ చేస్తున్న బిజెపి యువ నాయకుడు పూణెం సురేష్ గత కొంతకాలంగా బండారుగూడెం గ్రామంలో రహదారి నిర్మాణం సక్రమంగా లేక గుంతలు గుంతల పడి ఉన్న రోడ్డు లో ప్రయాణాలు ఇబ్బంది పడుతున్న బండారిగూడెం గ్రామస్తులకు మేమున్నాము అని యువత మేల్కొని బిజెపి యువ నాయకుడు పూణెం సురేష్ సహకారంతో రోడ్డు మరమ్మత్తులు రోడ్డుపై ఉన్న గుంటలు మట్టితో పూడ్చి గ్రామస్తులకు తిరుగు ప్రయాణాలకు సొంత ఖర్చులతో సహకరి స్తున్న యువకులు. గ్రామాలలో సమస్యలు అధికారులు పరిష్కారం చేయకపోవటం వాటిని పరిసర ప్రాంతాల యువకులు మన గ్రామ సమస్యలను మనమే పరిష్కరించాలి అనే భావనతో బండారి గూడెం యువకులు చర్చించుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు

# ఇందిరమ్మ ఇళ్ల కట్టుకోలేని లబ్ధిదారులకు

- బ్యాంకు రుణాలు ఇప్పించే బాధ్యత మంత్రి జూపల్లి కృష్ణారావుదే. !
- బొల్లి కురుమయ్య బిఎస్పి కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు



**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 1** ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని వారికి బ్యాంకుల ద్వారా రుణాలుఇప్పించండి అని మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడటం సిగ్గుచేటని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇళ్లు కట్టించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరిగి రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "మీరు అధికారంలో ఉన్న మంత్రి. ఒక్క ఆదేశంతో సంబంధిత బ్యాంకు మేనేజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చి అర్హులైన లబ్ధిదారులకు రుణాలు ఇప్పించే అవకాశం మీకు లేదా?" అని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, బ్యాంకు రుణాలు తెచ్చుకోవాలని చెప్పడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారా? అని బొల్లి కురుమయ్య ప్రశ్నించారు. మంత్రి మాటలు చెప్పడం కాకుండా, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రుణాలు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "అధికారం మీ చేతుల్లో ఉన్నప్పుడు సమస్యను పరిష్కరించకుండా ప్రజలపై బాధ్యత నెట్టడం ఎందుకు? ప్రజలను మభ్యపెట్టే మాటలు కాకుండా, చేతల్లోచూపించండి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పార్టీ, ప్రజల తరఫున పోరాడుతుంది" అని బొల్లి కురుమయ్య స్పష్టం చేశారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

- లక్ష పది వేల నష్టం... బోరున విలపిస్తున్న రైతు..



**మద్దూరు సెప్టెంబర్ 1, ప్రజా వాణి,** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన రైతు కుక్కల రవి పాడి గేదె మంగళ వారం ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు రైతు రవి విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా రైతు బోరున విలపిస్తు అప్పులు చేసి లక్ష పది వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో తాడు తెంపుకుని వెళ్లి అతి తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వైర్ కాలికి చుట్టుకొని విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు తెలిపారు.

పేద రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి

గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రం

పశు పోషణపై ఆధార పడి జీవిస్తున్న రైతు కుక్కల రవి పాడి గేదె మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందని కుటుంబాన్నీ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# నూతన సిసి రోడ్లను ప్రారంభించిన చందంపేట సర్పంచ్



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్01, మన ప్రజావాణి:** మంగళవారం రోజున చందంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా గాంధీ విగ్రహం నుండి పెద్దమ్మ గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహులు, సెక్రటరీ సంతోష్ కుమార్, పాలకవర్గం సభ్యులు, లావణ్య, స్వామి, భూపాల్, రామకృష్ణ, నరేష్, గ్రామ పెద్దలు పొచ గౌడ్, గణేష్ గౌడ్ ,పెంట స్వామి,స్వామి, యాదగిరి, రమేష్, నాగరాజు, సిద్ధ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానమే ఉద్యోగుల భరోసా


- నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలి
- రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. గాలయ్య,




**చిన్నశంకరంపేట,సెప్టెంబర్01, మన ప్రజావాణి :** ఉద్యోగుల, ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రతకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెన్షన్ వ్యతిరేక దినం సందర్భంగా గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు ముప్పు ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని పాత పెన్షన్ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్, ఎం. కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# పెనుమూరులో రేపు ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి)సెప్టెంబర్ 1** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 2, బుధవారం పెనుమూరు మండలంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల ఎంపీపీ మహాసముద్రం హేమలతా సురేష్ రెడ్డి,గ్రూజ దొరస్వామి యాదవ్, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి, మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ NRI ప్రభుత్వ సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్ రెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జి కె. కృపాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ముందుగా ఉదయం ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తమ తమ పంచాయతీల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం అందరూ పెనుమూరుకు



చేరుకుని ప్రధాన కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఉదయం 11:30 గంటలకు పెనుమూరు వీ=హా కార్యాలయం సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అదే ప్రదేశంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల వైఎస్సార్‌సీపీ వీ=హా, వైస్ వీ=హాలు,గ్రూజ, వీ=జులు, మాజీ సర్పంచులు, మాజీ AMC చైర్మన్లు, మాజీ PACS చైర్మన్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్టేట్ డైరెక్టర్లు, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు, జీజూ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, యువజన విభాగం నాయకులు, మండల పార్టీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, యువత, ప్రజలు, జగనన్న మరియు వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. "మహానేత వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొనాలి" అని వారు పిలుపునిచ్చారు.

# రంగసముద్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖ ప్రత్యేక చర్యలు: అక్రమ ప్లాట్ల విక్రయదారులపై కఠిన హెచ్చరికలు

**పోరుమామిళ్ల సెప్టెంబర్ 01 ప్రజావాణి** మండల పరిధిలోని రంగసముద్రం గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం రెవెన్యూ అధికారులు విస్తృతమైన చర్యలు చేపట్టారు. రంగసముద్రం గ్రామంలోని సర్వే నంబర్ 1174/2 కు చెందిన 5 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, సర్వే నంబర్ 1306/1 లోని 5 ఎకరాలు, మరియు పంచాయతీ పరిధిలో ఉన్న పలు ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా లేఅవుట్లు (ప్లాట్లు) వేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల తహసిల్దార్ కర్నాటి విజయ్ కుమార్(ఎమ్మార్వో) రంగంలోకి దిగి,సదరు వివాదాస్పద ప్రభుత్వ భూముల్లో ప్రజలను హెచ్చరిస్తూ అధికారిక నోటీస్ బోర్డులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు.

ప్రజలకు తహసిల్దార్ హెచ్చరిక -- కొనే ముందు సరిచూసుకోండి!

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని తహసిల్దార్ ప్రజలకు బహిరంగ విజ్ఞప్తి చేశారు.



రంగసముద్రం పరిధిలోని వివాదాస్పద సర్వే నంబర్లలో భూములు కొనేందుకు ఆసక్తి ఉన్నవారు లేదా ఏవైనా అనుమానాలు ఉన్నవారు నేరుగా పోరుమామిళ్ల ఎమ్మార్వో కార్యాలయానికి (రెవెన్యూ ఆఫీస్) వచ్చి అధికారులను సంప్రదించాలని కోరారు. అక్కడి రికార్డులను పరిశీలించి పూర్తి వివరణ పొందిన తర్వాతనే కొనుగోలు ప్రక్రియలు జరుపుకోవాలని, లేనిపక్షంలో మోసపోతే ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.

బోర్డులు తొలగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ప్రభుత్వ భూముల రక్షణ కోసం అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు,ఫ్లెక్సీలను ఎవరైనా అక్రమార్కులు లేదా గుర్తు తెలియని వ్యక్తులు పీకివేసినా,ధ్వంసం చేసినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తీవ్రంగా హెచ్చరించారు. భూఆక్రమణదారులకు తావిచ్చేది లేదని,ఎంతటి వారైనా సరే చట్టం ముందు సమానమేనని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూముల వద్ద ఫ్లెక్సీల ఏర్పాటు, క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో పోరుమామిళ్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సుధాకర్ రెడ్డి,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో) ఓబయ్య, మండల సర్వేయర్ మరియు విలేజ్ సర్వేయర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో ప్రజలంతా సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

# ఏపీ ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లను విస్తృతంగా చేపట్టాలి

- మండల స్థాయి ఓరియంటేషన్‌లో జిల్లా కోఆర్డినేటర్ డా. వి. జయ ప్రకాష్ నాయుడు

**గంగవరం, సెప్టెంబర్ 1 ప్రజావాణి:** గంగవరం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, గంగవరం నందు ఏపీ ఓపెన్ స్కూల్ విద్యా విధానంపై మండల స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్, అసిస్టెంట్ కమిషనర్ డా. వి. జయప్రకాష్ నాయుడు పాల్గొని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఏపీ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ 2026 అడ్మిషన్లపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డా. జయ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ పొంది కోర్సులు పూర్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అందించే సర్టిఫికెట్లను ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువును



మధ్యలో నిలిపివేసిన యువతీ యువకులు, విద్యను కొనసాగించలేకపోయిన వారు, పై చదువులకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో విద్యకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఏపీ ఓపెన్ స్కూల్‌లో నమోదు చేయించాలని కోరారు. విస్తృతంగా నమోదు కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రస్థాయిలో ఏపీ ఓపెన్ స్కూల్ నమోదు శాతాన్ని ముందంజలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 10వ తరగతిలో ప్రవేశానికి రికార్డు షీట్ లేదా టీసీ లేదా జనన ధ్రువీకరణ పత్రంతో అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, మార్కుల జాబితా, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలతో అడ్మిషన్ పొందవచ్చని వివరించారు. ఏపీ ఓపెన్ స్కూల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులు సమీప అధ్యయన కేంద్రాలను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకుని అడ్మిషన్ పొందాలని సూచించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమరావతి--గుంటూరు నుంచి నేరుగా వారి చిరునామాకు పంపిస్తారని తెలిపారు. పరీక్ష ఫీజు, హాల్‌టికెట్ తదితర వివరాల కోసం సంబంధిత స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ఏపీ ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లను అమరావతి--గుంటూరు నుంచి నేరుగా పోస్టు ద్వారా వారి చిరునామాకు పంపిస్తారని డా. జయప్రకాష్ నాయుడు తెలిపారు. 2026 విద్యా సంవత్సరానికి ఏపీ ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర ఫార్మసీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- అధిక ఫీజుల దోపిడీతో విద్యార్థుల ఆందోళన
- కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు ఏబీఎస్ఎఫ్ వినతి
- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్

**హనుమకొండ ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 1** వరంగల్: విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న సహస్ర ఫార్మసీ కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థులతో కలిసి ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద నరేష్ మాట్లాడుతూ, సహస్ర ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల నుంచి నిర్ణయించిన ఫీజులకు అదనంగా వివిధ పేర్లతో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. స్పెషల్ ఫీజులు, పరీక్షల ఫీజులు తదితరాల పేరుతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం



మోపుతున్నారని ఆరోపించారు. కళాశాలలో చేరే సమయంలో ఒక విధమైన ఫీజు వివరాలు తెలియజేసి, చేరిన అనంతరం మరిన్ని ఫీజులు చెల్లించాలని కోరుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని నరేష్ పేర్కొన్నారు. విద్యార్థులు చెల్లించిన ఫీజులకు సంబంధించి సరైన రసీదులు అందించడం లేదనే ఫిర్యాదులు కూడా వస్తున్నాయని అన్నారు.

ఆర్థిక భారం.. విద్యార్థుల్లో ఆందోళన

ఇప్పటికే ఉన్నత విద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో అదనపు ఫీజుల వసూళ్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని ఏబీఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు ఫీజుల సమస్యలతో కళాశాల యాజమాన్యం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అకస్మాత్తుగా పెంచే ఫీజులను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్య అనేది వ్యాపారం కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అదనపు ఫీజుల వసూళ్లు జరుగుతున్నాయో సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. సహస్ర ఫార్మసీ కళాశాల యాజమాన్యం వ్యవహారంపై కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులు విచారణ జరిపి, విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల వివరాలను పరిశీలించాలని మంద నరేష్ కోరారు. విద్యార్థులకు న్యాయం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకుడు రాజేష్, శ్రీవాణి, వందన, కళ్యాణి, పావని, నవ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**దండేపల్లి, సెప్టెంబర్ 1 (సక్రమ ప్రజా పాలన):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రతి ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ద్వారక గ్రామపంచాయతీ సర్పంచి మురుమడుగు సత్యనారాయణ సూచించారు. ద్వారక గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచి మురుమడుగు సత్యనారాయణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షం పడినప్పుడు నీరు వృథాగా కాలువల్లోకి వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బంది ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి చేర్చి భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. తద్వారా బావులు,



బోరుబావుల్లో నీటి లభ్యత పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. "వాన నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టుకుందాం.. భూగర్భ జలాలను పెంచుకుందాం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ వర్షపు నీటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. నీటి కొరతను అధిగమించేందుకు నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు, వర్షపు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ద్వారక గ్రామపంచాయతీ లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఒక ఇంకుడు గుంత మరియు అంగన్వాడి స్కూల్లోఒక ఇంకుడు గుంత నిర్మించడం జరిగింద ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లగి శెట్టి సతీష్, సాంకేతిక సహాయకుడు సుభాష్, క్షేత్ర సహాయకుడు కొల్లూరి సతీష్ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# “కేసీఆర్‌ను తిట్టడం కాదు.. హామీలు అమలు చేయండి!”

- వెయ్యి రోజుల పాలనకు ప్రజలే తీర్పు.. రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజం
- మెదక్ మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 మన ప్రజావాణి** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని మాట్లాడారు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఇప్పటివరకు ప్రజలకు ఏం చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.“మైకు దొరికిన ప్రతిసారీ కేసీఆర్‌ను విమర్శించడం కాదు.. మీ వెయ్యి రోజుల పాలనే మీ పనితీరుకు సమాధానం” అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.

వెయ్యి రోజుల పాలనే సమాధానం!

కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.“నంది ఎవరో.. పంది ఎవరో మీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం చేస్తోంది” అంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రిపై వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని హితవు పలికారు.

కేసీఆర్‌ను తెలంగాణ చరిత్ర నుంచి చెరిపేయగలరా?

తెలంగాణ ఉద్యమానికి రథసారథిగా నిలిచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకుడు కేసీఆర్ అని పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్రను ఎవరూ విస్మరించలేరన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలను అమలు చేసి తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా నిలిపారని ఆమె పేర్కొన్నారు.

“వెయ్యి జన్మలెత్తినా కేసీఆర్ చేసిన పనులు చేయడం సాధ్యం కాదు. తెలంగాణ చరిత్ర నుంచి కేసీఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరమూ కాదు” అని వ్యాఖ్యానించారు.

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై పద్మాదేవేందర్‌రెడ్డి నేరుగా ప్రశ్నలు సంధించారు.పూర్తిస్థాయి రుణమాఫీ ఎక్కడ?
రైతుబంధు పరిస్థితి ఏమిటి?
మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ?
నిరుద్యోగ భృతి ఏమైంది?
అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రాజకీయ ప్రసంగాలు, ప్రచార ఆర్భాటాలు అవసరం లేదని.. తమ జీవితాల్లో కనిపించే మార్పు కావాలని అన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేతే అభివృద్ధా?

హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం, మూసీ ప్రాజెక్టు పేరుతో భూ సమస్యలు సృష్టించడం అభివృద్ధి కాదని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శించారు.

పేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు.

“సూర్యుడిపై ఉమ్మివేస్తే.. తిరిగి ముఖంపైనే పడుతుంది”

కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు చివరకు ఆ పార్టీకే రాజకీయంగా నష్టం చేస్తాయని పద్మాదేవేందర్‌రెడ్డి హెచ్చరించారు.“సూర్యుడిపై ఉమ్మివేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుంది. కేసీఆర్‌పై చేస్తున్న విమర్శలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఎదురుదెబ్బగా మారతాయి” అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రిపై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు.ప్రజలకు కావాల్సింది విమర్శలు కాదు.. పాలన రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం కంటే.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు.

వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచాలని, హామీల అమలుపై పూర్తి స్థాయి లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌పై విమర్శలు చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందడం కంటే.. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల హామీలను నెరవేర్చడంపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.

# గూడెం గోదావరి పుష్కరఘాట్ అభివృద్ధికి శ్రీకారం



**దండేపల్లి, సెప్టెంబర్ 1 (సక్రమ ప్రజా పాలన):**మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలం గూడెం గోదావరి వద్ద పుష్కరఘాట్ అభివృద్ధి పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, మంచిర్యాల జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గూడెం గోదావరి పుష్కరఘాట్‌ను భక్తులకు మరింత సౌకర్యవంతంగా,సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యతను పెంచేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతాపరంగా కూడా తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. గూడెం గోదావరి పుష్కరఘాట్ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక, పర్యాటకంగా మరింత గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీసు ఉప కమిషనర్ భాస్కర్, గూడెం సత్యనారాయణస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా రవాణా సంస్థ సభ్యులు అంకతి శ్రీనివాస్, లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, సహకార సంఘం చైర్మన్ నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘంనాయకులు గడ్డం త్రిమూర్తి, లక్సెట్టిపేట పట్టణఅధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, లక్సెట్టిపేట మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, మంచిర్యాల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్,జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, సర్పంచు లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, సహకార సంఘాల సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసులు కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యే



**ముదిగొండ సెప్టెంబర్ 1 ప్రజావాణి ప్రతినిధి** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై నరేంద్ర మోదీ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ మంగళవారం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య, జిల్లా నాయకులు మల్లెల అజయ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని చూసి ఓర్వలేకనే ప్రధాని మోదీ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐలతో అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం బీజేపీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాహుల్ గాంధీపై పెట్టిన తప్పుడు కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్ టౌన్‌లో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నూతన కమిటీల ఏర్పాటు

- సెప్టెంబర్ 9న చలో వరంగల్‌కు భారీగా తరలిరావాలి
- కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ మందరాజు మాదిగ






**కరీంనగర్, ఆగస్టు 31 (ప్రజావాణి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ టౌన్‌లో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎంఎస్, ఎంఎంఎం నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిలు మందా రాజు మాదిగ, దండు వరలక్ష్మి మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. కరీంనగర్ టౌన్ ఇన్‌చార్జిలు దండు అంజయ్య మాదిగ, గాలి వెంకటస్వామి మాదిగ, బుద్ధ వాణి మాదిగ ఆధ్వర్యంలో కరీంనగర్ టౌన్, రూరల్ ప్రాంతాలకు నూతన కమిటీల నిర్మాణం చేపట్టారు.ఈ సమావేశానికి జాతీయ నాయకులు రుద్రారం రామచందర్ మాదిగ, ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ, గడ్డం కొమురక్క మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి దండు మధు మాదిగ, దీకొండ రాజబాబు, కుమ్మరి మల్లేశం, రామంచ రాజేష్, కాశీపాక అశోక్, ఎండి కాలేజ్, బుద్దుల దివ్య, నల్ల భాగ్య, లోకిని అంజలి, బానోతు మంగ, తిరుమల దేవేంద్ర కుమారి, లంక విజయ మాదిగ, కాశీపాక మౌనిక మాదిగ, దేవుని పద్మ మాదిగ, భూక్య భారతి తదితరులను ఎన్నుకున్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ ఉద్యమం సాధించిన విజయాలు, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటాల గురించి వివరించారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగనున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నూతన కమిటీల జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కరీంనగర్ టౌన్, రూరల్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు “చలో వరంగల్” కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఓ పి ఎస్ పునరుద్ధరించాలి..

- ఉపాధ్యాయ సంఘాలు తహసిల్దార్ కు వినతి..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** సి పి ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రం ఇనుగుర్తి లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుంకరి శ్రీనివాసు లు కు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సెప్టెంబర్ ఒకటిని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్షన్ విద్రోహ దినంగా పాటించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న ఓ పి ఎస్ రద్దు చేయడం దారుణమన్నారు.ప్రభుత్వానికి తమ విలువైన వయసు లో కొన్ని దశాబ్దాల పాటు సేవలులందించి, రిటైర్మెంట్ అయిన తర్వాత వృద్ధాప్యంలో గౌరవప్రదమైన శేష జీవితానికి అవసరమైన పెన్షన్ లేకుండా చేయడం సరైంది కాదన్నారు. పెండింగ్ డిఏలు,బకాయిలను వెంటనే విడుదల చేసి చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పదవీ విరమణ పొందిన వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉప్పలయ్య,కదిర ప్రభాకర్, రాజు,సారంగపాణి, దయాకర్, సాగర్,ఇస్మాయిల్ పాషా,యాకయ్య,సుదర్శన్, మహమూద్ పాల్గొన్నారు.

# చేవెళ్లలో విద్యార్థుల గళం..!

- హాస్టల్ నిర్మాణంలో ఆలస్యం... ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా, ప్రభుత్వ తీరుపై నిరసన
- డిమాండ్లు నెరవేర్చకపోతే నిరవధిక దీక్షలు : ఎస్ఎఫ్ఐ హెచ్చరిక




**లిచేవెళ్ల, సెప్టెంబర్ 1 (ప్రజావాణి )** చేవెళ్ల ప్రాంతంలో విద్యార్థుల వసతి గృహాల నిర్మాణంలో జరుగుతున్న తీవ్ర ఆలస్యంపై ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. “విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు”, “వెంటనే హాస్టల్ నిర్మాణం ప్రారంభించాలి” అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆందోళన సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. 2018 సంవత్సరంలోనే ఎస్సీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలు మంజూరు అయినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. “ఒక్క ఇటుక కూడా వేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం” అని విమర్శించారు.

ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు సరైన వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, అద్దె ఇళ్లలో ఉండాల్సి వస్తోందని తెలిపారు. అద్దె గృహాల్లో మౌలిక సదుపాయాల లేమి, భద్రత సమస్యలు, చదువుకు అనుకూల వాతావరణం లేకపోవడం వల్ల విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, ఎస్సీ వర్గాలకు చెందిన విద్యార్థులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.చేవెళ్ల ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ సమస్యపై స్పందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నోసార్లు అధికారులను కలసి విన్నవించినప్పటికీ సమస్యను పట్టించుకోలేదని మండిపడ్డారు. “విద్యార్థుల సమస్యలపై ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదు? ఇంకా ఎంతకాలం నిర్లక్ష్యం కొనసాగుతుంది?” అని ప్రశ్నించారు.

వెంటనే వసతి గృహాల నిర్మాణాన్ని ప్రారంభించి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేసి రోడ్డు దిగ్బంధాలు, భారీ నిరసనలు, చివరికి నిరవధిక నిరాహార దీక్షలకు కూడా దిగుతామని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, విద్యార్థి నాయకులు, పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

- మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి --BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 01**మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -- BLR ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -- BLR కేక్ కట్ చేసి, ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -- BLR మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా కృషి చేస్తామని BLR తెలిపారు...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొయ్యడ రాజ కొమురయ్య మృతి

- కాంగ్రెస్ కండువా కప్పి కన్నీటి నివాళులర్పించిన నాయకులు.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొయ్యడ రాజ కొమురయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతి వార్తతో చల్వాయి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొమురయ్య మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొమురయ్య మృతి విషయం తెలుసుకున్న చల్వాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన స్వగృహానికి చేరుకున్నారు. కొమురయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొయ్యడ రాజ కొమురయ్య కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నాయకుడని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశారని గుర్తు చేశారు. పార్టీ కోసం ఆయన అందించిన సేవలు, కార్యకర్తలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధం ఎప్పటికీ మరువలేనివని అన్నారు.అనంతరం కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కాంగ్రెస్ నాయకులు ప్రార్థించారు. వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ, మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు అశోక్ గార్లు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాధా సుదర్శన్, తేళ్ల హరిప్రసాద్, గుండె బోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, చాపల నరేందర్ రెడ్డి, పడిదల సాంబయ్య, బోనగాని సారయ్య గౌడ్ ,జన్నారపు రమేష్, చిక్కుల వెంకటేష్, కొయ్యడ బాలు, జన్నారపు రాజమల్లు, వడ్డేపల్లి వెంకటస్వామి, గోద శంకర్, సూరపాక నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు తాల్క శత్రుజ్ఞ జన్మదిన వేడుకలు




**మేడిపల్లి సెప్టెంబర్ 01(మన ప్రజావాణి)** బీఆర్ఎస్ నాయకుడు తాల్క శత్రుజ్ఞ జన్మదిన వేడుకలను బోడుప్పల్ సర్కిల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శాలువాతో శత్రుజ్ఞకు శాలువాతో ఘనంగా సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉద్యమంలో తాల్క శత్రుజ్ఞ చురుకైన పాత్ర పోషించారని,పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి,బందారపు శ్రీదర్ గౌడ్,కాటం రాజిరెడ్డి,మీసాల గిరి,ఎల్లగొని శ్రీహరి గౌడ్,బొడగల్ల సదానంద్,ఆలీం,దేవరాజు,నర్సింగ్ నాయక్,కృష్ణ గౌడ్,ఉప్పలయ్య,యూత్ నాయకులు ఉప్పరి విజయ్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణకు నిరసన

- బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో ఆందోళన




**బెజ్జంకి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి)** టీజీఈ జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిస్తూ బెజ్జంకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీపీస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను రద్దు చేసి, ఓ పీ ఎస్ (పాత పెన్షన్ విధానం)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ డా. కే. సదానందంతో పాటు ఇతర లెక్చరర్లు పాల్గొని ప్రభుత్వాన్ని సీపీస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

# అసెంబ్లీలో ఆశా కార్యకర్తల సమస్యల పై చర్చించాలి

- కందునూరి శ్రీనివాస్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 01(ప్రజా వాణి )**అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి, పరిష్కారం దిశగా కృషి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాలలో ఆశ కార్యకర్తల సమస్య లను లేవనేత్తాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలం లోని ముల్కనూర్ పి హెచ్ సి ఎదుట మంగళవారం ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యానికి అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. రు.18 వేల వేతనం తోపాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న మూడు నెలల బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి భద్రత లేకుండా పనిచేస్తున్న ఆశాలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తూ,పని భారాన్ని,కఠినమైన టార్గెట్లను రద్దు చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు.వీటితో పాటు ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వారి సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ముల్కనూర్ వైద్య అధికారి డాక్టర్ వై.హన్మంతరావుకు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆశా యూనియన్ జిల్లా నాయకులు రమణ, మండల అధ్యక్షులు నమ్మి, కార్యదర్శి పి.రమాదేవి,మండల నాయకులు కౌసల్య, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 01(ప్రజా వాణి )** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పెండింగ్ లో ఉన్న డిఏలను విడుదల చేయాలని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి. వీరు నాయక్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి నాయక్,రెవెన్యూ సంఘం నాయకులు డిటి శ్రీరాం నాయక్,విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శివనాయక్ డిమాండ్ చేశారు. గార్ల మండల విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పట్టణ కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నూతన పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి, పాత పెన్షన్ ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ,పెట్టుబడిదారుల అవసరాలు తీర్చడానికి రూపొందించిన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ విధానం ఉద్యోగుల పదవి విరమణ అనంతరం ఆర్థిక భద్రతపై ప్రభావం చూపుతోందని తెలిపారు.సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ రెండున్నరేళ్ళు దాటిన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.ఇప్పటికైనా సౌకర్యాలతో కూడిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు మాచర్ల సుందర్ కుమార్, జి. బాలాజీ నాయక్,వీరు నాయక్, సురేందర్ రెడ్డి, పిఈటి శ్రీను, రజిత పార్వతి, మండల ప్రజా పరిషత్,తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌ఫోన్ అవసరం లేదు...!

- ఇంటర్నెట్ కూడా అక్కర్లేదు..!
- బటన్ ఫోన్‌తోనే యుపిఐ చెల్లింపులు..!
- ఫోన్ పే సంచలన సదుపాయం..!






**సెప్టెంబర్ 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
చేతిలో స్మార్ట్‌ఫోన్ లేదు.. ఇంటర్నెట్ డేటా లేదు.. అయినా డబ్బులు పంపించాలా..? ఇకపై ఆందోళన అవసరం లేదు. సాధారణంగా మనం ఉపయోగించే బటన్ మొబైల్ ఫోన్‌తోనే 'యుపిఐ' చెల్లింపులు చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ ఫోన్ పే 'యుపిఐ 123 పే' సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సదుపాయం ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం లేకపోయినా డిజిటల్ చెల్లింపులు చేసు కునే అవకాశం కలుగు తోంది.

**ఇంటర్నెట్ లేకున్నా చెల్లింపులు...**

ఇప్పటివరకు యుపిఐ ద్వారా డబ్బులు పంపాలంటే సాధారణంగా స్మార్ట్‌ఫోన్‌లో ఇంటర్నెట్ ఉండాలి. కానీ కొత్తగా తీసుకొచ్చిన ఈ సేవతో సాధారణ బటన్ ఫోన్ , పరిమిత 2జీ నెట్‌వర్క్ ఉన్న ప్రాంతాల్లోనూ యుపిఐ సేవలను ఉప యోగించుకునే అవకాశం ఉంటుంది. దీంతో స్మార్ట్ ఫోన్ ఉపయోగించని వారు , మొబైల్ డేటా అందుబాటులో లేని ప్రాంతాల్లో నివసించే వారు కూడా డిజిటల్ చెల్లింపు లు చేయగలుగుతారు. ముఖ్యంగా గ్రామీణ , మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సదుపాయం ఉపయోగ కరంగా మారే అవకాశం ఉంది.

**డబ్బులు పంపడం- తీసుకోవడం కూడా....**

యుపిఐ 123 పే ద్వారా సాధారణ బటన్ ఫోన్ వినియోగదారులు ఇతరులకు డబ్బులు పంపవచ్చు. అలాగే తమ ఖాతాలోకి డబ్బులు స్వీకరించవచ్చు. దుకాణాల్లో యుపిఐ చెల్లింపులు చేయడానికి కూడా ఈ సదుపాయం ఉపయోగపడుతుంది.

కెమెరా ఉన్న కొన్ని బటన్ ఫోన్లలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి చెల్లించే అవకాశం కూడా ఉంటుంది. అంతేకాకుండా బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందో తెలుసు కోవడం , గతంలో జరిగిన లావాదేవీల వివరాలను పరిశీలించడం వంటి సదు పాయాలు కూడా అందు బాటులో ఉంటాయి.

**యుపిఐ పిన్ తో భద్రత...**

యుపిఐ చెల్లింపుల్లో భద్రతకు ప్రాధాన్యత ఉంటుంది. ఈ సేవను ఉపయోగించడానికి ముందుగా బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకుని యుపిఐ పిన్ ఏర్పాటు చేసుకోవాలి. లావాదేవీ సమయంలో ఈ పిన్ ను ఉపయోగించడం ద్వారా చెల్లింపును పూర్తి చేయవచ్చు. అయితే , వినియోగదారులు తమ యుపిఐ పిన్ ను ఎవరితోనూ పంచు కోకూడదు. బ్యాంకు అధికారులు లేదా ఫోన్ పే సిబ్బంది పేరుతో ఎవరైనా పిన్ అడిగినా చెప్ప కూడదు.

**ఏ ఫోన్లలో లభిస్తుంది...?**

ఫోన్ పే ఈ సేవను సాధారణ బటన్ ఫోన్లలో అందుబాటులోకి తీసుకు రావడానికి నోకియా , హెచ్ఎండి , లావా , ఐటేల్ వంటి మొబైల్ తయారీ సంస్థలతో భాగ స్వామ్యాలు చేసుకుంది. ఎంపిక చేసిన కొన్ని మోడళ్లలో ఫోన్ పే 123 పే సదుపాయం ముందుగానే అందించేలా చర్యలు చేపట్టింది.

**గ్రామీణ ప్రజలకు మరింత ఉపయోగం...**

దేశంలో ఇప్పటికీ కోట్లాది మంది స్మార్ట్‌ఫోన్‌లకు బదులుగా సాధారణ బటన్ మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యం ఉండకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో ఇంటర్నెట్‌పై ఆధార పడకుండా యుపిఐ చెల్లింపులు చేసుకునే అవకాశం రావడం డిజిటల్ చెల్లింపుల విస్తరణకు ఉపయోగ పడనుంది. చిన్న దుకాణాలు , రోజువారీ అవసరాల కోసం చెల్లింపులు చేసే ప్రజలకు కూడా ఇది సౌకర్యంగా మారే అవకాశం ఉంది.

**మరిన్ని సేవలు రానున్నాయా...?**

ప్రస్తుతం డబ్బులు పంపడం , డబ్బులు స్వీకరించడం , వ్యాపారులకు చెల్లింపులు చేయడం , బ్యాలెన్స్ తెలుసుకోవడం , లావా దేవీల వివరాలు తెలుసు కోవడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో మొబైల్ రీచార్జ్‌లు , బిల్లుల చెల్లింపులు వంటి మరిన్ని సదుపాయాలను కూడా తీసుకురావాలని ఫోన్ పే యోచిస్తోంది.

**డిజిటల్ చెల్లింపుల్లో మరో ముందడుగు...**

స్మార్ట్‌ఫోన్ , ఇంటర్నెట్ ఉన్నవారికే పరిమితమైన డిజిటల్ చెల్లింపులను సాధారణ మొబైల్ ఫోన్ ఉపయోగించే ప్రజలకు కూడా చేరువ చేయడం ఈ సేవలో ప్రధాన ప్రత్యేకత. 'నా దగ్గర స్మార్ట్‌ఫోన్ లేదు..నేను యుపిఐ ఎలా ఉపయోగించాలి..?' అనే ప్రశ్నకు ఈ సదుపాయం ఒక సమాధానంగా మారనుంది. మొత్తంగా చూస్తే , స్మార్ట్‌ఫోన్ లేక పోయినా..ఇంటర్నెట్ డేటా లేకపోయినా..సాధారణ బటన్ ఫోన్‌తోనే యుపిఐ చెల్లింపులు చేసుకునే అవకాశం కోట్లాది మంది వినియోగదారులకు ప్రయోజనం కలిగించే అవకాశం ఉంది.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని ఖండిస్తూ

- బీజేవైఎం రాస్తారోకో
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 1 :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన గూండాలు దాడికి పాల్పడ్డారంటూ తీవ్రంగా ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాలను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య విలువలను, ప్రతిపక్ష పార్టీల హక్కులను కాలరాస్తూ దాడులకు పాల్పడటం సిగ్గుచేటని బీజేవైఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైనే జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి దాడులతో బీజేపీ శ్రేణులను భయపెట్టడం కాంగ్రెస్ పార్టీ వల్ల కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను ఆలస్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు.ఫీజులు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలకు తావివ్వకుండా బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, బీజేపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వేల్పుల రమేష్, బీజేవైఎం నాయకులు కూసనపల్లి మధుకర్, భగవత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రేండ్ల వేణు, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేందర్, బీజేపీ నాయకులు పోగుల రాజు, సిలివేరి మహేష్, కుక్క అంజి, ముక్కెర కుమార్, వెలిచల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 01** -ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది
-బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిల్లర నాయకుడు
బిజెపిలో విలువలు కలిగిన నాయకులు ఎంతో మంది ఉన్నారు ఇలాంటి చిల్లర కాని వలన ఆ పార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదు నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వచ్చి దాడి చేస్తే మేము ఊరుకుంటామా! తగిన బుద్ధి చెప్తాం ఇక్కడ బిజెపి-బీఆర్ఎస్ ఒక్కటే సంస్కారహీనంగా , విలువలు మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు తమ్ముని కార్పొరేటర్ కూడా గెలిపించుకోలేని చిల్లర గాళ్లు కూడా సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి పిచ్చి లేసినట్లుగా ప్రవర్తిస్తున్నారు.మరోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి దాడికి ప్రతిదాడి ఎప్పుడైనా ఉంటుందని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి బిజెపి శ్రేణులను తీవ్రంగా హెచ్చరించారు మంత్రి ఇంటిపై దాడి చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి కార్యాలయంలో దాక్కుంటున్నాడు.
దమ్ముంటే బయటికి రావాలని సవాల్ చేశారు
మంత్రి ఇంటిపై దాడి చేసి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకుంటామా! ప్రతిదాడి తీవ్రంగా ఉంటుందన్నారు
మేము ఎప్పుడైనా విలువలకు కట్టుబడి నిరసనలు తెలిపాము నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది.. కానీ ఈ విధంగా కాదు బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి చిల్లర గాడు అతనికి తగిన బుద్ధి చెప్పే వరకు వదిలిపెట్టం అతని తల్లిపై దాడి చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు చిల్లర పనులు చేస్తూ ఎప్పుడు సోషల్ మీడియాలో, పత్రికలలో రావాలని చూస్తున్నాడు అదేవిధంగా విలువలు మర్చి టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడు మమ్మల్ని ఎవరైనా రెచ్చగొడితే ఊరుకునే ప్రసక్తే లేదు నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పరామర్శల పేరుతో నల్లగొండకు వస్తే నల్లగొండ పోలిమేర నుంచి అడ్డుకొని తరిమి కొడతాం ప్రశాంతంగా ఉన్న నల్లగొండను రాజకీయ లబ్ధి కోసం కోసం రెచ్చగొడుతున్నారు మా సహనాన్ని చేతగానితనంగా భావిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి వారిని ఎక్కడ తిరగకుండా చేస్తాం ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, సమద్, ఇబ్రహీం, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు పలువురు కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దవంగర ఉన్నత పాఠశాలలో బాలికలకు పిసిఒడి సమస్యలపై అవగాహన కార్యక్రమం




**పెద్దవంగర సెప్టెంబర్ 01 ప్రజావాణి.**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దవంగరలో బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పిసిఒడి (పాలీసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) సమస్యలు మరియు నివారణ చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమశీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి అమృత హాస్పిటల్ తొర్రూర్, వైద్యురాలు డా. మిథాలి ముఖర్జీ బాలికలకు పిసిఒడి సమస్యకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను వివరించారు. మారుతున్న జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, శారీరక వ్యాయామం తగ్గడం వంటి కారణాల వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.బాలికలు పోషకాహారం తీసుకోవడం, ప్రతిరోజూ శారీరక వ్యాయామం చేయడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం మరియు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు డా. మిథాలి ముఖర్జీ సమాధానాలు అందించి, బాలికల ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని తెలిపారు.బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఎం ఏ ఓ బుదారపు శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. నాగ కార్తిక్, కరోనా రెమిడీస్ లిమిటెడ్ ప్రతినిధులు రామ్ రాజ్, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?

- ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?
- నిధుల వినియోగం, పనుల నాణ్యతపై సమగ్ర విచారణకు గ్రామస్థుల డిమాండ్

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా:జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులపై పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారుసీసీ రోడ్ల పనులు పూర్తికాక ముందే బిల్లులు మంజూరు చేశారా? పనులు పూర్తయ్యాయని చూపిస్తూ ప్రభుత్వ నిధులను చెల్లించారా? నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై అధికారులు సాంకేతికంగా,ఆర్థికంగా విచారణ నిర్వహించాలని కోరుతున్నారు.

పనుల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ తనిఖీ చేయాలి

సీసీ రోడ్ల నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన బేస్, సైడ్ మట్టి పనులు తదితర ప్రక్రియలు నిబంధనల ప్రకారం పూర్తయ్యాయా లేదా అనే విషయాన్ని క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రోడ్ల మందం, ఉపయోగించిన మెటీరియల్, బేస్ తయారీ, డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ ప్రమాణాలు తదితర అంశాలపై సాంకేతిక పరీక్షలు నిర్వహించి నివేదికను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.


బిల్లుల మంజూరుపై రికార్డుల పరిశీలన

పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేసినట్లు విచారణలో తేలితే, అందుకు బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్లు లేదా ఇతర సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అధికారులు కింది రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు:ఖ

- వర్క్ ఆర్డర్లు
- అంచనా వ్యయాలు
- కొలత పుస్తకాలు (MB)
- బిల్లులు, వౌచర్లు
- చెల్లింపు వివరాలు
- పనుల పూర్తి ధృవపత్రాలు
- నాణ్యతా పరీక్షల నివేదికలు
- గ్రామపంచాయతీ తీర్మానాలు
- సంబంధిత పరిపాలనా, సాంకేతిక అనుమతులు
- పనుల ఫొటోలు, ఇతర సంబంధిత రికార్డులు

ఇంకా చెల్లించాల్సిన బిల్లులు ఏమైనా ఉంటే, పనుల నాణ్యతపై




సాంకేతిక పరిశీలన పూర్తయ్యే వరకు నిబంధనల ప్రకారం వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గతంలో ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని ఆరోపణ

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులపై గతంలో కూడా ప్రజావాణి ప్రతినిధి ద్వారా పత్రికా ప్రకటన విడుదల చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

గతంలో ఫిర్యాదు లేదా ప్రకటన స్వీకరించి ఉంటే, దానిపై తీసుకున్న చర్యలు, నిర్వహించిన తనిఖీలు, పరిశీలించిన రికార్డులు, అధికారులు ఇచ్చిన నివేదికలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

గ్రామపంచాయతీ నిధులపై ప్రత్యేక ఆడిట్ చేయాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నిధులు నిబంధనలకు అనుగుణంగా వినియోగించారా? పనులు పూర్తికాకముందే బిల్లులు డ్రా చేశారా? పనుల నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? అనే అంశాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

అలాగే గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్లు మరియు ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనులను సంబంధిత సాంకేతిక అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి నాణ్యతపై నివేదిక ఇవ్వాలని కోరుతున్నారు.

పంచాయతీ కార్యాలయ నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు

ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హాజరు రికార్డులు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించాలని కోరుతున్నారు.

అదేవిధంగా గ్రామపంచాయతీ విద్యుత్ వినియోగం, విద్యుత్ బిల్లులు, వివిధ ఖర్చులు మరియు ఇతర నిధుల వినియోగంపై కూడా పూర్తి స్థాయి తనిఖీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రాణాలకు సంబంధించిన పనుల్లో నాణ్యత తప్పనిసరి

రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే భవిష్యత్తులో ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు, భద్రతకు సంబంధించిన అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన పనులు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

కలెక్టర్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర అభివృద్ధి పనులపై మంచిర్యాల జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయి సాంకేతిక, ఆర్థిక విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విచారణలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన లేదా అవినీతికి సంబంధించిన ఆధారాలు లభిస్తే, బాధ్యులపై వర్తించే నిబంధనలు, చట్టాల ప్రకారం శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రాథమిక ఆధారాలు లభిస్తే ఏసీబీ విచారణ చేపట్టాలి

ప్రభుత్వ నిధుల దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు అధికారుల విచారణలో బయటపడితే, చట్టపరమైన విధానాల ప్రకారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ద్వారా తదుపరి విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వర్క్ ఆర్డర్లు, వీడీలు, బిల్లులు, వౌచర్లు, చెల్లింపు వివరాలు మరియు ఇతర అధికారిక రికార్డులను నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

సర్పంచ్ పాత్రపై కూడా విచారణ జరపాలి

అభివృద్ధి పనుల అమలు, బిల్లుల ప్రక్రియ లేదా నిధుల వినియోగంలో గ్రామపంచాయతీ పాలకవర్గం లేదా సర్పంచ్‌కు సంబంధించి ఏవైనా అవకతవకలు ఉన్నాయనే ఆధారాలు లభిస్తే, వారి పాత్రపై కూడా నిబంధనల ప్రకారం విచారణ జరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విచారణలో ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే మాత్రమే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవరిపైనా ముందస్తుగా నేరారోపణ చేయకుండా నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులపై వచ్చిన ఆరోపణలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, అధికారిక రికార్డులు పరిశీలించి, వాస్తవ పరిస్థితిని ప్రజల ముందుంచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# చండుర్‌లో మండల స్థాయి SGF క్రీడా పోటీలు



**చిలిపిచెడ్. సెప్టెంబర్ 01 ప్రజావాణి** చిలిపిచెడ్ మండల పరిధిలోని ZPHS చండుర్ పాఠశాల ఆవరణలో మండల స్థాయి SGF క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ పోటీలలో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో U-14 మరియు U-17 విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి.

క్రీడ పోటీల షెడ్యూల్

మొదటి రోజు 02/09/2026(మంగళవారం)బాలికలకు. రెండవరోజు 03/09/2026 (బుధవారం)బాలురకు వయోపరిమితి నిబంధనలు U-14విభాగం 01/01/2013 తర్వాత జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. U-17 విభాగం 01/01/2010 తర్వాత జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ మండల స్థాయి SGF క్రీడా పోటీలు స్థానిక వీణా ప్రశాంత్ అధ్యక్షతన,MEOవిట్టల్ఆధ్వర్యంలోనిర్వహించబడతాయి. ZPHS చండుర్ ప్రధానోపాధ్యాయులు రమేష్ పర్యవేక్షణలో ఆటల నిర్వహణ కొనసాగుతుంది. ఈ పోటీల నిర్వహణలో మండల సీనియర్ PD సుజాత PETలు సత్యం, శారద తదితరులు సహకరించనున్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని నిర్వాహకులు కోరారు.

# ఘట్కేసర్ కాంగ్రెస్ నేతల ఆత్మీయ కలయిక.. కారుమూరి బాబురావు కోడలి రిసెప్షన్‌కు హాజరు



**ఘాట్ కేసర్, సెప్టెంబర్ 1:** ఘట్కేసర్ సీనియర్ నాయకుడు కారుమూరి బాబురావు కోడలి వివాహ రిసెప్షన్ వేడుకలు విజయవాడలోని పార్థసారథి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఘట్కేసర్ నుంచి పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ వార్డు సభ్యులు వెంకట్ నారాయణ, మాజీ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, సీనియర్ జర్నలిస్ట్ కిరణ్ కుమార్, కడుపోల్ల సుధాకర్ పాల్గొన్నారు. అలాగే దుండిగల్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుల బాబు, ఏసు పాదం, షేక్ బాబు మియా తదితరులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కారుమూరి బాబురావు కుటుంబ సభ్యులను అభినందిస్తూ, నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# ప్రజావాణి అనంతగిరి మండలం కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా
- పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలి: భూపాల్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి తెలిపారు. అనంతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ అఫ్జల్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, శాంతినగర్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్బర్, కొత్తపల్లి ఏసు, పల్లపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు...

# భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- 70 గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా సర్వే పనులను వేగవంతం చేయాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, తో కలిసి అన్ని జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ సర్వే, భూభారతి, తదితర రెవెన్యూ అంశాలపై ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించుకొని, దాని ప్రకారం పనులు పూర్తి



చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రామచంద్రపురం గ్రామంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించేందుకు రూపొందించిన పట్టా పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత రికార్డులు, రైతుల వివరాలను పక్కాగా పరిశీలించి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ



మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు. అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని, నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి , డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ , అన్ని మండలాల తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 250 మీటర్ల సర్వీస్ రోడ్డు కోసం ఇంత నిర్లక్ష్యమా

- అండర్‌పాస్, సర్వీస్ రోడ్డు కోసం ప్రజల ఆక్రందన
- ప్రతిరోజూ ప్రాణాలతో చెలగాటం హైవే దాటుతున్న విద్యార్థులు
- ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

**చిలుకూరు, సెప్టెంబర్ 01(ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని చిలుకూరు మండలం కట్టకోమ్ముగూడెం జంక్షన్ ప్రజలకు యమదారిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిని దాటాలంటే ప్రతి క్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం, గాయాలు సంభవించాయని స్థానికులు పేర్కొంటున్నారు. కట్టకోమ్ముగూడెం జంక్షన్‌ను ఆనుకుని ఉన్న ఈశ్వరరావు వెంచర్ సమీపం నుంచి అండర్‌పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే హైవేను నేరుగా దాటాల్సిన అవసరం లేకుండా పరిసర గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించవచ్చని స్థానికులు కోరుతున్నారు. బాబు నగర్, కట్టకోమ్ముగూడెం (రామాపురం), నరసింహాపురం, ఆర్లెగూడెం, కొత్త కొండాపురం, పాత కొండాపురం, చేన్నారిగూడెం, ఆచార్యగూడెం తదితర గ్రామాల నుంచి ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆటోల్లో హైవే దాటుతున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. జాతీయ రహదారిపై కార్లు, లారీలు, ఇతర





భారీ వాహనాలు వేగంగా దూసుకెళ్తుండటంతో రహదారి దాటడం సాహసంగా మారిందని వారు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యను గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు తెలిపారు. అండర్‌పాస్ నిర్మాణం కోసం పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం హుజూర్‌నగర్ వైపు ఉన్న అండర్‌పాస్ వరకు వాహనాలు సుమారు ఒక కిలోమీటర్ రాంగ్ రూట్‌లో వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా, ఈశ్వరరావు వెంచర్ సమీపం నుంచి అండర్‌పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన కట్టకోమ్ముగూడెం జంక్షన్ సమస్యపై ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకముందే అండర్‌పాస్ నిర్మాణం లేదా తాత్కాలికంగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కంటిమీద కునుకు లేదు.. అడుగు తీసి అడుగు వేయలేము!

- కేసముద్రంలో వీధి కుక్కల స్వైరవిహారం.. భయం గుప్పిట్లో మున్సిపాలిటీ!
- రహదారులపై గుంపులు గుంపులుగా 'గ్రామసింహాలు'స్కూళ్లకు వెళ్లాలంటేనే చిన్నారుల వణుకు.. వృద్ధుల విలవిల.
- రక్తం చిందకముందే రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్.
- మున్సిపల్ సార్లకు వినపడడం లేదా ఈ ఆర్తనాదాలు?





**కేసముద్రం, సెప్టెంబర్ 1,ప్రజావాణి.** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద నరకప్రాయంగా మారింది. పట్టణంలో ఎటు చూసినా గ్రామసింహాలే రాజ్యమేలుతున్నాయి. కుక్కల స్వైరవిహారంతో స్థానిక ప్రజలు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. ఇళ్లలోంచి అడుగు బయటకు పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అంతర్గత వీధులు అనే తేడా లేకుండా కుక్కలు గుంపులు గుంపులుగా చేరి కాలయముడిలా మాటు వేస్తున్నాయి. బైక్‌లపై వెళ్లేవారిని వెంబడించడం, కాలినడకన వెళ్లే వృద్ధులు, మహిళలపైకి ఉరకడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది.

భయం గుప్పిట్లో కాలనీలు.. స్కూలుకు వెళ్లాలంటే వణుకు!

మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. చిన్న పిల్లలు ఒంటరిగా వీధిలోకి రావాలంటేనే తల్లిదండ్రులు వణికిపోతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కుక్కలు వెంబడిస్తుండడంతో, పిల్లలను స్కూళ్లకు పంపించాలన్నా భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలువురు రాత్రి వేళల్లోనైతే వీటి భీభత్సం వర్ణనాతీతం. కంటిమీద కునుకు లేకుండా మొరుగుతూ కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి ప్రజలు చెబుతున్నారు.

# నీటి చుక్కను ఒడిసిపడదాం.. భూగర్భ జలాలను కాపాడుదాం

● చిలుకూరులో 'తెలంగాణ జలసిరి'పై భారీ ర్యాలీ.. నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన



**చిలుకూరు, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** నీటి ఆవశ్యకత, భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి కొరతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'తెలంగాణ జలసిరి' కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలుకూరు గ్రామంలో రైతులు, ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడే అవకాశాల నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు నిర్మించడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా వాటర్ రీచార్జ్ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని అవగాహన కల్పించారు. ర్యాలీలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటి సంరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని వృథా చేయకుండా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ సీఈవో శిరీష, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఏపీవో నిర్మల, పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్, పలువురు వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

● మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**టేక్మాల్ సెప్టెంబర్ 1: (మన ప్రజావాణి)** జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని, ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంట నమోదు పూర్తయినట్లు వివరించారు. పంటల నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పంటల నమోదు ఆధారంగానే రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంటల కొనుగోలు, తదితర ప్రయోజనాలు అందే అవకాశం ఉన్నందున నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30 వరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్, స్థానిక తహసీల్దార్, తులసి రామ్ ,స్థానిక సర్పంచ్, మాధవి, నరసింహారెడ్డి, ఏ ఈ ఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



● తేల్ల రవికుమార్.

**కోటగిరి/ప్రజావాణి:-** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు. మంగళవారం కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెల్ల రవికుమార్ మాట్లాడుతూ. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వారం రోజులపాటు మండలంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మోసపూరిత హామీలపై వివరిస్తూ ప్రజలకు ఎంత మేరకు బాకీ పడ్డారో అవగాహన కల్పించాలి అని అన్నారు. గత 3 సం.ల కాంగ్రెస్ పాలన ముగిసిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్,శంకర్ గౌడ్, మిషన్ పాషా,మసూద్,గంగా ప్రసాద్ గౌడ్,మోరే గౌతమ్,గగన్,కమ్మరి మంజు నాథ్,వడ్ల శ్రీనివాస్,గూడు సాబ్,ఆకుల విఠల్,ఉష్కల సాయిలు,మస్కుల దత్తు, రఘువీర్,మేత్రీ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# సామినేని సరస్వతి మృతి పట్ల సండ్ర నివాళి

● పొదిల దేవేంద్రనాథ్ కుటుంబాన్ని పరామర్శ





**ముదిగొండ సెప్టెంబర్ 1 ప్రజావాణి ప్రతినిధి** మాజీ ఎమ్మెల్సీ సామినేని హిమవంతరావు సతీమణి సరస్వతి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం ఉదయం మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి ఆమె భౌతిక ఖాయం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రమేష్ ను పరామర్శించారు వారికి తన ప్రగాఢ సానుభూతులు తెలియజేస్తూ సరస్వతి కి సంతాపం ప్రకటించారు కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ స్థానిక సర్పంచ్ చెరుకుపల్లి జగన్ బీఆర్ఎస్ మండల నాయకులు పచ్చ సీతారామయ్య బత్తుల వెంకట్రావు చెరుకుపల్లి బిక్షం మల్లేపల్లి శంకర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు పొదిల రవికుమార్ కు పరామర్శ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిల దేవేంద్రనాథ్ కుటుంబాన్ని ఈ సందర్భంగా తన స్వగ్రామమైన ఖానాపురం గ్రామంలో ఇంటికి వెళ్లి పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రమటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు దేవేంద్రనాథ్ కుమారుడు రవి కుమారును పరామర్శించి మనోధైర్యంను ఇచ్చారు వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

# భూమిపై అదే చివరి రోజా నవంబర్ 13న ఏం జరగబోతుంది..?

**(ప్రజావాణి) సెప్టెంబర్ 1 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** నవంబర్ 13, 2026.. ఈ తేదీని గుర్తుపెట్టుకోండి.. ఎందుకంటే ఆ రోజుతో ఈ ప్రపంచం అంతమైపోతుందంటూ ఇంటర్నెట్ మొత్తం ఒకటే చర్చ. దాదాపు 60 ఏళ్ల క్రితం ఒక ప్రముఖ శాస్త్రవేత్త చెప్పిన జోస్యం ఇప్పుడు నిజం కాబోతుందంటూ ప్రచారాలు హోరెత్తుతున్నాయి. ఏఐ విషయంలో ఆయన చెప్పిందే నిజమైతే.. ఈ ప్రళయం కూడా నిజమేనా? అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..మరి కొద్ది రోజుల్లో ప్రపంచం అంతం కాబోతుందా..? గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఒక పాత పరిశోధనా నివేదిక నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇది కాస్త చాలా మంది ఆందోళనకు దారితీసింది. ప్రపంచ వినాశనం.. సరిగ్గా 2026 నవంబర్ 13 నాటికి భూమిపై మానవ మనుగడ సంక్షోభంలో పడుతుందని, ప్రపంచం తీవ్ర విపత్తును ఎదుర్కొంటుందని 1960లో సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక గణిత నమూనాను ప్రస్తావిస్తూ పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. ఆరు దశాబ్దాల క్రితం వెలువడిన ఒక పరిశోధనా పత్రం ఆధారంగా సాగుతున్న ఈ ప్రచారం వెనుక ఉన్న అసలు వాస్తవాలేమిటో సమగ్ర పరిశీలన.

1960 నాటి పరిశోధన ఏమిటి? ఎవరు చేశారు?

ఈ చర్చకు మూలం 1960లో ప్రఖ్యాత సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక పరిశోధనా వ్యాసం. అమెరికాలోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ సైబర్నెటిక్స్ శాస్త్రవేత్త హైన్జ్ వాన్ ఫోర్స్టర్, ప్యాట్రిసియా ఎం. మోరా, లారెన్స్ డబ్ల్యూలతో కలిసి ఈ అధ్యయనాన్ని రూపొందించారు. 1960ల కాలంలో ప్రపంచ జనాభా కేవలం 300 కోట్లు మాత్రమే. అప్పట్లో పశ్చిమ




దేశాల్లో నమోదవుతున్న జనాభా పెరుగుదల ధోరణులను, చారిత్రక గణాంకాలను పరిశీలించిన పరిశోధకులు భవిష్యత్తు కోసం ఒక గణిత నమూనాను సిద్ధం చేశారు. జనాభా పెరుగుదల రేటు ఏమాత్రం తగ్గకుండా నిరంతరం అదే వేగంతో విస్తరిస్తూ పోతే, 2026 నవంబర్ 13 నాటికి మానవ జనాభా గణిత పరిభాషలో అనంత స్థాయికి చేరుకుంటుందని వారు లెక్కగట్టారు. అంటే భూమి తన సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయి, వనరుల కొరతతో తీవ్ర సంక్షోభం తలెత్తుతుందని ఒక హెచ్చరికగా వెల్లడించారు.

ఏఐ హెచ్చరికలతో లింక్ చేస్తున్న నెటిజన్లు

ఈ పాత సిద్ధాంతం ఇప్పుడు ఇంతగా వైరల్ కావడానికి మరొక బలమైన కారణం ఉంది. హైన్జ్ వాన్ ఫోర్స్టర్ ఏఐ రంగంలో కీలక శాస్త్రవేత్త. వాన్ ఫోర్స్టర్ 1995లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఏఐ సామర్థ్యాల గురించి మాట్లాడుతూ.. "ఒక కంప్యూటర్ నిర్దిష్ట పనిని చేయగలగడం వేరు, ఆ విషయాన్ని మానసికంగా అర్థం చేసుకోవడం వేరు. యంత్రాలు మనుషుల్లా ఆలోచిస్తాయని భావించడం పెను ప్రమాదకరం" అని రోబోల ఉదాహరణతో స్పష్టం చేశారు. ప్రస్తుతం లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, చాట్‌బాట్‌లతో మనుషులు సంభాషిస్తూ, వాటితో భావోద్వేగ అనుబంధాలు ఏర్పరుచుకుంటున్న తరుణంలో ఫోర్స్టర్ చెప్పిన ఏఐ హెచ్చరికలు అక్షరాలా నిజమయ్యాయి. దాంతో ఏఐ గురించి ఆయన చెప్పిన మాట నిజమైనప్పుడు, 2026 నాటి జనాభా విపత్తు జోస్యం కూడా నిజం కావచ్చు కదా? అనే భావన నెటిజన్లలో బలపడింది. శాస్త్రీయ వాస్తవం ఏమిటి?

ఈ ప్రచారంలో ఎలాంటి శాస్త్రీయ వాస్తవికత లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. 1960ల నాటి సమీకరణం కేవలం జనాభా వృద్ధి రేటు ఎప్పటికీ తగ్గదు అనే ఊహాజనిత సిద్ధాంతంపై ఆధారపడింది. విద్య, వైద్య రంగాల విస్తరణ, పట్టణీకరణ, మహిళా సాధికారత కారణంగా ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా సుమారు 8.3 బిలియన్లు మాత్రమే. ఈ శతాబ్దం చివరి నాటికి జనాభా గరిష్ట స్థాయికి చేరి, ఆపై క్రమంగా స్థిరీకరణ చెందుతుందని ఐక్యరాజ్యసమితి గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

అసలు నిజం ఏంటీ..?అసలు ఆ పరిశోధనా పత్రం భూమి అంతం అవుతుందని చెప్పలేదు. అనియంత్రిత జనాభా పెరుగుదల వల్ల వచ్చే సమస్యలను హెచ్చరించడానికి రూపొందించిన ఒక గణిత ప్రయోగం మాత్రమే. శాస్త్రీయంగా ఆ అంచనాలు ఎప్పుడో తప్పని రుజువయ్యాయి కాబట్టి, నవంబర్ 13న ప్రపంచ వినాశనం జరుగుతుందనే ప్రచారాలు కేవలం ఆధారాల్లేని వదంతులేనని స్పష్టమవుతుంది.

# ఏకలవ్య మోడల్ స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్ అంకిత్

- పాఠశాలలో భవనాలు, వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, ఆర్ఓఆర్ ప్లాంట్ పరిశీలన..
- విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్
- స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న, కుళ్ళిన వంట సామాగ్రీ పదార్థాలపై క్యాటరింగ్ అసిస్టెంట్ మంగీలాల్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్
- సక్రమంగా విధుల నిర్వహించాలని సిబ్బందిని హెచ్చరించిన జిల్లా కలెక్టర్









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (01 సెప్టెంబర్ 26):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ - పాల్వంచను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా మంగళవారం రోజు తనిఖీ చేశారు. ఈ పాఠశాల 15 ఎకరాల విస్తీర్ణంలో 2017 ఏడాదిలో నిర్మించగా గతంలో పాల్వంచ ప్రాంతంలో ఉండగా, ప్రస్తుతం కొత్తగూడెం ప్రాంతానికి తరలించిన ఈ ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 480 మంది విద్యార్థులకు విద్యా తరగతులు, వసతి సౌకర్యాలు అందుతుండగా, ఆ భవన సముదాయాలను, పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలు జిల్లా కలెక్టర్ పాఠశాల ఇన్చార్జి మున్సిపల్ ప్రశంజీత్ భూసాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టీచింగ్ విభాగంలో 23 రెగ్యులర్ సిబ్బంది, 12 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని,నాన్ టీచింగ్ విభాగంలో ఐదుగురు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. 240 మంది బాలికలకు, 240 మంది బాలురకు ప్రత్యేక వార్డెన్స్ వేర్వేరుగా ఉన్నారని, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. విజయ గత నెల ఆగస్టు 17వ తేదీ నుంచి సెలవుల్లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ పాఠశాల ఆవరణలో ఉన్న డైనింగ్ హాలులో వంట వండుతున్న కుకింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన వంటకాలను అన్నం, పప్పు, సాంబార్,రసం, పెరుగు, కోడిగుడ్లను, రాత్రి భోజనం కోసం వంట చేసేందుకు సిద్ధం చేసుకున్న కాయగూరలను పరిశీలించి, కుకింగ్ చేసే వంట మనిషితో, హెల్పర్లతో మాట్లాడారు. ఎన్ని సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నారని, నాణ్యతతో కూడిన పౌష్టికాహారం విద్యార్థులకు సిద్ధం చేసి అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అప్పుడే విద్యార్థులతో పాటు పాఠశాల ఆవరణ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అదేవిధంగా డైనింగ్ హాల్ లో ఉన్న స్టోర్ రూమ్, ఆర్.ఓ.ఆర్ ప్లాంట్ ప్రాంతాలను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న కాయగూరలు, ఉల్లిగడ్డ, నిల్వ ఉన్న పప్పు దినుసులు, బియ్యం, సబ్బులు, సరపు, షాంపులు, తదితర సామాగ్రిని ఎప్పుడు కొనుగోలుచేశారని, ఎంతకాలం నుంచి నిల్వ ఉంచుతారని క్యాటరింగ్ అసిస్టెంట్ మంగీలాల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నిల్వ ఉన్న బెల్లం కుళ్ళి ఉండడాన్ని పరిశీలించి క్యాటరింగ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏకలవ్య పాఠశాలలో వాచ్మెన్ గా పనిచేస్తున్న సుజాత తన సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళింది. విధులు నిర్వహించాలంటే సెక్యూరిటీ రూమ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సెక్యూరిటీ రూమ్ నిర్మించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా పాఠశాలకు రావాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, అంతర్గత రోడ్లు పరిస్థితి మరీ దారుణమని పలు సమస్యలు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, రెవెన్యూ సిబ్బంది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కీళ్ల సమస్యలకు రోబోటిక్ చికిత్స....యశోద సోమాజిగూడలో అధునాతన సేవలు

- డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఆధునిక ఆర్థోపెడిక్ చికిత్సలు.. 5,000కుపైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల అనుభవం
- ఆర్మూర్‌లో ప్రతి నెల తొలి మంగళవారం లక్ష్మీ నారాయణ ఫిజియోథెరపీ క్లినిక్‌లో డాక్టర్ లోకేష్ కన్సల్టేషన్






**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 01(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని కీళ్ల సమస్యలు, లిగమెంట్ గాయాలు, తీవ్రమైన గాయాలు, జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరమున్న వారికి నిపుణుల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా ప్రతి నెల మొదటి మంగళవారం ఆర్మూర్‌లోని లక్ష్మీ నారాయణ ఫిజియోథెరపీ క్లినిక్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా కీళ్ల సమస్యలు, లిగమెంట్ గాయాలు, తీవ్రమైన గాయాలు, జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరమున్న వారికి నిపుణుల కన్సల్టేషన్ అందించనున్నారు. ఆర్థోపెడిక్స్ విభాగంలో 14 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, కాంప్లెక్స్ ట్రామా, కీహోల్ సర్జరీ, లిగమెంట్ గాయాల చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నారు. ఇప్పటివరకు మోకాలు, తుంటి మార్పిడితో సహా 5,000కుపైగా జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు నిర్వహించారు. అలాగే 1,000కుపైగా రోబోటిక్-అసిస్టెడ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు చేసిన అనుభవం ఆయనకు ఉంది. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో మరింత నైపుణ్యం సాధించేందుకు డాక్టర్ లోకేష్ సింగపూర్‌లో ఫెలోషిప్ పూర్తి చేశారు. అక్కడ ఆధునిక రోబోటిక్-అసిస్టెడ్ సర్జికల్ విధానాల్లో శిక్షణ పొందారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా శస్త్రచికిత్సను కచ్చితత్వంతో ప్లాన్ చేయడంతో పాటు, ఇంప్లాంట్ ను సరైన స్థానంలో అమర్చేందుకు వీలవుతుందని తెలిపారు. "జాయింట్ రీప్లేస్‌మెంట్ విజయవంతం కావడంలో టెక్నాలజీ ఒక భాగం మాత్రమే. పేషెంట్‌కు సరైన పరీక్షలు నిర్వహించి, వారి పరిస్థితికి అనుగుణంగా సరైన చికిత్సా విధానాన్ని ఎంపిక చేయడం ఎంతో కీలకం" అని డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో అధునాతన మౌలిక సదుపాయాలతో పాటు నిపుణులైన మల్టీడిసిప్లినరీ వైద్య బృందం అందుబాటులో ఉంది. సంక్లిష్టమైన ఆర్థోపెడిక్ సమస్యలకు ఆధునిక పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్స అనంతర సంరక్షణను అందిస్తున్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మూడు దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తోంది. హైదరాబాద్‌లో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో నాలుగు ఆసుపత్రులు, మొత్తం 4,000 పడకల సామర్థ్యంతో వైద్య సేవలు కొనసాగిస్తోందని తెలిపారు.

# బెజ్జంకి మండల ఎమ్మార్పీఎస్ -- ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

- సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేస్తాం
- నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి బలమైన ఉద్యమ సైన్యాన్ని తయారు చేస్తాం

**బెజ్జంకి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల ఎమ్మార్పీఎస్-- ఎంఎస్పి నూతన కమిటీ ఎన్నిక సమావేశం మండల ఇన్చార్జి చింతకింది పరశురాములు ఆధ్వర్యంలో, మండల కన్వీనర్ వడ్లూరి పరశు రాములు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, జిల్లా కన్వీనర్ ముక్కపల్లి రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణను సాధించిందని తెలిపారు. మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి పలు సంక్షేమ పథకాలు సాధించామని పేర్కొన్నారు. మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం




పోరాడుతామని అన్నారు.ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తామని, నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన ఉద్యమ సైన్యాన్ని తయారు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సుకు నూతన కమిటీ బాధ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.అనంతరం ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి బెజ్జంకి మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా జేరిపోతుల మధు మాదిగ, అధికార ప్రతినిధిగా నల్గొండ చంద్రశేఖర్ మాదిగ ఎన్నికయ్యారు.ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా వడ్లూరి పరశు రాములు మాదిగ, అధికార ప్రతినిధిగా జనగాం పోషయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి మల్లేశం మాదిగ, ఉపాధ్యక్షుడిగా మాతంగి రవి మాదిగ, కార్యదర్శిగా బెజ్జంకి పోచయ్య మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో మహంకాళి బాలయ్య, మోదుంపల్లి రాజు, తాడిశెట్టి భూమయ్య, లింగాల బాబు, నగ్నూర్ అంజయ్య, బెజ్జంకి శంకర్, బోనగిరి ఆనంద్, బోనగిరి శ్రీనివాస్, కొంపల్లి మల్లేశం, బొర్రా సురేష్, మంకాల రాజు, మాతంగి రవీందర్, బిగుళ్ల రాజు, కొమ్ము లక్ష్మణ్, జక్కుల బాబు, మహంకాళి శ్రీకాంత్, మంకాళి నగేష్, లింగాల శ్రీను, బర్ల ఇస్తరీ, ఉట్ల రామచంద్రం, గాజుల అనిల్, చిలుముల రాములు, బోనగిరి చంద్రం, బోనగిరి కొత్త, రాజు జేరిపోతుల సునీల్, చిలుముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తొండ పిఏసిఎస్ కు పూర్వ వైభవం తీసుకురావాలి

- నామినేటెడ్ అధ్యక్షుడిగా కొత్త సోమశేఖర రావును నియమించాలి.
- సంఘం పరిధిలోని ఐదు గ్రామాల రైతుల ఏకగ్రీవ తీర్మానం.
- సంఘం పూర్వ వైభవానికి ఐక్యంగా నిలిచిన రైతులు.
- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిశ్చయం.
- రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానంటున్నా కొత్త సోమశేఖర రావు.




**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) నామినేటెడ్ అధ్యక్షుడిగా గతంలో చైర్మన్ గా వ్యవహరించిన కొత్త సోమశేఖర రావును మరోమారు నియమించాలని సంఘం పరిధిలోని ఐదు గ్రామాల రైతులు, సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం ఎత్తొండ సొసైటీ భవిష్యత్తు,అభివృద్ధిపై చర్చించేందుకు ఐదు గ్రామాల రైతులు ఒక చోట చేరి ప్రత్యేక సమావేశాన్ని ఎత్తొండ గ్రామంలో నిర్వహించారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే ఎంతో పేరుగాంచి,అభివృద్ధి పథంలో కొనసాగిన ఎత్తొండ సొసైటీ నేడు కొందరి నిర్లక్ష్యం,అవినీతి అక్రమాల కారణంగా దాదాపు సంఘం రూ.22 కోట్ల నష్టాల్లోకి నెట్టివేసి నిర్వీర్యం అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకునే అవకాశం కల్పించిన నేపథ్యంలో నిజాయితీ,స్వాతంత్ర ప్రతిపత్తి ఉన్న పాలకవర్గాన్ని ఎన్నుకుంటేనే సంఘం తిరిగి గాడిలో పడుతుందని రైతులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.ఎత్తొండ,ఎత్తొండక్యాంప్,యాద్గార్‌పూర్, వల్బాపూర్, సిద్దాపూర్ గ్రామాల రైతులు, సంఘ సభ్యులు పార్టీలకతీతంగా ఏకమై కొత్త సోమశేఖర రావు పేరును ఏకగ్రీవంగా ప్రతిపాదిస్తున్నామని. గతంలో ఆయన చైర్మన్‌గా ఉన్నప్పుడు 24 గంటలు సంఘ అభివృద్ధి కోసం పరితపించారని గుర్తుచేశారు.ఈ మేరకు కొత్త సోమశేఖర రావు పేరును ఐదు గ్రామాల రైతుల మందరం కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు,స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇకపై సంఘంలో ఎలాంటి తప్పులు జరిగిన సహించేది లేదని,ప్రతి ఒక్కరూ ప్రశ్నించి తిరగబడాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా కొత్త సోమ శేఖర రావు మాట్లాడుతూ.తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ప్రతిపాదించిన ఐదు గ్రామాల రైతులకు,సంఘ సభ్యులకు రుణపడి ఉంటానని తెలిపారు .కొందరు ఈ తీర్మానాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించినా,మీ అందరి ఆదరాభిమానాలతో వాటిని అధిగమిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న అంశాలను చట్ట ప్రకారం పరిష్కారం అవుతాయని.సంఘంలో ఏదైనా అవినీతి తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ధాన్యం కొనుగోలు,కాటా విషయంలో ప్రతి రైతుకు ఒకే విధానం ఉండేలా దృష్టి సారిస్తానని అన్నారు.ఎరువులు,విత్త నాలు సకాలంలో రైతులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.సంఘానికి సంబంధించిన రైస్ మిల్లును పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో ప్రతిపక్ష హోదాలో ఉండి సంఘంలో జరుగుతున్న అక్రమాలపై సకా లంలో స్పందించకపోవడం, సమావేశాలకు రాకపోవడం పట్ల ఒక రైతుగా చింతిస్తున్నానని ఆవేదన చెందారు.మన సం ఘం మనమందరం కలిసి ఈ సంఘ అభ్యున్నతికి పాటుపడదాం అని రైతులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎత్తొండ ప్రాథమిక సహకార పరపతి సంఘం సభ్యులు, ఎత్తొండ,ఎత్తొండ క్యాంప్, యాద్గార్‌పూర్, వల్బాపూర్,సిద్దాపూర్ గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హృదయ విజేత.. కార్యకర్తల గుండెచప్పుడు 'శంకరన్న'!

- కష్టాల్లో తోడుండే కల్పవృక్షం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.
- కేసముద్రంలో హరి నాయక్ పితృవియోగంపై పరామర్శ.



**కేసముద్రం, సెప్టెంబర్01,ప్రజావాణి.**పదవులు రావచ్చు, పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతమైనదని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు, ప్రజా హృదయ విజేత బానోత్ శంకర్ నాయక్ (శంకరన్న) మరోసారి నిరూపించారు. రాజకీయ రంగుల కంటే మానవత్వపు విలువలకే తన జీవితంలో అగ్రతాంబూలం అని చాటుకుంటూ.. కష్ట కాలంలో ఉన్న ఒక సామాన్య కార్యకర్త కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇచ్చేందుకు ఆయన అడుగులు వేశారు. కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జాటోత్ హరి నాయక్ పితృవియోగం చెందగా.. వారి కుటుంబానికి ఆత్మబంధువులా మారి శంకరన్న అండగా నిలిచారు.

అశ్రునయనాలతో నివాళి.. చెమర్చిన కళ్లు!

కేసముద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్స్ నందు అత్యంత ఉద్వేగభరిత వాతావరణంలో జరిగిన స్వర్గీయ జాటోత్ లచ్చురాంనాయక్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ లచ్చురాంనాయక్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి, రెండు చేతులూ జోడించి అత్యంత భక్తిశ్రద్ధలతో శంకరన్న నివాళులర్పించారు.ఈ సందర్భంగా లచ్చురాంనాయక్ సమాజానికి, పార్టీ బలోపేతానికి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ శంకరన్న భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కళ్లు చెమర్చడం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కదిలించింది.

కార్యకర్త గుండెల్లో శంకరన్న.. శంకరన్న గుండెల్లో కార్యకర్త!

శోకసముద్రంలో మునిగిపోయిన హరి నాయక్ కుటుంబ సభ్యులను శంకరన్న ఓదార్చిన తీరు ఒక పెద్ద దిక్కును తలపించింది. వారి భుజం తట్టి, ధైర్యంగా ఉండండి.. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్త నా సొంత కుటుంబ సభ్యుడితో సమానం. ఈ శంకరన్న ప్రాణం ఉన్నంతవరకు మీకు, మీ కుటుంబానికి ఏ కష్టం రాకుండా కొండంత అండగా ఉంటాడు అని ఇచ్చిన భరోసా ఆ కుటుంబంలో కొత్త ధైర్యాన్ని నింపింది. పదవిలో లేకపోయినా.. పిలవగానే పలికే దైవంలా, కష్టాల్లో తోడుండే కల్పవృక్షంలా నిలిచే శంకరన్న పెద్దరికాన్ని చూసి అక్కడికి వచ్చిన ప్రజలంతా ఆశ్చర్యపోయారు.జననేత శంకరన్న అడుగుజాడల్లో నడుస్తూ ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. పాల్గొన్న వారిలో ప్రముఖ సీనియర్ నాయకులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డిస్థానిక కౌన్సిలర్లు పాయిరాల శరత్ యాదవ్, పురం రమేష్, మేకల సురేష్, తరాల సంపత్ పార్టీ శ్రేణులు, ముఖ్య నేత ప్రభాకర్ తదితరులు ఉన్నారు.సొంత తండ్రిని కోల్పోయినంత బాధతో వచ్చి, తమ కష్టాన్ని పంచుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మానవతా దృక్పథాన్ని, ప్రజాభిమానాన్ని కేసముద్రం ప్రజలు, పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో కొనియాడారు.రాజకీయాల్లో నాయకులు ఉంటారు.. కానీ ప్రజల కన్నీళ్లు తుడిచే 'శంకరన్న' లాంటి మహోన్నతమైన మనసున్న నేత ఒక్కడే ఉంటాడు అంటూ అక్కడి ప్రజలు మనసారా మెచ్చుకున్నారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని లో ఈరోజు సిపిఎస్( కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ) నురద్దు చేసి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధంచాలని మంథనిలో ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు ఉద్యోగ విరమణ అనంతరం భద్రత కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు ఆర్థిక భద్రతపై ఆందోళన చెంచుతున్నారని తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగానికి సేవలందిస్తున్న ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు ఈ మేరకు ప్రభుత్వం అనుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు




# రాహుల్ గాంధీపై నమోదైన అక్రమ ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలి: కాట సుధాశ్రీనివాస్ గౌడ్

- బండ్లగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన




**పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై నమోదైన అక్రమ ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బండ్లగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనపై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాజకీయ కక్షతో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను కేసులతో అణచివేయాలని ప్రయత్నించడం సరికాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసులు కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యే: కాంగ్రెస్ పార్టీ నిరసన

- ముదిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య



**మన ప్రజావాణి మధిర ఆర్ సి సెప్టెంబర్ 1**
ముదిగొండ: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై నరేంద్ర మోదీ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ మంగళవారం ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని చూసి ఓర్వలేకనే ప్రధాని మోదీ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐలతో అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం బీజేపీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాహుల్ గాంధీపై పెట్టిన తప్పుడు కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్రాగు నీటి చేతిపంపు చుట్టూ మురుగు,చెత్త

- పట్టించుకోని గ్రామ సర్పంచ్
- కంపు కొడుతుందని మహిళల ఆవేదన



**మద్దూరు, సెప్టెంబర్1, ప్రజా వాణి,**మండలంలోని ధర్మారం గ్రామంలో వాడుకలో వున్న ఏకైక మంచినీటి చేతిపంపు చుట్టు చెత్త చెదారం,నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో మిషన్ భగీరథ నీరు రానప్పుడు గ్రామం మొత్తానికి మంచినీటిని అందించే చేతి పంపుపై గ్రామ సర్పంచ్ పట్టించుకోవడం లేదని మహిళలు మండిపడుతున్నారు.చేతి పంపు వద్ద అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అభ్యంతరాలుంటే అప్పీల్ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 మన ప్రజావాణి** మెదక్ జిల్లాలో భూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యలపై అభ్యంతరాలు ఉన్నవారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.మంగళవారం మెదక్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో భూ రీసర్వే పూర్తయిన ఆరు గ్రామాల్లో భూ సమస్యలపై అభ్యంతరాలు ఉన్నవారు 9(2) చట్టం ద్వారా అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ స్థాయి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు అందుబాటులో ఉండి, అప్పీళ్లను పరిశీలించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.భూ రీసర్వేకు సంబంధించిన అప్పీళ్ల స్వీకరణ కోసం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్పీళ్ల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## సామినేని సరస్వతికి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్...



**మన ప్రజావాణి మధిర ఆర్ సి సెప్టెంబర్ 1** ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్సీ సామినేని హిమవంతరావు సతీమణి సామినేని సరస్వతి మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంతాపం తెలిపారు..వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య,సామినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి దేవేందర్, మేడేపల్లి మాజీ సర్పంచ్ సామినేని రమేష్ మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి చిలకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## "వారధి" పుస్తకం అంశాలు అవగాహనపై ఉపాధ్యాయులకు శిక్షణ

- గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్, గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ..
- ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆదేశాలు.
- ఐటీడీఏ పీవో బి. రాహుల్






**భద్రాచలం/మన ప్రజావాణి (01 సెప్టెంబర్ 26):** 2026-2027 విద్యా సంవత్సరానికి గాను, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ (టిడబ్ల్యూ) ఆశ్రమ పాఠశాలల విద్యార్థులలో విజ్ఞానాన్ని మరియు పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో (వారధి) పుస్తకం ముద్రించబడి, ఆయా పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో 'వారధి' పుస్తకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు గాను, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినందున సంబంధిత ఉపాధ్యాయులు ఈ నెల 02.09.2026న మధ్యాహ్నం 3:00 గంటలకు భద్రాచలంలోని సిటిఈ (టిడబ్ల్యూ) బిఈడి కళాశాలకు సకాలంలో హాజరుకావాలని ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తమ పాఠశాలలకు చెందిన గణితం మరియు ఆంగ్ల ఉపాధ్యాయులను తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరయ్యేలా చూడాలని, భద్రాచలం, ఖమ్మం ప్రాంతాలకు చెందిన ఏటిడీఓలు, ఏసిఏంఓ, పిఏంఆర్సి (విద్య) అధికారులు తగిన చర్యలు తీసుకుని శిక్షణకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆయన కోరారు.

## రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు

- రూ.31.80లక్షల విలువ గల చెక్కులు అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 01, ప్రజావాణి:** రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్షవేన సంతోష్ కు రూ. 7. 80లక్షలు, మీసాల రవి, పర్షవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి కి రూ. 6లక్షల చొప్పున మంజూరు కాగా, చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ పరామర్శ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 01 ప్రజావాణి** మండలంలోని అక్కల్ చెడ (కట్టయ్యపల్లి) గ్రామానికి చెందిన వృద్ధురాలు జిడ్డి ఎల్లమ్మ (90) అనారోగ్యంతో మృతిచెందగా, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ మంగళవారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిశేరు రాజేందర్, కక్కెర్ల రజిత శ్రీను, తూటి పావని రమేష్, బానోత్ వీరన్న నాయక్, లావుడ్యా వెంకన్న, బాధవత్ పెద్ద వీరు, ముత్యం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ..

- కొత్తగూడెం విమానాశ్రయం కలకు రెక్కలు
- సెప్టెంబరు 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం
- నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం
- నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (01 సెప్టెంబర్ 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

గత అడ్డంకులు.. కొత్త ఆశలు..

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

ఢిల్లీ వేదికగా కీలక భేటీ..

ఈ పరిణామాలపై మంగళవారం రోజు న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

మైత్రి పునాదిగా విజ్ఞప్తి..

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని, అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక..

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్నిబట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడి నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి అమానుషం...

- పోలీసుల సమక్షంలోనే దాడులు జరగడం సిగ్గుచేటు..
- దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
- బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జమ్ముల రమేష్
- నిరసనకు వెళ్తున్న నాయకుల ముందస్తు అరెస్టు..
- శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌కు తరలింపు






**శాలీగౌరారం సెప్టెంబర్ 01(మన ప్రజావాణి)** ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టేందుకు సిద్ధమైన బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌కు తరలించారని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జమ్ముల రమేష్ తెలిపారు.మరోవైపు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి,ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై దాడికి పాల్పడటం అమానుషమని ఆరోపించారు.నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన నేపథ్యంలో మంత్రి అనుచరులుగా చెప్పబడుతున్న కొందరు పార్టీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి జరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు దాడులను అడ్డుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే ప్రతిపక్ష పార్టీ నాయకుడి ఇంటిపై దాడులు జరగడం సిగ్గుచేటన్నారు.అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకులు,కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జమ్ముల రమేష్ అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై,నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉందని,ఆ హక్కును కాలరాయడం సరికాదన్నారు.ముందస్తు అరెస్టులతో నిరసనలను అడ్డుకోవడం, మరోవైపు నాయకుల ఇళ్లపై దాడులు జరగడం ఏమిటని ప్రశ్నించారు.ఇలాంటి ఘటనలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బోడ రాజు,అయితగోని గణేష్, రెబ్బ ఉమేష్, చిప్పలపల్లి అంజయ్య,గంట యాదగిరి,ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.అరెస్ట్ అయిన వారిలో యమగానీ వీరేందర్,ఎద్దుల బాస్కర్ రెడ్డి,ఈశ్వరచారి ఉన్నారు.

# ముప్పై ఏళ్ల సేవకు.. వృద్ధాప్యంలో భరోసా ఏది?

- సీపీఎస్ వద్దు.. పాత పెన్షనే ముద్దు.!
- "పెన్షన్ ఉద్యోగి హక్కు.. బిక్ష కాదు" --- నల్లబ్యాడ్జీలతో జేఏసీ నిరసన.!





**కేసముద్రం సెప్టెంబర్ 01, ప్రజావాణి.** జీవితంలో విలువైన కాలమంతా ప్రభుత్వ సేవకు అంకితం చేసి.. పదవీ విరమణ తర్వాత ప్రశాంతంగా జీవించేందుకు ఎదురుచూస్తున్న ఉద్యోగికి భరోసా ఏది? సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

ఉద్యోగ జీవితమంతా సేవ.. చివరికి అనిశ్చితి ఎందుకు?

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గుండు సురేందర్, కీర్తి నాగయ్య, భూక్య శ్రీను మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగి తన యవ్వనాన్ని, శ్రమను, జీవితంలోని కీలక సంవత్సరాలను ప్రజాసేవకు అంకితం చేస్తాడన్నారు. అలాంటి ఉద్యోగి పదవీ విరమణ అనంతరం గౌరవంగా జీవించేందుకు స్థిరమైన ఆర్థిక భద్రత ఉండటం అత్యవసరమన్నారు.సీపీఎస్ విధానంలో పదవీ విరమణ తర్వాత లభించే ఆదాయంపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంటోందని తెలిపారు. మార్కెట్ పరిస్థితులు, పెట్టుబడుల రాబడితో ముడిపడిన పెన్షన్ విధానం కారణంగా భవిష్యత్ ఆదాయంపై స్పష్టమైన భరోసా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకరికి భద్రత.. మరొకరికి అనిశ్చితి ఎందుకు?

తక్కువ కాలం ప్రజా సేవ చేసిన ప్రజాప్రతినిధులకు పెన్షన్, ఇతర సౌకర్యాలు కొనసాగుతున్న సమయంలో.. దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగుల పదవీ విరమణ భద్రతపై అనిశ్చితి ఎందుకు ఉండాలని జేఏసీ నాయకులు ప్రశ్నించారు.ప్రజాసేవ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా? అని నిలదీశారు.

వృద్ధాప్యంలో పెన్షనే కుటుంబానికి అండ.!

పదవీ విరమణ తర్వాత వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు పెరుగుతాయని.. ఆ సమయంలో స్థిరమైన ఆదాయం లేకపోతే ఉద్యోగి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగి చివరి దశలో తన భవిష్యత్తు గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి రాకూడదన్నారు."పెన్షన్ దానం కాదు.. దశాబ్దాల సేవకు సామాజిక భద్రత" అని స్పష్టం చేశారు.

ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి.!

సీపీఎస్ సమస్య కేవలం ప్రస్తుత ఉద్యోగుల సమస్య కాదని, భవిష్యత్ తరాల ఉద్యోగుల పదవీ విరమణ భద్రతకు సంబంధించిన అంశమని నాయకులు పేర్కొన్నారు.ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించాలని కోరారు.సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఉద్యోగికి వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవితం, కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలి అని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టి పి టి ఎఫ్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి నర్సింహారాజు, టిపిటిఎఫ్ మండల బాధ్యులు ముదిగిరి సదయ్య, విజయ్ చందర్, గంధసిరి శ్రీనివాస్, ఊటుకూరి ప్రణయ్ కుమార్, జి. మోహనకృష్ణ, కడారి శ్రీనివాస్, కుసుమ సంతోష్, సురేష్ కుమార్, ఎం. నరసింహస్వామి, సౌరం సుధాకర్, కే .రమేష్, ఈ. శ్రీనివాస్, అప్పాల నాగరాజు,డిటిఎఫ్ మండల బాధ్యులు గంగుల శ్రీనివాస్, మదన్మోహన్,శివరాజు, యూటీఎఫ్ బాధ్యులు బద్రాసింగ్,ఆకుల మధు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ నోటీసుల విచారణలో వేగం పెంచాలి

- ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి.. యాప్‌లో పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 మన ప్రజావాణి** పారదర్శకతకు పెద్దపీట.. తప్పులు, ఒప్పులకు తావులేకుండా విచారణ పూర్తి చేయాలి మెదక్, సెప్టెంబర్ 1:ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. విచారణ సందర్భంగా ఎలాంటి తప్పులు, ఒప్పులకు తావులేకుండా నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు.మంగళవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టిల్ 12వ వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న విచారణ తీరును, సంబంధిత రికార్డులను ఆమె పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ నోటీసుల విచారణలో భాగంగా సంబంధిత వ్యక్తుల నుంచి అవసరమైన ఆధారాలను పూర్తి స్థాయిలో సేకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం యాప్‌లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తు, ప్రతి



ఆధారాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న కేసుల్లోనే తదుపరి ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

124 నోటీసుల్లో 91 పూర్తైన విచారణ

పిల్లికొట్టిల్‌లో మొత్తం 124 ఎస్ఐఆర్ నోటీసులు జారీ కాగా, ఇప్పటివరకు 91 నోటీసులకు సంబంధించిన విచారణ ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన నోటీసుల విచారణను కూడా ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

విచారణ ప్రక్రియలో పారదర్శకత అత్యంత కీలకమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అధికారులు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఆధారాల పరిశీలన, వివరాల నమోదు,



యాప్‌లో అప్‌లోడ్ వంటి ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు."ఎలాంటి తప్పులు, ఒప్పులకు తావులేకుండా, పూర్తిగా నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ నోటీసుల విచారణను పారదర్శకంగా నిర్వహించాలి. పెండింగ్‌లో ఉన్న విచారణలను వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలి" అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,వచ్చిన ఆధారాలను సమగ్రంగా పరిశీలిస్తూ విచారణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబుతో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేతల పదవులకు లేని నిబంధనలు.. మా పింఛనుకేనా?

- పెన్షన్ హక్కుల కోసం చెన్నారావుపేట రెవెన్యూ సిబ్బంది సమరశంఖం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 01 ప్రజావాణి** ఐదేళ్లు ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వారికి జీవితకాలం పింఛన్ పొందే హక్కును కల్పించుకునే నాయకులు.. మూడు నాలుగు పదుల కాలం పగలు రాత్రి అనక ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా శ్రమించే ఉద్యోగ, ఉపాధ్యాయులను (సిపిఎస్)పేరుతో రోడ్డున పడేయడం సామాజిక అన్యాయం కాదా? అని చెన్నారావుపేట రెవెన్యూ సిబ్బంది నిలదీశారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను వెంటనే రద్దుచేసి, ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపిఎస్)ను పునర్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు సమరశంఖం పూరించారు. మంగళవారం భోజన విరామ సమయంలో చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. తమ న్యాయమైన విన్నపాలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ పవన్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ నేతలు మాట్లాడుతూ.. రిటైర్మెంట్ తర్వాత తమ జీవితాలకు ఆర్థిక భద్రత లేని సిపిఎస్ విధానం వల్ల వేలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ముఖ్యమైన అనుసంధానకర్తలుగా ఉండే తమ భవిష్యత్తును గాలికి వదిలేయడం తగదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవాలని, లేకపోతే రాష్ట్రస్థాయిలో ఆందోళనలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ మమత, జూనియర్ అసిస్టెంట్ అంజాద్ ఖాన్, అనిల్, శోభ, సంతోష్, రాజు, విఆర్ఓలు దేవేందర్, మేకల రాజు, రాజేందర్, బిక్షపతి, సిబ్బంది శివకోటి, శ్రీనివాస్, మొగిలి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్. జిల్లా బ్యూరో మన సెప్టెంబర్ 01ప్రజావాణి, :**జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంటల నమోదు పూర్తయినట్లు తెలిపారు.పంటల నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంటల నమోదు ఆధారంగానే రైతులకు ప్రభుత్వం



అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంటల కొనుగోలు తదితర ప్రయోజనాలు అందే అవకాశం ఉన్నందున నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు.రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన



వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్ణీత గడువులో పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్ తులసీరామ్, స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి, ఏఈఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల, వసతిగృహాలకు కోడిగుడ్ల సరఫరాకు టెండర్ల ఆహ్వానం..

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం/మన ప్రజావాణి (01 సెప్టెంబర్ 26):** 2026-27 విద్యా సంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్ లు అవసరమైన గుడ్లు సరఫరా చేయుటకు ఆసక్తి గల అమ్మకందారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల అమ్మకందారులు, టెండర్ ఫారం ధర రూ.2,000 /- డిమాండ్ డ్రాఫ్ట్ ఉప సంచాలకులు ( గి.సం.) శాఖ ఐటిడిఏ భద్రాచలం వారి పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా సమర్పించి, ఈ ఈనెల 02వ తేదీనుండి 9వ తేదీ వరకు ఉపసంచాలకులు (గి.సం.) శాఖ ఐటిడిఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి టెండర్ ఫారం పొందవచ్చునని, ధారవత్ సొమ్ము గుడ్లు రూ.50,000/- డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ ఫారంతో పాటుగా టెండరు బాక్స్ నందు సమర్పించవలనని ఆయన అన్నారు. ఎస్టి, ఎస్సి సరఫరదారులకు దారవత్తు డిపాజిట్లో 20శాతం రాయితీ కలదని, ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గం. వరకు టెండర్ ఫారాలను సమర్పించాలని ఆయన అన్నారు. పాన్ కార్డు, టిన్ కార్డు నెంబర్లు, స్వంత దుకాణం, బ్యాంక్ ఖాతా కలిగి ఉమ్మడి భద్రాద్రి జిల్లాకు చెందినవారై ఉండాలని, ఈనెల 10.9-.2026 ఉదయం 11.00 గం.లకు సీల్డ్ టెండర్ తెరచి ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ భద్రాచలం వారు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన తెలిపారు.

# సిబ్బంది సంక్షేమానికి మెదక్ జిల్లా ఎస్పీ గ్రీన్ సిగ్నల్!

- పోలీస్ క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభం.. అసోసియేషన్ విజ్ఞప్తికి సానుకూల స్పందన

**మెదక్, జిల్లా బ్యూరోసెప్టెంబర్ 1: ప్రజావాణి** జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి మెదక్ జిల్లా పోలీస్ శాఖ మరో ముందడుగు వేసింది. పోలీసు సిబ్బందికి నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా మెదక్ జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి.ఇటీవల ఎన్నికైన మెదక్ జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావును కలిసి జిల్లాలో పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. క్యాంటీన్ ఏర్పాటుకు సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదించి




అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

"పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తాం"

పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన బాధ్యతలను సీఐ సందీప్‌రెడ్డి, ఆర్ఐ శైలేందర్‌కు



అప్పగించారు.జిల్లా పోలీసు సిబ్బందికి అవసరమైన నిత్యావసర వస్తువులు ఒకే చోట అందుబాటులోకి రానుండటంతో వారికి మరింత సౌకర్యం కలగనుంది.క్యాంటీన్ ఏర్పాటు ద్వారా పోలీసు అధికారులు, సిబ్బందికి రోజువారీ అవసరాల విషయంలో మరింత వెసులుబాటు కలుగుతుందని పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. సిబ్బంది సంక్షేమంపై ఎస్పీ సానుకూలంగా స్పందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో 'మహా ధర్నా' విజయవంతం

- మహా ధర్నాకు తరలిన చేర్యాల మద్దూరు ప్రాంత ఉపాధ్యాయులు
- సీపీఎస్ రద్దు, 2వ పిఆర్సి అమలుకు డిమాండ్



**మద్దూరు సెప్టెంబర్ 1,ప్రజా వాణి** ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా హైదరాబాద్‌లో పి అర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి చేర్యాల మద్దూరు,దూలిమిట్ట మండలాల ఉపాధ్యాయుల సంఘం నాయకులు,ఉపాధ్యాయులు బారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి కరుణాకర్లు,ధూళిమిట్ట మండల అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ రెడ్డి మరియు చేర్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవియన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం తక్షణమే స్పందించి క్రింది ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు: అనంతరం వారు మాట్లాడుతూ ఓపీఎస్ పునరుద్ధరణ:( సి పి ఎస్) విధానాన్ని శాశ్వతంగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలి.2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ ఓపీఎస్ తక్షణమే ఓపీఎస్ వర్తింపజేయాలి.2వ పిఆర్‌సి ప్రకటన: నూతన వేతన సవరణ కోసం వెంటనే 2వ పిఆర్‌సి (2వ పి అర్ సి)ని ప్రకటించి,అమలు చేయాలి.డిఏ అరియర్స్ విడుదల: సుదీర్ఘకాలంగా బకాయి పడి ఉన్న డిఏ (డి ఏ) ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని ఆపేది లేదని ఈసందర్భంగా మండల ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం భారీగా తరలివెళ్లి మద్దతు తెలిపారు.

# మైనారిటీ మహిళలు ఆర్థికంగా సామాజికంగా బలపడానికి ఇందిరమ్మ మహిళా యోజన

- ఐ టీ పరిశ్రమల శాఖమంత్రి డి శ్రీధర్ బాబు

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడడానికి ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా పొందే ఆర్థిక సహాయం ఎంతగానో దోహద పడుతూశీదన్నారు గౌరవ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఁ కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభ వ్యవహారాల మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్ ఎల్ ఎ అరికేపుడి గాంధీ, హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజుబుద్దీన్, ఒబెదుల్ల కొత్వాల్ మైనారిటీ ఫైనాన్స్ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.మహిళలును కోటీశ్వర్లును చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనే ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం. స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ప్రభుత్వం అమలు చేసే ఈ పథకం వారిని ఆర్థికంగా బలోపేతము చేస్తుందన్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయ కుటుంబం కోసమే ఖర్చు చేస్తుంది కావున ఈ ప్రజా ప్రభుత్యము మహిళలకు పెద్ద పీట వేసింది అని తెలిపారు.ఈ పథకం క్రింద మేడ్చల్ జిల్లా లో 225 మైనారిటీ మహిళ లబ్ధిధారులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయలు చెక్కులను అందించడం జరిగింది. పారదర్శకతను నిర్ధారించడానికి ప్రభుత్వం సహాయ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల



బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది.తుర్క కాశి ముస్లిం వర్గానికి కుల వృత్తి కి ఉపయోగపడే అరవై వేలు విలువ చేసే జనరేటర్ ఁ టూల్ కిట్ లను 57 లబ్దిదారులకు పంపిణీ చేశారు. రేవంత్ అన్నాకా సహారా మిస్కినో కే లియే పథకం క్రింద మైనారిటీల జీవనోపాధి కి అవసరమైన లక్ష రూపాయలు విలువ చేసే మోపెడ్ లను. స్వయం ఉపాధి క్రింద మహిళలకు కుట్టు మెషిన్ లను అందించడం జరుగుతుంది. మత, సామాజిక, మౌలిక సదుపాయాల కోసము ఆర్థిక సహాయం, విదేశాలలో ఉన్నత విద్యని అభ్యసించడానికి ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఈ ప్రజా ప్రభుత్వము 1000 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వంగా ఉంది అని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను చిత్తశుద్ధి తో అమలు చేస్తూన్నది. గృహజ్యోతి క్రింద 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలఅందరికి ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జఖ=జు



పరిధి లో ఇందిరమ్మ టవర్స్ నిర్మానించడం జరగుతుంది. విధ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది. అర్హులైన ప్రతి ఒకరికి నూతన స్మార్ట్ రేషన్ కార్డ్ లను జారీ చేసి అందరికి సన్న బియ్యం అందచేస్తుంది. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చవ్యవసాయ పని ముట్లు, రైతు భరోసా, రైతు భీమా పథకాల అమలులో రాష్ట్రము సింహాబాగంలో నిలిచిందన్నారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రీ తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కుల పంపిణీ , జనరేటర్ ఁ టూల్ కిట్ అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రశీథాలయ ఛైర్మన్ , అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్, ఆర్టిఎ సభ్యుడు, మున్సిపల్ చైర్ పర్సన్స్, ఛైర్మన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ ,జిల్లా డి సి సి ప్రెసిడెంట్ వజ్రష్ యాదవ్ ఉప్పల్ ఇంచార్జి మండుముల పరమేశ్వర్ రెడ్డి ప్రజాప్రతినిదులు , లబ్దిదారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు శ్రీకారం

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 01, ప్రజావాణి:**నాగ్‌పూర్-- వరంగల్ జాతీయ రహదారి (ఎన్ హెచ్-44) పరిధిలోని కన్నాల, పందులపల్లి శివారు ప్రాంతాల్లో రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ (మొక్కల పెంపక కేంద్రం) నుంచి మొక్కలను గ్రామపంచాయతీకి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మొక్కలను అందజేశారు. జాతీయ రహదారి వెంట పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన తెలిపారు. మొక్కలను సంరక్షించి వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వనసేవక్ స్వప్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రహదారి వెంట విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు గ్రామస్థులు సహకరించాలని వారు కోరారు.



# దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్

**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 01 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, జిల్లా అధ్యక్షులుగా రామని అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాషాపాగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలని, ఇల్లు, ఇంటి స్థలం లేని దళిత జర్నలిస్టులకు ఇల్లు, ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే దళిత జర్నలిస్టులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం



కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన జిల్లా అధ్యక్షులు రామని అశోక్ మాట్లాడుతూ, దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు



ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దళిత జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సంఘం తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు , సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్ తో పాటు పలువురు దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎరువుల పంపిణీలో నూతన విధానం..

- ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు
- ఇనుగుర్తి మండల వ్యవసాయాధికారి యాస్మిన్

**ప్రజావాణి,ఇనుగుర్తి:** రైతులకు అవసరానికి అనుగుణంగా ఎరువులను పారదర్శకంగా సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్)నూతన డిజిటల్ విధానాన్ని నేటి నుంచి అమలులోకి తీసుకు వస్తున్నట్లు ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్ తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు అమలులో ఉన్న రాష్ట్ర ఎరువుల విక్రయాల యాప్ స్థానంలో కేంద్ర ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

ఎఫ్ ఎఫ్ఎస్ యాప్‌లో రైతులు నమోదు చేసుకునే విధానం..

రైతులు తమ మొబైల్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎఫ్ఎఫ్ఎఫ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలని, ఫార్మర్ ఐడి ఉన్న రైతులు రైతు గుర్తింపు కార్డు లేదా ఆధార్ సంఖ్య ద్వారా లాగినయ్యి, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా తమ వివరాలను ధృవీకరించుకోవచ్చున్నారు.

భూమి వివరాలు కనిపించకపోతే ఇలా చేయాలి..



కొంతమంది రైతుల భూమి వివరాలు ఫార్మర్ రిజిస్ట్రీలో అందుబాటులో లేకపోవచ్చు. వీరు యాప్‌లోని 'సింక్ ల్యాండ్ విత్ ఫార్మర్ మినిస్ట్రీ' సదుపాయాన్ని ఉపయోగించి భూమి వివరాలను సమకాలీకరించు కోవచ్చు అని తెలిపారు. అయినప్పటికీ భూమి వివరాలు అందుబాటులోకి రాకపోతే యాడ్ క్లెయిమ్ ల్యాండ్ ద్వారా భూమి వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.



ఎరువుల బుకింగ్ – క్యూఆర్ కోడ్ విధానంలో..

రైతులు తమకు అనుకూలమైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసి దరఖాస్తు సమర్పించిన తర్వాత యాప్‌లో క్యూఆర్ కోడ్ మరియు టోకెన్ నెంబర్ రూప అందుతుందని, క్యూఆర్ కోడ్ ఆధారంగా రైతులు ఎరువులను పొందవచ్చని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి యాస్మిన్ రైతులకు సూచించారు.

# ఐస్‌క్రీమ్స్ అమ్మబోతున్న రిలయన్స్- అమూల్‌కు గట్టి పోటీ

**( ప్రజావాణి) సెప్టెంబర్ 1 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** రిలయన్స్ ఇండస్ట్రీస్ కు చెందిన విభాగం అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ , 'బొంబాయి క్రీమరీ' అనే సరికొత్త బ్రాండ్‌తో భారతీయ ఐస్‌క్రీమ్ మార్కెట్‌లోకి అధికారికంగా ప్రవేశించింది. ఈ సరికొత్త బ్రాండ్ గురించి ముఖ్యమైన వివరాలు కింద ఇవ్వబడ్డాయి:ప్రారంభ ధర: దీని ఉత్పత్తుల ప్రారంభ ధరను కేవలం ?10 గా నిర్ణయించారు. నాణ్యత: 'ధర తక్కువ.. గ్లోబల్ క్వాలిటీ అనే ట్యాగ్‌లైన్‌తో, ఎలాంటి షార్ట్‌కట్స్ లేకుండా నిజమైన డైరీ క్రీమ్‌తో ఈ ఐస్‌క్రీమ్‌లను తయారు చేస్తున్నారు. రకాలు: ఇవి కోన్లు , కప్పులు టబ్‌లు , బార్‌లు మరియు స్టిక్స్ రూపాల్లో లభించనున్నాయి. లభ్యత: మొదటగా ఈ ఐస్‌క్రీమ్‌లను పశ్చిమ భారతదేశంలో విడుదల చేశారు, త్వరలోనే దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డైరెక్టర్ టి. కృష్ణకుమార్ మాట్లాడుతూ, "డైరీ ఉత్పత్తుల తయారీలో ఎలాంటి షార్ట్‌కట్స్ అవసరం లేదనే సాధారణ ఆలోచనతోనే మేము బొంబాయి క్రీమరీని రూపొందించాము." అని తెలిపారు .అంతేకాకుండా, రిలయన్స్ ఫౌండేషన్ అధినేత అనంత్ అంబానీకి చెందిన వంతారా జంతు సంరక్షణ సంస్థ ద్వారా కూడా ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో 'వంతారా క్రీమరీ' పేరుతో ప్రీమియం ఆర్టిసనల్ ఐస్‌క్రీమ్ బ్రాండ్‌ను




ఇప్పటికే పరిచయం చేయడం జరిగింది. కంటికి కనిపించిన ప్రతి వస్తువు ఉత్పత్తిలో కాళ్లు, వేళ్లు పెడుతూ వెళ్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ, ఇప్పుడు ఐస్‌క్రీమ్ మీద కన్నేశారు. భారత్‌లో 20 వేల కోట్ల టర్నోవర్ ఉన్న ఐస్‌క్రీం తయారీ రంగంలోకి రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రవేశించనుంది. అయితే, ఈ విషయం ఇంకా అధికారికంగా రూఢీ కాలేదు. అమూల్‌కు పోటాపోటీ ఐస్‌క్రీమ్ అమ్మకాల్లోకి రిలయన్స్ అడుగు పెడితే, ఈ మార్కెట్‌లో పెద్ద మార్పు చూస్తామని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం.. ఐస్ క్రీమ్ రంగంలో ప్రముఖ కంపెనీలు హావ్‌మోర్ ఐస్‌క్రీమ్స్, వాడిలాల్ ఇండస్ట్రీస్, అమూల్ ఉన్నాయి, తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాయి. డెయిరీ రంగంలో అనుభవం ఉన్న ఆర్ఎస్ సోధిని కొన్ని రోజుల క్రితం తన టీమ్‌లోకి రిలయన్స్ తీసుకుంది. సోధి, అమూల్‌లో కొంతకాలం పని చేశారు. ఆయన అనుభవం ఇప్పుడు రిలయన్స్‌కు ఉపయోగపడుతుంది. కాబట్టి, రిలయన్స్ అడుగు పెడితే ఐస్ క్రీమ్ సెగ్మెంట్‌లో, ముఖ్యంగా అమూల్‌కు పోటీ బాగా పెరిగే అవకాశం ఉంది. తన ఉత్పత్తిని జనానికి అలవాటు చేయడానికి, చాలా తక్కువ ధరతో ఐస్ క్రీమ్‌ను అమ్మే అవకాశం ఉంది. కాబట్టి... రిలయన్స్ ఐస్ క్రీం ధర, దాని ఉత్పత్తి ఎలా ఉంటుందనే దానిపై నిపుణులు ఆసక్తిగా ఉన్నారు.

భారత్‌లో ఐస్‌క్రీమ్ మార్కెట్ విలువ 20 వేల కోట్ల రూపాయలు. ఇందులో 50 శాతం సంఘటిత రంగంలో (బ్రాండెడ్) ఉంది. వచ్చే ఐదేళ్లలో ఐస్‌క్రీం మార్కెట్‌లో మరింత భారీ వృద్ధి రేటు వచ్చే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతం నుంచి కూడా డిమాండ్ పెరుగుతోంది. రిలయన్స్‌తో పాటు మరి కొన్ని పెద్ద కంపెనీలు కూడా ఈ రంగంలోకి అడుగు పెట్టే అవకాశం ఉంది.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కె. యాకూబ్ పిలుపునిచ్చారు. మంగళవారం గరిడేపల్లిలో కడప నాగమణి అధ్యక్షతన ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రమాదం ముంచుకొస్తోందని అన్నారు. కార్మికుల హక్కులు, ప్రయోజనాలను పక్కనపెట్టి పాలకులు పెట్టుబడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ విధానాలను దూకుడుగా



అమలు చేస్తోందని విమర్శించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఫిక్స్‌డ్ టర్మ్ తదితర పేర్లతో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సూపర్వైజర్లు, ఆఫీసర్లు అనే తేడాలు పక్కనపెట్టి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం అందరూ కలిసి నడవాలని కోరారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల అవసరం లేదంటూ జరుగుతున్న ప్రచారాన్ని కార్మికులు తిప్పికొట్టాలని అన్నారు. ఒకటి రెండు సంస్థలను మాత్రమే ఉంచి మిగిలిన వాటిని ప్రైవేటుపరం చేయడం, విక్రయించడం లేదా మూసివేయడం వంటి చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని ఆరోపించారు. విద్యుత్ సవరణ బిల్లు చట్టంగా మారితే రైతులు, పేదలకు అందుతున్న ఉచిత విద్యుత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని యాకూబ్ అన్నారు. సామాన్య ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మరింత పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. రాష్ట్రంలోనూ డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను ప్రభుత్వం ప్రారంభించేందుకు నిర్ణయించిందని పేర్కొన్నారు. బంగారం లాంటి సింగరేణి బొగ్గు గనులను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత

# విధి నిర్వహణలో సాహసం.. ట్రాక్టర్ ట్రాలీపై విద్యుత్ లైన్ మరమ్మతులు

- సమయస్ఫూర్తితో స్పందించిన లైన్‌మెన్ రమేష్..
- వెంటనే పునరుద్ధరించిన విద్యుత్ సరఫరా

**చిగురుమామిడి (మన ప్రజావాణి ప్రతినిధి):** విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని తొలగించేందుకు విద్యుత్ శాఖ లైన్‌మెన్ రమేష్ సాహసోపేతంగా వ్యవహరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఆయన చూపిన సమయస్ఫూర్తి, విధి నిర్వహణ పట్ల నిబద్ధతకు గ్రామస్థుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని 6వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో చెట్టు కొమ్మల మధ్య నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగలడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న లైన్‌మెన్ రమేష్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాల్సి ఉండగా, ఆ సమయంలో అవసరమైన నిచ్చెన అందుబాటులో లేకపోవడంతో సమస్యను పరిష్కరించడం సవాలుగా మారింది. అయినప్పటికీ ఆలస్యం చేయకుండా స్థానికంగా ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ఉపయోగించి ఎత్తులోకి చేరుకుని విద్యుత్ లైన్‌ను సరిచేశారు. అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో స్థానిక ప్రజలకు ఊరట లభించింది. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించిన రమేష్‌ను ఉప సర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు చెంచల నాగరాజు, గడిపే శ్రీకాంత్ తదితరులు అభినందించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, బాధ్యత, అంకితభావం ప్రదర్శించిన లైన్‌మెన్ రమేష్ సేవలను గ్రామస్థులు ప్రశంసించారు.



# CPS రద్దు చేసి OPSను అమలు చేయాలి




**మన ప్రజావాణి:** రుద్రంగి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయులు CPS ను రద్దుచేసి OPS ను అమలు చేయాలని కోరుతూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జడ్.పి.హెచ్.ఎస్ రుద్రంగి ఉపాధ్యాయులు

# సీపీఎస్‌కు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన..

- సెప్టెంబర్ 01 ని విద్రోహ దినంగా పరిగణించాలి..
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్..



**ప్రజావాణి , సెప్టెంబర్ 01 బయ్యారం..** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఉప్పలపాడు ఆవరణలో నూతన పెన్షన్ విధానం (CPS)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (TPTF) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జూలా అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీని ప్రతి సంవత్సరం విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉప్పలపాడులో మధ్యాహ్న భోజన సమయంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూలా విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బయ్యారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి మాలోత్ భావ్ సింగ్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. ఉప్పలయ్య, ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాసచారి, గాడిపల్లి శ్రీను, జి. రత్తు, షేక్ అలీ, జి. శ్రీనివాస్, జి. జ్యోతి, CRP బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీ చేరికలు...

- పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ఇన్చార్జి మాసన్నగారి బాలయ్య



**టేక్మాల్ సెప్టెంబర్ 01: (మన ప్రజావాణి)** స్థానిక యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు గాను యువత ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామానికి చెందిన ఈర్నాల ఈశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. వీరికి తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆందోల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ మసన్నగారి బాలయ్య నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో అందరినీ కలుపుకుపోతూ ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయమని అన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వ మార్గదర్శకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, సమన్వయమే ధ్యేయంగా సాగుతున్నామని, పంచ జన్యము కార్యక్రమం ప్రజల్లోకి చొచ్చుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సుధాకర్, ఈర్నాల ఈశ్వర్, పెంటా రమేష్, చాకలి కిష్టయ్య, చాకలి మొగులయ్య, కాదులూరు భాస్కర్, బోయిని లక్ష్మీనారాయణ, సత్తయ్య, సోమయ్య, బాచారం మల్లేశం,రవి, తదితరులు ఉన్నారు

# పెద్ద చెరువు నీటిని విడుదల చేయాలి

- ఆరుతడి పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

**ప్రజావాణి బయ్యారం, సెప్టెంబర్ 1:** ఆరుతడి పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో బయ్యారం పెద్ద చెరువు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బానోతు హరిప్రియ నాయక్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని ఆరుతడి పంటలకు విడుదల చేస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి అని నాయకులు డిమాండ్ చేశారు. నష్టపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా బయ్యారం పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అనుసంధానం చేసి, ప్రతి ఏటా తలెత్తుతున్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**ప్రజావాణి బయ్యారం, సెప్టెంబర్ 1:** బయ్యారం మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాసరావు మంగళవారం తనిఖీ చేశారు. రామచంద్రాపురం, కొత్తపేట, బయ్యారం ప్రాంతాల్లోని ఎరువుల దుకాణాలను పరిశీలించి విక్రయాల తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయదారులు Framework for Fertilizer Sale Appపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు ఎరువుల బుకింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విక్రయ కేంద్రాల వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేసి అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. నూతన ఎరువుల బుకింగ్ విధానంపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. రైతులు నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకుని, అధికారుల సూచనల మేరకు ఎరువుల బుకింగ్ చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం
- మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్

**గరిడేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గరిడేపల్లి మండల కేంద్రంలో



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, 1000 రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? ప్రజలకు ఏం దక్కింది? గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్ని కొనసాగుతున్నాయి? అనే అంశాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు.

సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు పోరుబాట

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోజువారీ కార్యాచరణ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

"ప్రజా గళమై కదం తొక్కుదాం.. కాంగ్

# సెప్టెంబర్ 9న వరంగల్‌లో MRPS, MSP మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలి



**గరిడేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న MRPS, MSP మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా MRPS, MSP ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో గరిడేపల్లి, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల MRPS, MSP నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ.. MRPS వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, ఎందరో మాదిగ అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. వర్గీకరణ ద్వారా లభించే ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో జాతిని చైతన్యపరిచి ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సుకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. వీరితో, మీరా మండలాల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, మండల కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో MRPS జిల్లా సీనియర్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, మీరా జిల్లా మాజీ కార్యదర్శి ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్ మాదిగ, హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు మెరిగ మట్టపల్లి మాదిగ, మీరా నేరేడుచర్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీను మాదిగ, గుండెపంగు బాబు మాదిగ, ఎడవల్లి బాటసారి, పోలే శ్యామ్, చిల్ల అశోక్, విజయ్ కుమార్, దూరే వినోద్, అలంపల్లీ శేఖర్, కొత

# పీఏసీఎల్ భూ బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

**నిర్మల్ జిల్ల ప్రజావాణి బ్యూరో, తానూర్, సెప్టెంబర్ 1:-** తానూర్ మండలం మొగిలి గ్రామానికి చెందిన (పీఏసీఎల్) (పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్) పంజాబ్. భూ బాధిత రైతుల సమస్యలను మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ స్వయంగా మొగిలి గ్రామాన్ని సందర్శించి బాధిత రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. (పీఏసీఎల్) పంజాబ్ కంపెనీకి రెండు ఎకరాల భూమిని విక్రయించినప్పటికీ రికార్డుల్లో ఎక్కువ విస్తీర్ణం కంపెనీ పేరుపై నమోదై, తమ భూములకు లాక్ పడిందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. దీంతో భూములు అమ్ముకోవడానికి, కొనుగోలు చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వ పథకాలు పొందడంలోనూ సమస్యలు వస్తున్నాయని వాపోయారు. రైతుల సమస్యలను విన్న కలెక్టర్ భవేష్ మిశ్రా.. గ్రామసభ నిర్వహించి పీఏసీఎల్ భూ





బాధితులందరి నుంచి పూర్తి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన రికార్డులను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుప్రీంకోర్టు పరిధిలోని సంబంధిత కమిటీ అనుమతులతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, స్వయంగా గ్రామానికి వచ్చి సమస్యలను విన్నందుకు మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి మొగిలి గ్రామ రైతులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఎంపీడీవో, తహసీల్దార్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధే ఆనందరావు పటేల్, మొగలి గ్రామ సర్పంచ్ ఉషా దర్శన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, కోలూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కోలూరు తండా సర్పంచ్ గణేష్, మొగిలి మాజీ సర్పంచ్ షేక్ అహ్మద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు షేక్ షాదుల్, పోతా రెడ్డి, తదితరులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్ ప్రారంభోత్సవం

- ప్రారంభించిన ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్ నూతనంగా ప్రారంభమైన సందర్భంగా మల్లాపూర్‌లో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మై ఫ్లవర్ కేఫ్ రూఫ్ టాప్ గార్డెన్‌ను ప్రారంభించారు. అనంతరం కేఫ్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. మల్లాపూర్‌లో నూతనంగా ఏర్పాటైన ఈ రూఫ్‌టాప్ కేఫ్ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆహారం, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సమయం గడిపేందుకు మంచి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మై ఫ్లవర్ కేఫ్ నిర్వాహకులు ఎం. వేణునాథ్, ఎం. శ్వేతవాణి తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో కలెక్టరేట్ ముట్టడి.. పెన్షన్ హక్కుల కోసం ఉద్యోగుల గళం

- సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 1** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల హక్కుల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎన్ జీ వో జేఏసీ) పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన "పెన్షన్ విద్రోహ దినం--చలో కలెక్టరేట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఐడీఓసీ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లాలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. అనంతరం పెన్షన్ హక్కులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా టీ ఎన్ జీవో జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, అలాంటి ఉద్యోగుల న్యాయమైన హక్కులు నేడు నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమన్నారు. సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతోందని, వెంటనే ఓపీఎస్ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లు పాలించిన రాజకీయ నాయకులకు పెన్షన్ సౌకర్యం ఉండగా, 30 ఏళ్లకు పైగా సేవలందించిన ఉద్యోగులకు పెన్షన్ భద్రత లేకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. ఇది కేవలం పెన్షన్ సమస్య మాత్రమే కాదని, ఉద్యోగుల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నాను



చరిత్రాత్మక విజయంగా నిలబెడతామని హెచ్చరించారు.

టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనడం ఉద్యమ బలాన్ని చాటిందన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని, ఎన్నిసార్లు వినతిపత్రాలు అందించినా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పెన్షన్ విద్రోహ దినం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి బలమైన హెచ్చరికగా నిలిచిందన్నారు.

టీజీఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి ప్రధాన బలమన్నారు. సీపీఎస్ రద్దు, డీఏల విడుదల, పీఆర్సీ అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగి ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ప్రారంభమైన ఉద్యమం మరింత ఉధృతమవుతుందన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి కార్యాలయం నుంచి ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలతో నిర్వహించిన నిరసన ఉద్యోగుల ఆవేదనకు ప్రతీకగా నిలిచిందన్నారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాలో పెద్దపల్లి జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ రాష్ట్ర నాయకుడు సందీప్ రావు, టీఎన్‌జీఓ అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టీజీఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, రాజారత్నం, సౌమ్య, అంజయ్య, నిశాంత్ రావు, శిల్ప, స్వప్న, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే టీఎన్ జీ ఓ కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, గోడిశాల శ్రీనివాస్, సాజిద్ అలీ, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు కంపెల్లి రమేష్, సురేష్, యూటీఎఫ్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఇంజనీరింగ్ అసోసియేషన్ సభ్యులు రవీంద్రచారి, నరేష్, సమర్ సేన్, మధుబాబు, టీఎన్‌జీఓస్ గ్రామీణ సంఘం కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి సరిత తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు. పీఏఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, రామ్‌కుమార్, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాంకుమార్, మెడికల్ ఫోరం ప్రతినిధులు వీరగోని శ్రీనివాస్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, వెటరినరీ విభాగం అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

చివరగా నాయకులు మాట్లాడుతూ, "ఇది ప్రారంభం మాత్రమే.. ఉద్యోగుల న్యాయమైన హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆగదు" అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను భారీ విజయవంతం చేయాలని జిల్లా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి...!







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి** సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మానస ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ వెలుగు గుట్ట మీద రామాలయం నిర్మాణానికి చొరవ

- ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వెలుగు గుట్ట మీద రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ హబ్సిగూడ వెలుగు గుట్ట ప్రాంతంలో రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకున్నారు. హబ్సిగూడలోని వెలుగు గుట్ట ప్రాంతంలో రామాలయం నిర్మాణం చేపడుతున్న తరుణంలో, ఐలా అధికారులు ఆలయ నిర్మాణానికి సంబంధించిన గేటు, నిర్మాణాలను తొలగించడంతో స్థానికంగా ఆందోళన నెలకొంది.

ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వయంగా వెలుగు గుట్ట ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఐలా అధికారులను కలిసి, అక్కడ రామాలయ నిర్మాణాన్ని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం స్థానిక ప్రజల విశ్వాసం,



ఆధ్యాత్మిక భావోద్వేగాలతో ముడిపడి ఉన్న అంశమని, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తికి ఐలా అధికారులు సానుకూలంగా స్పందించి, రామాలయ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు



తెలిపారు. ప్రజల విశ్వాసాలకు, ఆధ్యాత్మిక భావాలకు గౌరవం కల్పిస్తూ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు చొరవ తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు

- శివాలయంలో అన్నదాన కార్యక్రమం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపెల్లి అన్వేష్ ఆధ్వర్యంలో



**జమ్మికుంట సెప్టెంబర్ 1 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపెల్లి అన్వేష్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారుఅనంతరం వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఒగ్గు రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్ బాబు ఆశయాల మేరకు పార్టీని బలోపేతం చేస్తూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఒగ్గు రమేష్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దిడ్డి రాము, పొన్నగంటి విష్ణు యాట్ల సునీతఅశోక్, మాచర్ల రాజు మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యతో పాటు ముస్కే వీర్రాజు కృష్ణ,పుల్లూరి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# మల్లాపూర్ డివిజన్ లో భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులు

- ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్లాపూర్ డివిజన్ పరిధిలో మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా అభివృద్ధి పనులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూర్వ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో 20 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ MLA బండారి లక్ష్మరెడ్డి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కాలనీ మాదా శంకర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, యాకుబ్ పాషా, శ్రీనివాస్ గౌడ్, రాజారెడ్డి, బిక్షపతి, రవికాంత్, బేతాళ మల్లేశ్, నరసింహారెడ్డి, కొండల్ రెడ్డి, బేతాళ రవి, నాగరాజు, బాలాజీ, అశు స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, రాపోలు సతీష్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, తిగుళ్ల శ్రీనివాస్, పద్మరెడ్డి, కృష్ణ యాదవ్, దయాకర్ రెడ్డి, ఉస్మాన్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, కటంగౌడ్, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దివాకర టి.ఎస్.ను కలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కోరారు.ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ను దివాకర టి.ఎస్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.అభివృద్ధి పనులు, రైతుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల హామీలు, ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

- ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 01**పెద్దపల్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌బీ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లి బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి వినతిపత్రం సమర్పించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతే ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, పెన్షన్ల పెంపు, రైతు భరోసా, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం తదితర హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయడంతోపాటు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుక్క అశోక్, నూనె వెంకటేశ్, మహారాజ్, షఫీ, కుక్క చరణ్, ఒడ్డపల్లి తిరుమల్‌తోపాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వనపర్తి లో వేడెక్కిన రాజకీయం

- బిజెపి నాయకులు కాంగ్రెస్ కార్యాలయం ముట్టడి







**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** హైదరాబాద్‌లోని తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ దాడి రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలను ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. రాజకీయ విభేదాలను చర్చలు, వాదోపవాదాల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప దాడులు, హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.బీజేపీరాష్ట్ర కార్యాలయంపై దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, దాడిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల భద్రత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.శాంతిభ ద్రతలనుకాపాడాల్సిన పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని డిమాండ్ చేశారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి...

- అక్రమ కేసులకు నిరసనగా ఆలేరులో రాస్తారోకో నిరసన.
- పాల్గోన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**సెప్టెంబర్ 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం రోజు రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టారు. లోక్‌సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు , కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వాని పట్టణం కోట్వాలీ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు అక్రమ కేసులు నమోదు చేయ డాన్ని నిరసిస్తూ , ఏఐసీసీ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు ఆందోళన కార్య క్రమాన్ని నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి , బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై , ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేయడానికి అక్రమ కేసులను ప్రయోగించడం సరైన పద్ధతి కాదన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష నాయకులకు తమ అభి ప్రాయాలను వ్యక్తం చేసే హక్కు , ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి , రాహుల్ గాంధీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి బీజేపీ నాయకులు భయపడుతున్నారని , అందుకే ఇలాంటి అక్రమ కేసులతో కాంగ్రెస్ నాయ కత్వాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా స్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడు తుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని , రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజాప్రతినిధులు , యువ జన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు , పార్టీ కార్య కర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై బి ఆర్ ఎస్ నిరసన

- సెప్టెంబర్ 01- 08వ తేదీ వరకు జరిగే నిరసనలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలి
- సెప్టెంబర్ 02 రోజున అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ
- బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రేణులకు మంద సంజీవరెడ్డి పిలుపు



**మేడిపల్లి సెప్టెంబర్ 01 (మన ప్రజావాణి)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి విమర్శించారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ లో మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా,సెప్టెంబర్ 01వ తేదీ నుంచి 08వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని,1000 పరిపాలనలో మహిళలను,రైతులను, యువకులను తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల నిరసనలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు సెప్టెంబర్ 2 ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల ప్లకార్డులతో భారీ నిరసన ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,కార్యదర్శులు, ఉద్యమకారులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటపల్లి రామచంద్రారెడ్డి,బందారం శ్రీధర్ గౌడ్,కాటం రాజిరెడ్డి, మీసాల గిరి,ఎల్లగొని శ్రీహరి,బొడగళ్ళ సదానంద్,ఆలీం,తాల్క ఛత్రజ్ఞ,ప్రభాకర్ రెడ్డి,దేవరాజు,నర్సింగ్ నాయక్,కృష్ణ గౌడ్, ఉప్పలయ్య,యూత్ నాయకులు కీర్తన్ రెడ్డి, ఉప్పరి విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 అమలు

- అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, నిర్వహిస్తే కఠిన చర్యలు
- వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి




**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా సెప్టెంబర్ – 1 నుంచి సెప్టెంబర్ – 30 వరకు "30 పోలీస్ యాక్ట్–1861" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, "30 పోలీస్ యాక్ట్" నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పోషకాహార వారోత్సవాలు

- విద్యార్థులలో పోషక ఆహారంపై అవగాహన
- గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యాసరచన పోటీలు





**జమ్మికుంట సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాహుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు సెప్టెంబర్ మొదటి వారము 1 తేదీ నుండి 7 తేదీ వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులలో పోషక ఆహారంపై అవగాహన పెంచేందుకు జమ్మికుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు నందు 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సమతుల ఆహారం ఆరోగ్యకర జీవితం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారుపోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతులను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను విద్యార్థులకు అందించారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన ఆరోగ్యానికి అసలైన బలము మనం తీసుకునే పోషకాహారం మాత్రమేకడుపు నిండడమే కాదు శరీరానికి అవసరమగు పోషకాలు అందడమే ముఖ్యమనిపిల్లల ఎదుగుదల పెద్దల ఆరోగ్యానికి పోషకాలు అవసరం అని రుచి కోసం కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారము తీసుకోవాలని తెలిపారు అనంతరం సమతుల ఆహారంపై ఉపాధ్యాయ బృందం మాట్లాడారు చివరగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన డి హర్షిత సిహెచ్ ఆశ్రిత పి సహస్ర, ఎన్ లిఖిత ఎం మోక్షజ్ఞ ఉపాధ్యాయ బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# యూటర్న్ తీసుకుంటుండగా బైక్‌ను ఢీకొట్టిన పల్సర్

- తీవ్ర గాయాలతో మహిళ మృతి



**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 01 ( సంగుపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సంగుపేట్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శంకరంపేట (ఏ) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తడ్డానపల్లి బీరప్ప ముసాపేట్ గ్రామంలో జరిగిన చావు కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్నారు. ఆయన తన వదిన మల్లమ్మ (35), భర్త యాదయ్య,తో కలిసి స్ప్లెండర్ బైక్‌పై ప్రయాణిస్తున్నారు.సంగుపేట్ సమీపంలో బైక్‌తో యూటర్న్ తీసుకుంటుండగా, వెనుక నుంచి పల్సర్ బైక్‌పై వచ్చిన ఎం.డి. ఆవేజ్ వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు ఎస్సై గిరి శ్రీకాంత్ తెలిపారు. ఈ ప్రమాదంలో మల్లమ్మకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరు ఆగదు-బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి




**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 01(మన సమగ్ర ప్రజావాణి):** ఎన్నికల సమయంలో సిద్ధులగుట్ట శివయ్య సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. సిద్ధులగుట్టపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.రైతు భరోసా నిధుల విషయంలో రైతులకు సుమారు రూ.30 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్ల వరకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ హామీ అమలు చేయకపోవడంతో రాష్ట్రంలోని 5.11 లక్షల మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.66 వేల చొప్పున ప్రభుత్వం బాకీ పడిందని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు వంటి హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల డీఏలు, పీఆర్సీ బకాయిలతో పాటు కాంట్రాక్టర్లకు సుమారు రూ.4 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. కేటీఆర్, హరీశ్‌రావు ప్రశ్నలకే సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నేతలు, కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఎదుర్కొంటారని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పడిందో వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'బాకీ కార్డులు' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాలు చేపట్టే పోరాటాలకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, సర్పంచులు, పట్టణ, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవత్వం చాటుకున్న శ్రీరామ ఆటో డ్రైవర్ల యూనియన్



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్01, మన ప్రజావాణి:** మండల పరిధిలోని గవ్వలపల్లి శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గవలపల్లి నుండి శాలిపేట్ వరకు ఉన్న రోడ్డు డామేజ్ కావడం జరిగింది.దాంతో వాహనదారులు మరియు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు పొద్దున్న రెడీ అవుతున్న గమనించారు. ఇట్టి విషయం గమనించిన ఆటో యూనియన్ డ్రైవర్ల అందరూ కలిసి రోడ్డుపై ఉన్న గుంతలను మట్టితో గుంతలు లేకుండా పూజ చేయడం జరిగింది. ఇట్టి విషయం పట్ల పోలీస్ అధికారులు మరియు వాహనదారులు ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కుమార్ నాగభూషణం కార్యదర్శి గరుగుల లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, రామా గౌడ్, బలరామ గౌడ్, గంట రాజు, యాదగిరి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

- జిల్లా అధ్యక్షుడిగా రమణి అశోక్ ఏకగ్రీవ ఎన్నిక



**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 01 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** దళిత జర్నలిస్టుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపొగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రమణి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మన్నే పోచయ్యను జిల్లా కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్‌తో పాటు పలువురు పాత్రికేయ మిత్రులు, దళిత జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది పిరికిపందల రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యలు

- బీజేపీ నాయకులను అక్రమంగా అడ్డుకోవడం అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం
- బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్



**జమ్మికుంట సెప్టెంబర్ 1 (ప్రజావాణి)** తెలంగాణ బీజేపీ భవన్ ముందు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు బీజేపీ రాష్ట్రఅధ్యక్షులుఎన్.రామచందర్ రావుని అరెస్టు చేయడాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్.తీవ్రంగాఖండించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు కార్యకర్తల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని రాజేష్ ఠాకూర్ ఆరోపించారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఉన్న హక్కులను కాలరాయడం బీజేపీ నాయకులను అక్రమంగా అడ్డుకోవడం అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారుబీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారిని అరెస్టు చేయడం ద్వారా బీజేపీ గొంతును నొక్కగలమని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని రాజేష్ ఠాకూర్ అన్నారు ఒక నాయకుడిని అరెస్టు చేస్తే వందలాది మంది కార్యకర్తలు ముందుకు వస్తారని బీజేపీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం కాంగ్రెస్ వల్ల కాదని స్పష్టం చేశారు.నల్లగొండలో బీజేపీ నాయకులు కార్యకర్తలపై జరిగిన ఘటనలపై న్యాయం కోసం పోరాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని ఆయన విమర్శించారుకాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు అక్రమ అరెస్టులకు బీజేపీ భయపడే ప్రసక్తే లేదని ప్రజల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని రాజేష్ ఠాకూర్ స్పష్టం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రతి సమస్యపై ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారుబీజేపీ నాయకులను అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరుఅక్రమ కేసులు పెట్టి కార్యకర్తలను భయపెట్టలేరు ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు ప్రజల సమస్యలకు పరిష్కారం లభించే వరకు బీజేపీ పోరాటం ఆగదుఅని రాజేష్ ఠాకూర్ హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన అన్నారు

## నేడు బోడుప్పల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**మేడిపల్లి సెప్టెంబర్ 01 (మన ప్రజావాణి)** విద్యుత్ టవర్ ఏర్పాటు పనుల కారణంగా బుధవారం బోడుప్పల్ ఇందిరా నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ ట్రాన్స్ కో అసిస్టెంట్ ఇంజినీర్ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సాయి దుర్గా నగర్,బయన్నగూడ,గణేష్ నగర్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు నుంచి అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని,సరఫరా నిలిచిపోయే సమయంలో వినియోగదారులు సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కేసముద్రం రైస్ మిల్లుల్లో అధికారుల 'ఆకస్మిక' తనిఖీలు!

- నీలకంఠ, లక్ష్మీ పురుషోత్తమ మిల్లుల్లో ముమ్మర తనిఖీలు.
- రికార్డులు, ధాన్యం, బియ్యం నిల్వల పరిశీలన.
- పూర్తి వివరాలు వెల్లడించని ఉన్నతాధికారులు.. సర్వత్రా ఉత్కంఠ!



**కేసముద్రం, సెప్టెంబర్01,ప్రజావాణి.** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపల్ పరిధిలో మంగళవారం అధికారుల తనిఖీలు కలకలం రేపాయి. స్థానిక నీలకంఠ రైస్ మిల్, లక్ష్మీ పురుషోత్తమ రైస్ మిల్లుల్లో సంబంధిత శాఖల అధికారులు మంగళవారం ఉదయం నుంచే ఆకస్మికంగా రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఈ సందర్భంగా మిల్లుల్లోని రికార్డులు, ధాన్యం నిల్వలు, బియ్యం నిల్వలతో పాటు ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులు అంగుళం అంగుళం పరిశీలించినట్లు తెలిసింది.అయితే, ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు.దీనిపై పత్రిక ప్రతినిధి ఉన్నతాధికారులను సంప్రదించగా.. తనిఖీలు పూర్తిగా ముగిసిన అనంతరం పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు.తనిఖీలకు గల కారణాలు, అధికారులు గుర్తించిన అంశాలు, తదుపరి తీసుకోబోయే చర్యలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే పూర్తి స్పష్టత రానుంది.

## భిక్కనూర్ ఎంపీడీవో సవిత రెడ్డి కి ఘన సన్మానం..

- విద్యార్థులకు యూనిఫామ్, పంపిణీ




**భిక్కనూర్, సెప్టెంబర్ 01 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీకి నూతనంగా వచ్చిన ఎంపీడీవో సవిత రెడ్డి కి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పలుగడ్డ బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బట్టలు అందజేసి వారి విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, చైతన్య, కొండల్ రెడ్డి , ఇటిక్యాల ఎల్లం రెడ్డివార్డు సభ్యులు పిల్లి బాబు, వడ్ల శ్రీనివాస్, మాధవరెడ్డి, బుచ్చయ్య, నట లింగం, గ్రామపంచాయతీ ఈవో లక్ష్మి,ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం తండాలో పడకేసిన పారిశుద్ధ్యం.

- సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు.
- సిబ్బందులతో పనిచేయించడంలో పూర్తిగా విఫలమైన గ్రామ సర్పంచ్, కార్యదర్శి.





**హుజూర్నగర్ సెప్టెంబర్ 1 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామం లో గ్రామపంచాయతీ సిబ్బంది వల్ల తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు డ్రైనేజ్ చేయడం గానీ బ్లీచింగ్ పౌడర్ చల్లడం గానీ చేయని సిబ్బంది. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోని సర్పంచ్, కార్యదర్శి. డ్యూటీ కి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో వాళ్లకే తెలియని పరిస్థితి. అన్నీ తెలిసినా పట్టించుకోని గ్రామ సర్పంచ్, కార్యదర్శి. గ్రామంలో ఏమైనా కరెంటు సమస్య వస్తే కరెంటు పనిచేసే సిబ్బంది ఎవరో తెలియని పరిస్థితి. జీతం మాత్రం నెల పూర్తి కాగానే కావాలి, పనులు మాత్రం వాళ్లకు ఇష్టం వచ్చినప్పుడు చేస్తారూ, ఇష్టం వచ్చినప్పుడు వెళ్ళిపోతారు సమయపాలన పాటించని గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామపంచాయతీలోని సమస్యలను గ్రామంలోని ప్రజలు చెపితే గాని తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది. ఎవరిని అడిగినా నాకు తెలియదు వాళ్లకు చెప్పు, వీళ్లకు తెలియదు వీళ్ళకి చెప్పు అంటూ ఒకళ్ళ మీద ఒకళ్ళు చెప్పుకుంటూ కాలం వెల్లదిస్తున్నారూ తప్ప పనులు మాత్రం చేయడం లేదు. ఏ గ్రామ పంచాయతీలో లేని సమస్యలు ఒక రామచంద్రపురం గ్రామంలోనే ఎందుకు? వీళ్ల వల్ల తండా ప్రజలు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు అధికారులకే తెలియాలి. వీళ్ళ పనితనం వల్ల గ్రామములో పారిశుద్ధ్య పనులు ఎవరికి చెప్పాలో, ఎవరితో చేయించాలో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు. అన్నీ తెలిసినా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో? సిబ్బందులు పనిచేయకపోతే వీళ్లను ఆపేసి వీళ్ల స్థానంలో వేరే వాళ్లను తీసుకొని గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని గ్రామపంచాయతీలో సిబ్బందులు ఉదయం వచ్చి సాయంత్రం వరకు పనిచేస్తారు, ఒక రామచంద్రపురం లోనే చుట్టపుచూపుగా వచ్చి గంట రెండు గంటలు చేసి వెళ్లిపోతారు. జీతాలు మాత్రం తప్పకుండా తీసుకుంటారు. మరి వీళ్ళపై చర్యలు ఎవరు తీసుకోవాలి? గ్రామాన్ని ఇలాగే వదిలేయాలా అని రామచంద్రపురం గ్రామస్తులు నిలదీస్తున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తారా లేక మనకెందుకులే అని చేతులు దులుపుకుంటారా చూడాలి.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

- భక్తుల సేవలో భాగంగా అన్నదానం ఏర్పాటు
- ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదం
- భక్తిశ్రద్ధలతో కొనసాగిన సేవా కార్యక్రమం
- అన్నదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు
- స్వామివారి ఆశీస్సులు పొందిన భక్తులు
- సేవా కార్యక్రమాన్ని అభినందించిన భక్తులు



**ప్రజావాణి ప్రతినిధి, సెప్టెంబర్ 1** సిర్పూర్(టి): మండల కేంద్రంలోని శ్రీ రామచరణ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిర్పూర్ టీ యూత్, ఆలయ భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా భక్తులు ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని వడ్డించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, యువతతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తుల సహకారంతో భవిష్యత్‌లోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా జరగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- టీజీవీపీ ఆధ్వర్యంలో భిక్కనూర్‌లో విద్యార్థుల ధర్నా

**భిక్కనూర్, సెప్టెంబర్ 01 ( ప్రజావాణి ):**తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో భిక్కనూర్ మండల కేంద్రంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఈ సమస్యపై ఇప్పటికే



పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలపై తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. విద్యార్థులకు అందాల్సిన సౌకర్యాలు కల్పించకుండా, స్కాలర్‌షిప్‌లను ఎత్తివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే అసెంబ్లీని ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండి సమీర్ ఖాన్, మండల అధ్యక్షులు భరత్ రాజ్, మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు అంకిత, కళాశాల అధ్యక్షురాలు షిరిన్, ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మితో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె

- విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం వంటగది నిర్వహణ పరిశీలన.



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, సెప్టెంబర్ 01:**అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు భోజన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు ముఖ్యంగా విద్యార్థులకు సాయంత్రం అందిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అల్పాహారం నాణ్యత తయారీ విధానం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో వంటగదులను పరిశీలించి అక్కడ వినియోగిస్తున్న కూరగాయలు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, వంటగది నిర్వహణ,కూరగాయల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.

# శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది:మంత్రి సీతక్క

- రూ.5 లక్షల తక్షణ ఆర్థిక సాయం, కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, వ్యవసాయ భూమి కేటాయింపునకు హామీ.



**ములకలపల్లి, ప్రజావాణి న్యూస్,సెప్టెంబర్ 1:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క), అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం చౌటిగూడెం గ్రామానికి చేరుకుని శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్ళు తక్షణ నష్టపరిహారంగా రూ.5 లక్షలు అందించేందుకు హామీ ఇచ్చారు. అలాగే కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు అదేవిధంగా ఐటీడీఏ ద్వారా అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు కుటుంబ జీవనోపాధికి కొంతమేర వ్యవసాయ ప్రభుత్వ భూమిని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను గ్రహించి నిందితులను ప్రభుత్వం అదుపులోకి తీసుకుందని బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. శిరీష కుటుంబానికి వ్యక్తిగతంగా ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు. న్యాయం జరిగే వరకు కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన భరోసా ఇచ్చారు.

# పెద్దమారూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా శివ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక
- అధికార ప్రతినిధి: సులిగిరి చిరంజీవి మాదిగ

**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 1** చిన్నంబావి మండలం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. చిన్నంబావి మండల అధ్యక్షుడు కేతపాగ గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో పెద్దమారూర్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొంతకాలంగా గ్రామంలో పూర్తిస్థాయి ఎమ్మార్పీఎస్ కమిటీ లేకపోవడంతో సంస్థ కార్యకలాపాలను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని నాయకులు తెలిపారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసి, ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలపై సంఘటితంగా పోరాటాలు



నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.

నూతన కమిటీ వివరాలు

అధ్యక్షుడు: మొలకలపల్లి శివ మాదిగ

అధికార ప్రతినిధి: సులిగిరి చిరంజీవి మాదిగ

ప్రధాన కార్యదర్శి: డి. నరేష్ మాదిగ

ఉపాధ్యక్షుడు: పి. రాముడు మాదిగ

కోశాధికారులు: కే. రవి మాదిగ, కే. కిరణ్ కుమార్ మాదిగ

సహాయ కార్యదర్శులు: కేతపాగ కాశీం మాదిగ, కేతపాగ సాములయ్య మాదిగ, చిన్న కురుమయ్య మాదిగ



,నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దమారూర్‌లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో గ్రామస్థాయి నుంచి బలమైన సంస్థాగత నిర్మాణం చేపట్టడంలో భాగంగానే పెద్దమారూర్‌లో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు వెల్లడించారు.

# పంచాయతీ రాజ్ కమిషనర్ తో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు రాథోడ్ భేటీ

- గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలపై కమిషనర్ దివ్య దేవరాజన్ సుదీర్ఘ సమీక్ష
- ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాలతో హాజరైన చెన్నారావుపేట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు





**చెన్నారావుపేట సెప్టెంబర్ 01 ప్రజావాణి** గ్రామ పంచాయతీల బలోపేతం, అభివృద్ధి పనులకు ఎదురవుతున్న అడ్డంకుల తొలగింపే ధ్యేయంగా హైదరాబాద్ లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి మార్గదర్శకత్వంలో, అధికారుల పిలుపు మేరకు..చెన్నారావుపేట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు మహబూబ్ సింగ్ రాథోడ్ మంగళవారం ఈ భేటీలో పాల్గొన్నారు. ఉమ్మడి 9 గ్రామీణ జిల్లాల నుంచి ప్రతి జిల్లాకు ఒక సర్పంచ్ చొప్పున కమిషనర్ దివ్య దేవరాజన్ ప్రత్యేకంగా ఆహ్వానించి గ్రామీణ పాలనపై ముఖాముఖి చర్చించారు. గ్రామాల్లో ఉపాధి, అభివృద్ధి పనుల పురోగతితో పాటు ఉప సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది పనితీరును కమిషనర్ విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు సర్పంచ్లకు అందిస్తున్న సహకారంపై ప్రత్యేకంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో సర్పంచ్లు ఎదుర్కొంటున్న నిధుల కొరత, పాలనాపరమైన ఇబ్బందులను రాథోడ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ల వినతులపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ దివ్య దేవరాజన్, పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో భగ్గుమన్న రాజకీయాలు.

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బిజెపి శ్రేణులు దాడి.
- బిజెపి జిల్లా కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడి.
- పరస్పర దారులతో ఒక్కసారిగా వేడెక్కిన వాతావరణం.
- భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.. బిజెపి కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత.
- ఇరు పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి.

**సెప్టెంబర్ 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా వేడెక్కిన రాజకీయ పరిణామాలు భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బిజెపి పార్టీ శ్రేణుల దాడి.. మా పైకి దాడికి వస్తారా అంటూ భారతీయ జనతా పార్టీ కార్యాలయం పైకి దూసుకెళ్లిన కాంగ్రెస్



పార్టీ శ్రేణులు. పరస్పర దాడులతో జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. బిజెపి కార్యాలయం వద్ద ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్న బిజెపి కాంగ్రెస్ శ్రేణులు. ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకోచ్చే ప్రయత్నంలో పోలీసులు. ఇరు పార్టీల మధ్య భారీ తోపులాట.. మీరు పార్టీల నాయకుల కార్యకర్తల అరెస్టులు పోలీస్ స్టేషన్ లకి తరలింపు. ఒక్కసారిగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజకీయం బగ్గుమంది. 1000 రోజుల పాలనలో మీరు చేసింది ఏమీ లేదంటూ బిజెపి



పార్టీ నాయకుల ఆరోపణ. మేము చేసేది ప్రజలు చూస్తున్నారం టూ ఎదురు ఆరోపణలకు దిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. దీనితో ఇరు పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదంతో తోపులాట తీవ్ర ఉధృతకు దారి తీసింది. ఇటు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అటు భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న పోలీస్ బందోబస్తు. ఏ క్షణం ఏమి జరుగుతుందో చూద్దాం అంటూ ఎదురుచూస్తున్న ప్రతిపక్ష నాయకులు.

# నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలపై సమీక్ష

- రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలి:
- డీసీహెచ్ శివదయాల్

**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి సెప్టెంబర్ 1** మెదక్: నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, ఆరోగ్య కార్యక్రమాల అమలుపై డీసీహెచ్ శివదయాల్ మంగళవారం సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని మాతృత్వ, శిశు వైద్య సేవలు,సాధారణ వైద్యం,సాధారణ శస్త్రచికిత్స, అంటు వ్యాధులు కాని వ్యాధుల విభాగాల పనితీరును పరిశీలించారు.

రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీసీహెచ్ శివదయాల్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మర్యాదపూర్వకంగా,బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలని తెలిపారు.

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులపై ప్రత్యేక దృష్టి

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను ప్రత్యేకంగా సమీక్షించారు. అవసరమైన పరీక్షలు, చికిత్సలు, ఆరోగ్య సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మధుమేహం, అధిక రక్తపోటుపై అప్రమత్తంగా ఉండాలి

అంటువ్యాధులు కాని వ్యాధుల కింద మధుమేహం, అధిక



రక్తపోటు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు, చికిత్సలు, తదుపరి పర్యవేక్షణ సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఆహారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డుల్లో నిరంతరం పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యోగులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలి

విధులు నిర్వహించే సమయంలో అన్ని స్థాయిల ఉద్యోగులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించాలని డీసీహెచ్ స్పష్టం



చేశారు. దీంతో రోగులు, వారి సహాయకులు సిబ్బందిని సులభంగా గుర్తించగలుగుతారని తెలిపారు.

విభాగాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించి విభాగాధిపతులు, వైద్య సిబ్బందికి బాధ్యతలను స్పష్టంగా కేటాయించి, ప్రతి విభాగం పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతి ఉద్యోగి తనకు కేటాయించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని డీసీహెచ్ శివదయాల్ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్సర్ గట్టు సాయి కుటుంబానికి జిల్లా నృత్య కళా సమాఖ్య చేయూత



**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 01**ఇటీవల మరణించిన డ్యాన్సర్ గట్టు సాయికిరణ్ (రిథమ్ డ్యాన్స్ అకాడమీ) కుటుంబానికి మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య చేయూతనందించింది. పట్టణంలోని 3వ జోన్ లో గల సాయి కిరణ్ నివాసంలో జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు సాయి కిరణ్ కుటుంబ సభ్యులకు పరామర్శించి, సాయి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులకు 11 వేల రూపాయల నగదు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో సైతం సాయి కిరణ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ రామగిరి అర్జున్, అడ్డగురి లక్ష్మణ్, కొండపర్తి సది, వేల్పుల రమేష్, రమేష్ యాదవ్, ప్రశాంత్, సీనియర్ కళాకారుడు బబ్బర రాజేందర్ లు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లపై స్టే ఎత్తివేత



**ప్రజావాణి సెప్టెంబర్ 1** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు ఊరట ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్లపై డివిజన్ బెంచ్ స్టే విధించింది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలో ని యువతుల పెళ్లికి ప్రభుత్వం సాయం చేస్తుందని ఏ జి కోర్టుకు తెలిపారు పథకాలతో పిటిషనర్ కు సంబంధం లేదని ఆయన లబ్ధిదారు కూడా కాదని వాదించారు దీంతో త్వరలో చెక్కుల పంపిణీకి లైన్ క్లియర్ కానుందని తెలిపారు

# పంచముఖి ఆంజనేయ స్వామికి విశేష పూజలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బెల్లంపల్లి ఏసిపి, పట్టణ ఎస్ఐ దంపతులు

**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 01**పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గల ప్రసిద్ధ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ దంపతులు, అదేవిధంగా పట్టణ ఎస్ఐ నరేష్ దంపతులు హాజరై స్వామివారికి విశిష్ట అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, పంచముఖి హనుమాన్ దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రతి మంగళవారం, శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉదయం నుంచే ఆలయాన్ని తెరిచి, ప్రత్యేక పూజలు, అభిషేకాలకు నిర్వహిస్తున్నామన్నారు. శ్రావణమాసం



సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో, పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి, తమలపాకులు, సింధూరంతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం జరుగుతుందన్నారు .శ్రావణమాసంలో ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం, అభిషేకాలలో పాల్గొనడం వల్ల సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని, ప్రతి వారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఏసీపీ, ఎస్ఐ దంపతులకు



తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. శ్రావణ మంగళవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ భక్తిమయ వాతావరణం నెలకొంది.

## వెంకటాపురం హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో అరాచకం: వినియోగదారులపై సిబ్బంది దురుసు ప్రవర్తన!





**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 01 (ప్రజావాణి):** మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో యాజమాన్యం, సిబ్బంది వైఖరి పట్ల వాహనదారులు, స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంక్‌కు వచ్చే వినియోగదారులతో కనీస మర్యాద లేకుండా ప్రవర్తిస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగదు ఉంటేనే ఇంధనం... డిజిటల్ చెల్లింపుల తిరస్కరణఇంధనం నింపుకున్న అనంతరం డిజిటల్ లేదా కార్డ్ ద్వారా చెల్లింపులు చేస్తామంటే బంక్ సిబ్బంది నిరాకరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. “కార్డ్ ద్వారా చెల్లింపులు తీసుకోము, నగదు ఇస్తేనే పెట్రోల్, డీజిల్ పోస్తాం” అని తెగేసి చెబుతూ వినియోగదారులపై నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని మండిపడుతున్నారు. అత్యవసర సమయాల్లోనూ, పొలం పనుల కోసం డీజిల్ కొట్టించుకోవడానికి వచ్చే రైతులను సైతం నగదు లేదనే నెపంతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ప్రశ్నిస్తే దౌర్జన్యం: నియమావళి ప్రకారం ఆన్‌లైన్ లేదా కార్డ్ చెల్లింపులు స్వీకరించాలని ప్రశ్నించిన వారిపై బంక్ యాజమాన్యం, సిబ్బంది నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇష్టమొచ్చినట్లే ప్రవర్తిస్తామని, ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పర్యవేక్షణ కరువైంది: వినియోగదారుల హక్కులను కాలరాస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సదరు పెట్రోల్ బంక్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారులు, రైతులతో దురుసుగా ప్రవర్తిస్తూ అరాచకం సృష్టిస్తున్న బంక్ నిర్వాహకులపై పౌర సరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం

- ఢిల్లీ సభలో సీపీఐ నేతల పిలుపు

**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 01**దేశంలో ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన బదాలావ్ జరూరి హై, మార్పు కావాలి భారీ బహిరంగ సభకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని విమర్శించారు. కార్మికులు, రైతులు, కూలీలు, యువత, మహిళలు, పేదల హక్కులను కాల రాస్తూ



కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు అండగా నిలవడం దుర్మార్గమని మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కులపై దాడులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోని పాలనకు చరమగీతం పాడి, ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకున్న ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మార్పు కోసం నినాదాలు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులపై దాడి జరిగితే చూస్తూ ఊరుకోమని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని, దేశంలో నిజమైన మార్పు కోసం ఐక్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లపల్లి వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్, సీపీఐ మండల ప్రచార కార్యదర్శి రోడ్డ నరేష్, సీపీఐ క్యాతనపల్లి మున్సిపాలిటీ 6వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శంకర్, తాళ్లపెల్లి మధుకర్, సీపీఐ సీనియర్ నాయకులు చిల్ల పోశం లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న ఎల్లయ్యను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.





**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి 01.09.2026** 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతున్న ఎల్లయ్య హోమ్‌గార్డ్ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమని, ఉద్యోగ కాలంలో అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. ఎల్లయ్య గత 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకుఉత్తమ సేవలను అందించారని, వారి సేవలను కొనియాడారు.పదవీ విరమణ అనంతరం కూడా పోలీసు శాఖ తరఫున ఎల్లయ్యకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోమ్‌గార్డ్ కమాండెంట్ ఆర్. వెంకటేశ్వర్లు, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐ డానియెల్, పదవీ విరమణ పొందుతున్న ఎల్లయ్య కుటుంబ సభ్యులు, హోమ్‌గార్డ్ ప్రెసిడెంట్ జితేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి

- ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 01**?సింగరేణి ఏరియాలో ఆగస్టు--2026 మాసంలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి, 102 శాతం ఓబి తొలగించడం సాధించామని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఆగస్టు--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ?ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ఏరియాలో కీర్తి ఓసిపి ముందు ప్రాంతమైన దుబ్బగూడం వాసులకు సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీలో రెండు గంటల స్థలం సింగరేణి యాజమాన్యం ఇవ్వడం జరిగిందని, ఆ కాలనీలో మొదటి గృహప్రవేశం ఇటీవలే నిర్వహించగా, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సైతం పరిశీలించామని, కొద్దిరోజులు అక్కడ కొత్త కాలనీ





ఏర్పడబోతుందని తెలిపారు. భూగర్భ గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగుతోందని, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. రామకృష్ణాపూర్ ఓసిపికి అటవీ శాఖ అనుమతులు చివరి దశలో ఉన్నాయన్నారు. ఉద్యోగులు, అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో వంద శాతం ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ప్రతి నెలా సంక్షేమ అధికారులు, పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగులకు సిఎంపిఎఫ్, పెన్షన్లు వంటి సేవలు ఎలాంటి జాప్యం ఏం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, కొత్తగా పెన్షన్ క్లెయిమ్ లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయాస్ అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చామన్నారు. ?కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్ లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జీరో పెండింగ్ లక్ష్యాలు చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గనులలో క్యాంటీన్ వంటి అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన వీసా, వలస విధానాల నిర్ణయాల..



**(ప్రజావాణి) సెప్టెంబర్ 1 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**అమెరికాలో ఉన్న భారతీయులకు, ముఖ్యంగా ఐటీ నిపుణులు మరియు వారి కుటుంబాలకు ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలలో తెస్తున్న భారీ మార్పులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ తాజా నిబంధనల వల్ల మీ నాన్నగారితో పాటు అక్కడ నివసిస్తున్న వేలాది మంది భారతీయులపై నేరుగా ప్రభావం పడే అవకాశం ఉంది.ప్రస్తుతం అమెరికాలో కలకలం రేపుతున్న ట్రంప్ ప్రభుత్వ ప్రధాన నిర్ణయాలు ఇవే:60 రోజుల గ్రేస్ పీరియడ్ రద్దు ప్రతిపాదన: ఇప్పటివరకు H-1B వీసా ఉన్నవారు ఉద్యోగం కోల్పోతే, కొత్త ఉద్యోగం వెతుక్కోవడానికి లేదా వీసా మార్చుకోవడానికి 60 రోజుల సమయం ఉండేది. అయితే ఈ గ్రేస్ పీరియడ్‌ను పూర్తిగా రద్దు చేయాలని వైట్ హౌస్ సమీక్షను పూర్తి చేసింది. ఇది అమల్లోకి వస్తే, ఉద్యోగం పోయిన వెంటనే భారతీయులు అమెరికాను వదిలి వెళ్లాల్సి వస్తుంది.H-4 డిపెండెంట్ వర్క్ పర్మిట్ల (EAD) రద్దు: H-1B వీసాదారుల జీవితభాగస్వాములు (Spouses) అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు వీలు కల్పించే H-4 EAD విధానాన్ని నిలిపివేయాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. దీనివల్ల ఎంతో మంది భారతీయ కుటుంబాల ఆదాయంపై దెబ్బపడుతుంది.భారీగా పెరగనున్న H-1B వీసా ఫీజులు: కొత్తగా H-1B వీసా అప్లై చేయడానికి మరియు రెన్యూవల్ చేసుకోవడానికి ఏకంగా ఎ103,265 (దాదాపు ?86 లక్షలు) ఫీజు విధించాలని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. దీనివల్ల అమెరికా కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి వెనకాడుతున్నాయి. వీసా ఇంటర్వ్యూల నిలిపివేత ం కఠిన స్క్రీనింగ్: కాన్సులర్ అధికారులకు కఠినమైన శిక్షణ ఇవ్వడం కోసం ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఎంబసీలలో వీసా అపాయింట్ మెంట్లను తాత్కాలికంగా రీషెడ్యూల్ లేదా నిలిపివేశారు.ప్రస్తుతం అమెరికాలో ఏ వీసా (H-1B, L1, లేదా గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్) పై ఉన్నారో తెలుసుకుని, ప్రస్తుతానికి ఎటువంటి అత్యవసర పరిస్థితి లేకపోతే భారత్ లేదా ఇతర దేశాలకు ప్రయాణాలు చేయకుండా ఉండటమే మంచిది. నిబంధనలు పూర్తిగా మారే లోపు అక్కడి ఇమ్మిగ్రేషన్ లాయర్ల సలహాలు తీసుకోవడం ఉత్తమం.

# గణేష్ ఉత్సవాలకు కఠిన నిబంధనలు.. డీజేలకు నో ఎంట్రీ!

- ఆన్‌లైన్ పర్మిషన్ తప్పనిసరి..
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: సీఐ రవీందర్

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** రానున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేయనుంది. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని పటాన్‌చెరు సీఐ రవీందర్ స్పష్టం చేశారు.పటాన్‌చెరులోని ముదిరాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పోలీసులు పలు కీలక సూచనలు, నిబంధనలను వివరించారు.గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా పోలీసు శాఖ నుంచి అనుమతులు పొందాలని సీఐ రవీందర్ సూచించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు డీజేలు, డీజే మిక్సర్ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం






చేశారు. అయితే డీజే మిక్సర్ లేకుండా ప్యాడ్ బ్యాండ్‌ను వినియోగించుకోవచ్చని సూచించారు.గణేష్ మండపాల ఏర్పాటు పేరుతో రహదారులను పూర్తిగా మూసివేయరాదని, ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణ ఉండాలని పేర్కొన్నారు.ఈ నెల 14వ తేదీ నుంచి గణేష్ ఉత్సవాలకు సంబంధించి పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా రాత్రి 11 గంటల వరకు మాత్రమే ప్యాడ్ బ్యాండ్ ను




వినియోగించాలని స్పష్టం చేశారు.గణేష్ మండపాల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖ నిబంధనల అమలు విషయంలో పూర్తి బాధ్యత ఆయా మండపాల నిర్వాహకులదేనని సీఐ రవీందర్ హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలను పాటించాలని, భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలను నిర్వహించాలని ఆయన కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పల్లెదవాఖానకు నేషనల్ అసిస్మెంట్ టీం జాతీయ స్థాయి గుర్తింపు

- డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ ప్రభుదాస్







**జమ్మికుంట సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దవాఖాన)కు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్మెంట్ టీం జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాల పరిశీలన కొరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఏమేమి ఉన్నాయి పేషెంట్లకు ఇచ్చిన మందులు సర్వీసెస్ గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారని జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తారని డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ తెలుపుతూ డివిజన్ లో ఉన్న అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జాతీయస్థాయి గుర్తింపు రావడం కొరకు కృషి చేస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో నేషనల్ టీం ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి అస్సెసర్స్ డాక్టర్ దినేష్ కుమార్ డాక్టర్ జియార్జ్ ఇమ్మానియేల్ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పోల్నేని అజయ్ రావు వైద్యాధికారులు డాక్టర్ చందన డాక్టర్ మహోన్నత పటేల్ సి హెచ్ ఓ దిలీప్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం డిపిఓ స్వామి,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ క్వాలిటీ ప్రాజెక్టు మేనేజర్ అనిల్ కుమార్ సూపర్వైజర్ కొండపాక సదానందంక్వాలిటీ అసిస్టెంట్ అఖిల్,ఏఎన్ఎంలు వాణిమంజులశ్రీముఖ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన భవనానికి మరమ్మతులు చేయాలి..

- సిఐటియు బాబు గౌడ్







**ప్రజావాణి ,నెల్లికుదురు:** మండలంలోని నైనాల గ్రామంలోని పల్లె దవాఖాన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిఐటియు మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రం నెల్లికుదురులో మాట్లాడుతూ కేవలం నాలుగు సంవత్సరాల క్రితం నాసికంగా నిర్మించిన నిర్మించిన భవనంలో వేసిన టైల్స్ కుంగి పోయాయన్నారు.తలుపులు కిటికీల ప్లైవుడ్ పాడైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాములు ఇతర కీటకాలు ఆసుపత్రిలోకి రావడంతో సంబంధిత సిబ్బంది భయపడుతూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆయనతోపాటు బాణాల యాకన్న,తోట నర్సయ్య,బత్తిని వెంకన్న,రామరాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



## ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్, మైనార్టీ మహిళలు





**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి 01.09.26** రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయత, సోదరభావం వెల్లివిరిసింది. బ్రహ్మకుమారీస్‌తో పాటు మైనార్టీ మహిళలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమాభిమానాలకు ప్రతీక అని చింత ప్రభాకర్ అన్నారు.బ్రహ్మకుమారీస్, మైనార్టీ మహిళలు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో ఆత్మీయంగా మాట్లాడారు

## విద్యుత్ తీగలపై పిచ్చి మొక్కలు.. ప్రమాదం పొంచి ఉంది

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని విద్యుత్ సిబ్బంది.. అన్నాసాగర్ గ్రామస్తుల ఆవేదన





**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 01 ( అన్నాసాగర్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలం అన్నాసాగర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు, తీగలపై పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుపోయి ఉండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు చెట్లు, తీగజాతి మొక్కలు తగిలేలా పెరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని వారు ఆరోపిస్తున్నారు. విద్యుత్ తీగల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని గ్రామస్తుల ఆరోపణ అన్నాసాగర్ గ్రామానికి సంబంధించిన విద్యుత్ సమస్యలను విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి విద్యుత్ లైన్లను సురక్షితంగా మార్చాలని కోరుతున్నారు.

## రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుకు తుది జాబితాను ఈ నెల 5వ తేదీలోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(ప్రజావాణి ):**జిల్లాలో రెండు పడక గదుల (2బీహెచ్‌కే) ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించి, ఈ నెల 5వ తేదీలోగా తుది జాబితాను ఖరారు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2 బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపుకు లబ్ధిదారుల తుది జాబితా ఖరారుపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 1,137 రెండు పడక గదుల ఇళ్లు కేటాయించనైన నేపథ్యంలో, అర్హుల ఎంపికలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముందుగా ఎల్–3, ఎల్–2 ప్రాధాన్యత క్రమంగా జాబితాలను పూర్తిగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు.లబ్ధిదారుల ఎంపిక అనంతరం లక్కీ డ్రా విధానం ద్వారా ఇళ్ల కేటాయింపు నిర్వహించాలని, ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండేలా ప్రజాప్రతినిధుల సమక్షంలోనే లక్కీ డ్రా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎంపిక ప్రక్రియలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అభ్యంతరాలను (గ్రీవెన్స్) కూడా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది జాబితాను ప్రకటించాలని, అలాగే ఆ తుది జాబితాను ఆయా మండలాల కార్యాలయాల్లో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.అదే విధంగా, 2బీహెచ్‌కే ఇళ్లకు ఎంపికయ్యే లబ్ధిదారుల పేర్లపై ఎక్కడా భూమి ఉండకూడదని, ఈ అంశాన్ని రెవెన్యూ రికార్డుల ఆధారంగా స్పష్టంగా ధృవీకరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుదారుడి అర్హతను పూర్తిస్థాయిలో పరిశీలించి,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎంపిక ప్రక్రియను నిర్వహించాలని వెల్లడించారు.ఈ సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ రెఫరీలుగా ఎంపికైన పీడీలకు ఘన అభినందనలు



**పెద్దపల్లి సెప్టెంబర్ 1 ప్రజావాణి:**హరికృష్ణ, రాజేందర్‌రెడ్డిలను అభినందించిన గ్రామ సర్పంచ్ అంబల సారమ్మ, ఎంఈఓ వై. రమేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుక్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయి కబడ్డీ రెఫరీలుగా ఎంపికైన పీడీలు హరికృష్ణ, రాజేందర్‌రెడ్డిలను గ్రామ సర్పంచ్ అంబల సారమ్మ, మండల విద్యాశాఖ అధికారి వై. రమేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. క్రీడల పట్ల అంకితభావంతో పనిచేస్తూ రెఫరీలుగా ఎంపిక కావడం గ్రామానికి, మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో పీడీల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు క్రీడల వైపు ఆకర్షితులవుతారని తెలిపారు. హరికృష్ణ, రాజేందర్‌రెడ్డిలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదిగి క్రీడా రంగంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

# పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి

- ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 01:–** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని,అందువల్ల పోటీని చూసి నిరుత్సాహ పడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు.పోటీ పరీక్షలకు అవసరమైన నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడంతో పాటు ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు.మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం సాధించడం సాధ్యమే అని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. జీవితంలో ప్రతి రంగంలోనూ సమస్యలు, సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమించే మన దృక్పథంపైనే వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని, విజయం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు.అనంతరం కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్‌లోని క్లాస్‌రూమ్‌లు, స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అధ్యయన వాతావరణాన్ని పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలని, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని, స్టడీ సర్కిల్‌లోని సదుపాయాలను మరింత మెరుగుపరచాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు.

- సంక్షేమం--అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 01:**పరిగి మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్.టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు,ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.జలసిరి కార్యక్రమం కింద:ప్రతి ఇంటికి సోక్‌పిట్ ఏర్పాటు–?6,500 ప్రతి పొలానికి ఫార్మ్ పాండ్ ఏర్పాటు–15,000 అవసరమైన ప్రాంతాల్లో ఊరికి ఊటకుంటల ఏర్పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడంతో పాటు,ఎల్‌నినో ప్రభావం వల్ల తలెత్తే నీటి కొరతను తగ్గించేలా ఈ కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.పరిగి మండలంలో 18,482 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.పరిగి మండలంలోని 45 రేషన్ షాపుల పరిధిలో మొత్తం 18,482 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గడ్సింగాపూర్,చిగురాలపల్లి, రాపోలు,సయ్యద్‌పల్లి,రంగాపూర్ రైతువేదికల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన కుటుంబాలకు కార్డులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జడ్పీ సీఈఓ మార్కెట్ కమిటీ చైర్మన్,పిఏసి ఎస్ చైర్మన్,మున్సిపల్ చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,పిఏసిఎస్ వైస్ చైర్మన్, ఎంపీడీఓ,అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల మనసులు గెలుచుకున్న ఎల్కతుర్తి సీఐ పులి రమేష్.....

- బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేష్‌కు ఘన వీడ్కోలు.
- ఎల్కతుర్తి ప్రజలకు సీఐ పులి రమేష్ అందించిన సేవలు మరువలేనివి.
- మంచికి మారుపేరుగా నిలిచిన వ్యక్తి.సీఐ పులి రమేష్.
- సేవలను గుర్తు చేసుకుంటూ అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తల భావోద్వేగం



**ఎల్కతుర్తి, ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన సీఐ పులి రమేష్ బదిలీపై వెళ్తుండటంతో మండల కేంద్రంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సీఐ పులి రమేష్ తన విధుల నిర్వహణలో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ,అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉంటూ,ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేసిన తీరు అభినందనీయమన్నారు.ఎల్కతుర్తి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించడంలో సీఐ రమేష్ అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు.

“మంచి పోలీస్ అధికారిగా, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగిన వ్యక్తిగా సీఐ పులి రమేష్ గారు మా మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన బదిలీ మాకు బాధ కలిగిస్తోంది. భవిష్యత్తులో కూడా ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం”అని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.ఎల్కతుర్తిలో ఆయన అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని, ఇలాంటి ప్రజా సంబంధాలు కలిగిన పోలీస్ అధికారులు ఎల్కతుర్తి ప్రాంతంలో విధులు నిర్వహించాలని నాయకులు ఆకాంక్షించారు.బదిలీపై వెళ్తున్న సీఐ పులి రమేష్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన భవిష్యత్ సేవా ప్రయాణం విజయవంతంగా సాగాలని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ను అరెస్టు చేయడం దారుణం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
- చందుపట్ల సునీల్ రెడ్డి



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంతని లో ఈరోజుBJP రాష్ట్ర అధ్యక్షులు లిశ్రీ రామచంద్ర రావు మాజీ మీజ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్ట్ చెయ్యడం చాలా బాధాకరం, శోచనీయం. అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు పట్ల సునీల్ రెడ్డి అన్నారు

1. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రములో అనేక హామీలు ఇచ్చి, బడుగు బలహీన వర్గాలకి అండగా ఉంటాము అంటూ అధికారంలోకి వస్తే కెసిఆర్ చెయ్యని పనులు మేము చేస్తాము అంటూ అధికారంలోకి వచ్చి గత 3 ఏండ్లు అయినా విద్యార్థులకి ఫీజు రియ శీబస్మెంట్ చెయ్యకుండా మరియు స్కాలర్ షిప్ ఇవ్వకుండా, నానా గోసపెట్టుకుంటూ ఉన్న మీ విషయం ప్రజలకి తెలుసు. పేద విద్యార్థుల పక్షాన మేము బీజేపీ పార్టీ తరుపున పేద పిల్లల భవిష్యత్తు గురించి పోరాటం చేసుకుంటూ, ఏదైతే గత ప్రభుత్వం విఫలమైందో, ఈ ప్రభుత్వం పేద విద్యార్థులకి అన్యాయం చేయవద్దు అంటూ పేద విద్యార్థుల వద్దకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చి, 2 రోజుల నిరసన దీక్ష రాష్ట్ర అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో చేయడం జరిగింది.
2. తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్యమాలు, కాంగ్రెస్ నాయకుల ఇళ్ల ముట్టడి చేస్తూ, ప్రతీ ఒక్క విద్యార్థి దగ్గరికి వెళ్లి వారి ఆవేదన విని ఆ అంశాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
3. విద్యార్థుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని చెపుతూ, ఇది బీజేపీ పార్టీ పేరు వస్తుంది అని కాదు, బడుగు బలహీన పిల్లల భవిష్యత్ గురించి అండగా మేము ఉంటుంటే, మీరు మాత్రం మా రాష్ట్ర అధ్యక్షులని ఎలా అరెస్ట్ చేస్తారు అని ప్రశ్నిస్తున్నాము.
4. ప్రస్తుత ప్రభుత్వ ముందు ఉన్న కెసిఆర్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారిని అరెస్ట్ చేసినప్పుడు గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మీరు చేస్తున్నది ఏంటీ అని అడుగుతున్నం,

కెసిఆర్ ప్రభుత్వం ఇంతకు ధర్నా చౌక్ లేకుండా చేసినప్పుడు శాంతి యుతంగా ధర్నాలు చేసిన పరిస్థితులు గుర్తుకు లేవా అని ప్రశ్నిస్తున్నాం

గతంలో కెసిఆర్ చేసినట్టుగానే ఇప్పటి ప్రభుత్వం కూడా అదే దోరినిలో ఉంది, తప్పకుండా తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగినబుద్ది చెపుతారు అంటున్నం. జెన్ జి గురించి ఢిల్లీలో స్పందించిన రాహుల్ ఎక్కడో కూడా కాంగ్రెస్ పార్టీ చెప్పాలి. దేశ రాజధానిలో విద్రోహ శక్తులు, విద్యార్థుల పేరు పెట్టుకొని వారికి సంబంధం లేకుండా ధర్నాలు చేస్తూ దేశ ప్రధానిని అవమాన పరుస్తున్న వారితో ఉంటూ, ఇంకా వారిని రెచ్చగొడుతూ మాట్లాడిన రాహుల్ చిత్త శుద్ధి ఎక్కడ అని అడుగుతున్నం.ఇవ్వాల పేద ప్రజలు, విద్యార్థులు అనుభవిస్తున్న కష్టాన్ని చూసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందన లేదు అని ప్రశ్నిస్తున్నాం

మేము చేస్తున్న ధర్నాలు వ్యతిరేకం చేస్తూ, నిర్వీర్యం చేస్తూ సంబర పడిపోవద్దు, మీ అరాచకాలు అందరూ గమనిస్తున్నారు, రాబోయే ఎలక్షన్ లో మీకు తప్పకుండ బుద్ది చెపుతారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సత్య ప్రకాష్ మంతని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ అశోక్ నాయకులు పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్ పునరుద్ధరించాలి

- పెన్షన్ విద్రోహ దినంగా నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన
- ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహాధర్నా: టీజీఈజేఏసీ హెచ్చరిక



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని టీజీఈజేఏసీ రామచంద్రాపురం నాయకులు డిమాండ్ చేశారు. టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ రామచంద్రాపురం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకులు, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఒక్కసారి ఎన్నికైతే జీవితాంతం పెన్షన్ పొందుతున్నారని, కానీ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజాసేవలో పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం పెన్షన్ లేకుండా ఉండాల్సి రావడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిర్ణయం తీసుకొని పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసి, సీపీఎస్ విధానాన్ని పూర్తిగా తొలగించాలని కోరారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ సామాజిక భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీజీఈజేఏసీ డిమాండ్ చేస్తోందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు ఆరు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులతో భారీ మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో జరిగే ఈ ఉద్యమ తీవ్రతను ప్రభుత్వం చూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణంరాజు, టీఎస్‌యూటీఎఫ్ రామచంద్రాపురం మండల అధ్యక్షుడు ఎస్. రవీందర్, భాష్య, నర్సింగ్‌రావు, షరీఫ్ (ఎస్‌టీయూ టీఎస్), ఎలీనా రాణి (టీఎస్‌పీటీఏ), రేణుక రాణి, సుజాత, ఉపాధ్యాయులు, తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలు, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుదాం

- కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి
- మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ లు గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, పోకల జమున



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(ప్రజావాణి ):** బిఆర్ఎస్ పార్టీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసాలు, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు సెప్టెంబర్ 2 నుండి 8 వరకు, 6 గ్యారెంటీలు, 420 హామీల కాంగ్రెస్ బూటకపు పాలనను గడపగడపనా తెలుపడం కోసం జనగామ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ లు గాడిపెల్లి ప్రేమలత రెడ్డి , పోకల జమున అధ్యక్షతన జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పట్ల బాధ్యత ఉన్న నాయకుడి మనసులోంచి పుట్టుకొచ్చిందే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలన్నారు. ఈ పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెండ్లిల్లకు ఆర్థిక భరోసా ఇచ్చిన పెద్దన్న కేసీఆర్ అన్నారు. ఈ పథకాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. వీటి అమలు కోసం ఈ నెల 5 వ తేదీన జరగనున్న మహిళా, రైతుల ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్ లు సువార్త, మంజుల, అనూష, వెన్నల , హాఫీజ్ ఫాతిమా మాజీ కౌన్సిలర్ లు అనిత, బిఆర్ఎస్ నాయకులు అనిత, స్వప్న, మరియా తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో రోడ్డు విస్తరణకు శ్రీకారం.. సహకరించాలని ఆర్డీవో విజ్ఞప్తి

- గ్రామసభలో రోడ్డు విస్తరణపై చర్చ.. బాధితుల సందేహాలను పరిశీలిస్తామని హామీ



**చిగురుమామిడి, సెప్టెంబర్ 1 (మన ప్రజావాణి ప్రతినిధి):** ముల్కనూర్ గ్రామంలో రోడ్డు విస్తరణ పనులకు గ్రామస్తులు సహకరించాలని కరీంనగర్ ఆర్డీవో షర్మిల కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రోడ్డు విస్తరణ అవసరమని ఆమె పేర్కొన్నారు. చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య అధ్యక్షతన రోడ్డు విస్తరణ అంశంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్డీవో షర్మిల హాజరై మాట్లాడారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారిని అభివృద్ధి చేస్తున్నామని, రోడ్డు విస్తరణతో మెరుగైన రవాణా సౌకర్యాలు, వ్యాపార అభివృద్ధి, అత్యవసర సేవలకు సులభమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రోడ్డు విస్తరణలో భాగంగా భూములు, ఇళ్లు లేదా ఇతర ఆస్తులు ప్రభావితమయ్యే వారి సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని ఆర్డీవో తెలిపారు. గ్రామస్తుల అభిప్రాయాలను నమోదు చేసి, అర్హులకు నిబంధనల మేరకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా తమ ఇళ్లకు అధికారులు మార్కింగ్ చేశారని, దీనిపై పలు సందేహాలు ఉన్నాయని బాధిత గ్రామస్తులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల ప్రకారం మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించి మార్కింగ్ చేయాలని కోరారు. గ్రామస్తుల అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో ఆర్అండ్‌బీ డీఈ రాజశేఖర్, తహసీల్దార్ కోడం కనకయ్య, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఎస్సై జగదీశ్వర్, ఆర్అండ్‌బీ ఏఈ సురేష్, ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, ఆర్ఐ రజనీకాంత్ రెడ్డి, జీపీవో బాలరాజు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ఎంపీటీసీ సాంబారి కొమురయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీరుకుళ్లకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించాలి

- పాఠశాల సాధన కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తాం: బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు ఆర్షం మధుకర్



**ఆత్మకూరు ప్రజావాణి సెప్టెంబర్ 1** వరంగల్, సెప్టెంబర్ 1 (ప్రజావాణి): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన జన్మదిన సందర్భంగా తాను చదువుకున్న నీరుకుళ్ల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేసి ప్రత్యేక కానుకగా అందించాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు ఆర్షం మధుకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరుకుళ్ల గ్రామానికి చారిత్రక నేపథ్యం ఉందని, గ్రామంలో చదువుకున్న అనేక మంది పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో కొనసాగుతున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తన స్వగ్రామమైన నీరుకుళ్లపై ప్రత్యేక దృష్టి సారించి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. పాఠశాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని మధుకర్ పేర్కొన్నారు. నీరుకుళ్ల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు అయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే పాఠశాల సాధన కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నీరుకుళ్లకు విద్యాపరంగా ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఆర్షం మధుకర్ కోరారు.

# దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ :01** దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని దళిత జర్నలిస్టుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపాగు జాన్, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, జిల్లా అధ్యక్షులుగా రామని అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాషాపాగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించాలని, ఇల్లు, ఇంటి స్థలం లేని దళిత జర్నలిస్టులకు ఇల్లు, ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే దళిత జర్నలిస్టులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
నూతన జిల్లా అధ్యక్షులు రామని అశోక్ మాట్లాడుతూ, దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దళిత జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సంఘం తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు , సీనియర్ జర్నలిస్టులు విలాస్, రాజు, అశోక్ తో పాటు పలువురు దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట

- మైత్రి గ్రౌండ్స్‌లో నిర్వహణకు ఏర్పాట్లు
- హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ పోరుబాటకు సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు పటాన్‌చెరులోని మైత్రి గ్రౌండ్స్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేయనున్నారు. ప్రభుత్వం అమలు చేయని హామీలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పాలనా వైఫల్యాలపై కార్యక్రమంలో చర్చించి ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

- డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా



**తిరుపతి, సెప్టెంబర్ 1:** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఒక్కో కేసుకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1,00,000 జరిమానా విధించారు. మరో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కేసులో రూ.300 జరిమానా విధించడంతో మొత్తం రూ.1,00,300 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. వీటిలో ఒక కేసులో 7 రోజుల కమ్యూనిటీ సర్వీస్ కూడా విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం ట్రాఫిక్ ఉల్లంఘన మాత్రమే కాదని, వాహనం నడిపే వ్యక్తితో పాటు రోడ్డుపై ప్రయాణించే అమాయక ప్రజల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టే చర్య అని అన్నారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. "మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తుంది. అదే విధంగా రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరాలి. మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడండి" అని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ప్రమాదకర ట్రాఫిక్ ఉల్లంఘనలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీల దశాబ్దాల కల నెరవేరింది!

- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో భవన నిర్మాణానికి నిధుల మంజూరు..
- తొట్ల తిరుపతి యాదవ్‌కు కృతజ్ఞతలు.



**రామగిరి సెప్టెంబర్ 1 ప్రజావాణి :** రామగిరి మండల పరిధిలోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంత భవన నిర్మాణ కల ఎట్టకేలకు సాకారమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ నిరంతర కృషితో భవన నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌ను అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. తమ దశాబ్దాల కలను సాకారం చేసేందుకు కృషి చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, అలాగే నిధుల మంజూరులో సహకరించిన తిరుపతి యాదవ్‌కు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్, రామగిరి ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గండి పైడయ్య, క్యాషియర్ సందీప్‌లతో పాటు రామగిరి మండల ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోనియా గాంధీ నగర్ లో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సోనియా గాంధీ నగర్, కుషాయిగూడ దేవాలయ విగ్రహ ప్రతిష్ట బోనాల ఉత్సవం శ్రీ దుర్గమ్మ తల్లి శ్రీ పోచమ్మ తల్లిశ్రీ ఎల్లమ్మ తల్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, కుషాయిగూడ డివిజన్ అధ్యక్షులు కౌకుట్ల ప్రకాష్‌రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షులు శ్రీహరి ఈరోజు సోనియా గాంధీ నగర్ లో అత్యంత భక్తి శ్రద్ధలతోశ్రీ దుర్గమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ ఎల్లమ్మ తల్లివిగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు బోనాల ఉత్సవంఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హీరాలాల్ నాయక్, సత్యనారాయణ, వెంకటేష్, ఉపేందర్ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు

# ఆత్మకూరులో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా





**ఆత్మకూరు, సెప్టెంబర్ 1:** ప్రియతమ నేత, అభివృద్ధి ప్రదాత, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రేవూరి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు, మండల సమన్వయ కమిటీ నాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులు, మండల యూత్ నాయకులు, మండలంలోని ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉప సర్పంచుల సమస్యలు పరిష్కారం కావాలి




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామం నుండి గ్రామ ఉపసర్పంచ్ ఎలుక లక్ష్మి పంచాయతీరాజ్ కమిషనర్ పిలుపుమేరకు గ్రామపంచాయతీ లలో ఎదురవుతున్న సమస్య గూర్చి సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంనికి రాష్ట్రం నుండి 9 మంది ఉపసర్పంచ్ లను ఆహ్వానించారు వారిలో గుంజపడుగు గ్రామ ఉప సర్పంచ్ ఎలక లక్ష్మి హాజరయ్యారు ఉపసర్పంచులకు గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యల మీద డిప్యూటీ కమిషనర్ గారికి వివరించడం జరిగింది గ్రామంలో జరిగే కార్యక్రమాలకు అధికారులు సమాచారం ఇవ్వాలని, కొన్ని గ్రామాల్లో ఉపసర్పంచ్ లకు తెలియకుండానే నిధులు డ్రా చేయడంవలన అవినీతి పెరిగిపోతుంది నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శక పాటించే విధంగా చూడాలని, సర్వసభ్య సమావేశాలకు సమాచారం ఇవ్వాలని, ఉప సర్పంచ్ వార్డుసభ్యుల పేర్లు శిలాఫలకాల మీద పెట్టాలని, గౌరవ వేతనం ఇవ్వాలని, తీర్మానంలో ఉప సర్పంచ్ ల సంతకాలు పెట్టే అధికారాలు ఇవ్వాలని ఇతర సమస్యలు కూడా డిప్యూటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లారు డిప్యూటీ కమిషనర్ గారి సానుకూలంగా స్పందించారు

# నీరుకుళ్లలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా



**ప్రజావాణి ఆత్మకూర్ సెప్టెంబర్ 1**
నీరుకుళ్ల, సెప్టెంబర్ 1: పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను నీరుకుళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నీరుకుళ్ల గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న కృషిని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాభివృద్ధితో పాటు విద్య, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిన్నెర ప్రేమ్‌చంద్ (ఉపసర్పంచ్), ఊదుత రాజేందర్, నీలం రాజు, ఊదుత శ్రీను, ఆర్షం కుమారస్వామి, ఆర్షం పరమయ్య, అక్కల కుమార్, ఎన్నపురెడ్డి నాగరాజు తదితరులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

# వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- సెప్టెంబర్ 2న పరకాలలో బాకీ కార్డుల పంపిణీ.. 420 అడుగుల ఫ్లెక్సీ, ధర్నా
- కొకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్




**పరకాల, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న పరకాల పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు శాంతియుతంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నిరసనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పాటు రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు సంబంధించిన పథకాలు, యువతకు ఉద్యోగాలు--ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. భారీగా తరలిరావాలని పిలుపు పరకాల పట్టణంతో పాటు పరకాల, నడికూడ, ఆత్మకూర్, దామెర, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అలాగే జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నడికూడ మండలంలోని కొకొండ, ధర్మారం, సర్వాపురం గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎంపీటీసీ మేకల సతీష్ కోరారు. హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలిఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమగ్రంగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి..

- ఓదెలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలకు శ్రీకారం
- క్రీడా స్ఫూర్తికి కదం తొక్కిన విద్యార్థిని విద్యార్థులు



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 1 ప్రజావాణి :** భారత క్రీడా రంగానికి విశేష సేవలందించిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ఓదెల గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ ప్రారంభించారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధ్యాన్‌చంద్ క్రీడా ప్రస్థానాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా మైదానంలో విద్యార్థుల సందడి నెలకొనగా, వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై. రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తే భవిష్యత్తులో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయవచ్చన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదుపరి స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ వై. రమేష్ ఆకాంక్షించారు. విజయం సాధించిన క్రీడాకారులు మరింత కష్టపడి ముందుకు సాగాలని, ఆశించిన ఫలితం రాకపోయినా నిరాశ చెందకుండా మరింత సాధన చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన క్రీడలో ఆసక్తితో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థుల్లో అద్భుతమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, అలాంటి ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయి నుంచే తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలని కోరారు. క్రీడా పోటీల నిర్వహణలో వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. క్రీడాకారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ పోటీలు నిబంధనల ప్రకారం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ, ఎంఈఓ వై. రమేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, వివిధ పాఠశాలల పీడీలు, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సు ఊకే శిరీష మృతిపై తీవ్ర నిరసన

- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- సర్పంచ్ వరస మంగమ్మ,
- ఉప సర్పంచ్ పోదాం సుధాకర్
- ఉప్పుసాకలో సర్పంచ్ వరస.మంగమ్మ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**బూర్గంపాడు,( ప్రజావాణి) న్యూస్ సెప్టెంబర్ 1:** ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తోంది. విధుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న శిరీషపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడి, అనంతరం ఆమె మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. యువతి ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటనపై, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ దారుణ ఘటనకు నిరసనగా, శిరీషకు న్యాయం చేయాలని, ఆమె మృతికి కారణమైన నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.
గ్రామపంచాయతీ సర్పంచ్ వరస మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో గ్రామస్థులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొవ్వొత్తులు చేతబట్టి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ శిరీషకు న్యాయం చేయాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ వరస మంగమ్మ మాట్లాడుతూ శిరీష మృతి ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసిందన్నారు. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి నర్సుగా సేవలందిస్తున్న శిరీషపై జరిగిన దాడి అత్యంత బాధాకరమన్నారు. ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిందితుడిపై " ఎస్టీ " అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, వార్డు సభ్యులు కొరస.వెంకటేశ్వర్లు, ఆజ్మీర.బాబురావు, బొల్లి రామకృష్ణ మడకం.అరుణ,ధరావత్ జానకి, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ గాంధీ, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య ప్రసాద్,ఉప్పుసాక గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు

# కిడ్నాప్ కేసులో ముగ్గురి అరెస్ట్

- మైనర్ బాలిక అపహరణ కేసును ఛేదించిన పటాన్‌చెరు పోలీసులు







**పటాన్‌చెరు, సెప్టెంబర్ 1 (ప్రజావాణి):** మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను పటాన్‌చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. బాలికను అపహరించేందుకు ముందస్తుగా పథకం వేసి, ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై కట్టె, బీర్ సీసాలు, రాయితో దాడికి పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. పటాన్చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న మైనర్ బాలికతో మహమ్మద్ అలీం పాషా (24) పరిచయం పెంచుకున్నాడు. బాలికను వివాహం చేసుకోవాలని భావించిన అతడికి ఆమె తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో వారిని అడ్డుతొలగించుకుని బాలికను తన వెంట తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం తన స్నేహితులైన వడ్డే రాజేష్ అలియాస్ శివరాత్రి రాజేష్, ముద్దం రాజులతో కలిసి పథకం రూపొందించాడు.

అర్ధరాత్రి దాడి.. బాలిక అపహరణ

ఆగస్టు 30 అర్ధరాత్రి ముగ్గురూ కలిసి బాలిక కుటుంబం నివసిస్తున్న గుడిసె వద్దకు వెళ్లారు. బాలిక తండ్రిని బయటకు లాగి కట్టె, బీర్ సీసాలతో దాడి చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన తల్లిపై రాయితో దాడి చేశారు. అడ్డుగా వచ్చిన బాలిక సోదరిని కూడా కొట్టి నెట్టివేశారు. అనంతరం ప్రధాన నిందితుడు మహమ్మద్ అలీం పాషా మైనర్ బాలికను బలవంతంగా తన వెంట తీసుకెళ్లాడు.

గాలింపు చేపట్టి.. ముగ్గురి అరెస్ట్

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చేపట్టారు. సెప్టెంబర్ 1 ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో ప్రధాన నిందితుడు మహమ్మద్ అలీం పాషాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడి సహచరులైన వడ్డే రాజేష్ అలియాస్ శివరాత్రి రాజేష్, ముద్దం రాజులను కూడా అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు తమ నేరపాత్రను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

పలు సెక్షన్ల కింద కేసు

నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్ 331(6), 109, 137(2) ఆర్/డబ్ల్యూ 3(5), 64(2)లతో పాటు పోక్సో చట్టం--2012లోని సెక్షన్ 5, 6 కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల గత నేర చరిత్రపై కూడా ఆరా తీస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. మైనర్లు, మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని రామచంద్రాపురం డివిజన్ ఏసీపీ చి.వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

# నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీలకు స్వాగతం

- సెప్టెంబర్ 9న వరంగల్‌లో జిల్లా కమిటీల సదస్సు
- మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యక్రమాల రూపకల్పన

**హనుమకొండ ప్రజావాణి సెప్టెంబర్ 1 వరంగల్, సెప్టెంబర్ 1:**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో సంస్థాగత కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు జాతీయ స్థాయిలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సు రూపురేఖల్లో మార్పులు చేశారు.
ఇప్పటికే రద్దు చేసిన మండల కమిటీల స్థానంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీలకు స్వాగతం పలుకుతూ, ఆయా కమిటీల బాధ్యతలు, సంస్థాగత విధులు, భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు సంస్థ బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేయాలని నాయకత్వం సూచించింది.

సెప్టెంబర్ 9న జిల్లా కమిటీల సదస్సు


MADIGA RESERVATION PORATA SAMITHI (MRPS)
NATIONAL COMMITTEE
H.No. : 2-2-26/1, Flat - 303, Celosia Apartments, DD Colony, Opp SBH Bank, Bagh Amberpet, Hyderabad. Cell : 94407 23808.
Email : allindiamrps1994@gmail.com
Manda Krishna Madiga
Founder - President

తేది:- 01-09-2026
స్థలం:- హైదరాబాద్

సెప్టెంబర్ 9న వరంగల్ జరుగు జాతీయ సదస్సును
రద్దైన MRPS MSP జిల్లా కమిటీల మరియు ఇంచార్జుల
అలాగే గత మండల కమిటీల బాధ్యుల సదస్సుగా మార్చడమైనది.
సెప్టెంబర్ 10న వరంగల్ లో జిల్లా ఇన్చార్జిల మరియు
రద్దయిన MRPS MSP రాష్ట్ర జాతీయ కమిటీల బాధ్యుల జాతీయ సదస్సు.
అక్టోబర్ 7 న అమరావతిలో నూతన మండల కమిటీల జాతీయ సదస్సు

మూడు పేజీల జాతీయ సర్క్యులర్

MRPS MSP VHPS MSF MEF MMS MLF MJF MYS MKM RTCMEF సీనాసం సోషల్ మీడియా మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు సామాజిక ఉద్యమ నమస్కారాలు.

➡ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జిల్లా ఇన్చార్జిల జాతీయ సమావేశం జూమ్ ద్వారా (వీడియో కాన్ఫరెన్స్) నేడు జరిగింది.

➡ ప్రతి జిల్లాలో జరుగుతున్న నూతన గ్రామ మండల కమిటీల నిర్మాణ ప్రక్రియ మీద చర్చించడం జరిగింది

➡ వివిధ జిల్లాల ఇన్చార్జిలు ఇచ్చిన నివేదికల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో 1200 పైగా మండలాలు ఉంటే అందులో 60 శాతం మండలాల్లో నూతన కమిటీలు పడ్డాయి..

➡ ఇంకా తక్కువలో తక్కువ 40% మండలాల్లో నూతన కమిటీలు పడాల్సి ఉంది.

➡ నూతన మండల కమిటీల ప్రక్రియ సంపూర్ణంగా పూర్తి చేసుకున్నాకే అంటే వందకు వందశాతం అన్ని గ్రామ మండలాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిలకు నూతన కమిటీలు ఏర్పాటు చేసుకున్నాకే జాతీయస్థాయిలో నూతన మండల కమిటీల సదస్సు ఘనంగా జరుపుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించుకోవడం జరిగింది.

1

సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సును రద్దు చేసిన జిల్లా కమిటీల బాధ్యులు, జిల్లా ఇన్‌చార్జిలు, గత మండల కమిటీల బాధ్యులతో కూడిన ప్రత్యేక సదస్సుగా మార్చారు. ఆయా జిల్లాల్లో సంస్థాగత పరిస్థితులు, గత కమిటీల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

సెప్టెంబర్ 10న ఇన్‌చార్జిల సదస్సు

సెప్టెంబర్ 10న వరంగల్‌లో జిల్లా ఇన్‌చార్జిలతో పాటు రద్దు చేసిన రాష్ట్ర, జాతీయ స్థాయి బాధ్యులతో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సంస్థను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కొత్త కమిటీలను సమన్వయం చేయడం, ఉద్యమ కార్యక్రమాలను పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడంపై చర్చ జరగనుంది.

అక్టోబర్ 7న అమరావతిలో నూతన మండల కమిటీల సదస్సు

నూతనంగా ఏర్పాటు చేసిన మండల కమిటీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అక్టోబర్ 7న అమరావతిలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించనున్నారు. కొత్తగా ఎన్నికైన మండల కమిటీల ప్రతినిధులను ఈ సదస్సులో పరిచయం చేసి, వారికి సంస్థ ఆశయాలు, బాధ్యతలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.
నూతన కమిటీల ఏర్పాటు ద్వారా సంస్థను గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని నాయకత్వం పేర్కొంది. కొత్తగా ఎన్నికైన ప్రతి కమిటీ సభ్యుడికి అభినందనలు, స్వాగతం తెలియజేస్తూ సంస్థ ఆశయాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

# ప్రపంచ మార్కెట్ లో పలాస జీడిపప్పు ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతుంది

● పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి** జీడిపప్పు ఎగుమతులకు మరింత ప్రోత్సాహం.. పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ.-- ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస నియోజకవర్గం పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కె.విఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏపీ ఇ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జీడిపప్పు (కాష్యు)పై వర్క్‌షాప్, జీడిపప్పు ఎగుమతులపై అవగాహన సదస్సులో గౌరవ పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష గారు మాట్లాడుతూ.. పలాస ప్రాంతానికి జీడిపప్పు పరిశ్రమ ఎంతో కీలకమని, వేలాది కుటుంబాలకు ఈ పరిశ్రమ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. పలాస జీడిపప్పుకు దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా మరింత గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జీడిపప్పు ఉత్పత్తి, ప్రాసెసింగ్‌తో పాటు నాణ్యత ప్రమాణాలు, ప్యాకేజింగ్, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలు, ఎగుమతి విధానాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా స్థానిక పరిశ్రమను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.



స్థానిక జీడిపప్పు వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన పరిష్కారాల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
పలాస జీడిపప్పుకు అంతర్జాతీయ స్థాయిలో మరింత డిమాండ్ పెంచి, స్థానికంగా ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు జీడిపప్పు పరిశ్రమ ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి బాటలు



వేయడమే తమ లక్ష్యమని గౌతు శిరీష తెలిపారు.
ఈ అవగాహన సదస్సులో ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాస్ ఏపీ ఈ డి ఏ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ బాలాజీ ( వైజాగ్) ఆర్ పి నాయుడు ఏపీ ఈ డి ఏమల్ల కాంతారావు ,,మల్ల రామేశ్వరరావు , సిహెచ్ చంద్రశేఖర , డి హెచ్ ఓ , శాసన పూరి మురళి ,మల్ల సంతోష్ , రవిశంకర్ గుప్తా , ఆంధ్ర ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు, జీడిపప్పు పరిశ్రమ ప్రతినిధులు, వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వాహకులు, వివిధ కంపెనీల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం( పల్లె దవాఖాన) కు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్





**ప్రజావాణి సెప్టెంబర్ 1** ఆయుష్మాన్ ఆరోగ్యం అందరం పల్లె దావకానకు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్టెంట్ టి జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాల పరిశీలన కొరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఏమేమి ఉన్నాయి పేషెంట్లకు ఇచ్చిన మందులు సర్వీసెస్ గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించాలని జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తారని డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ గారు తెలుపుతూ డివిజన్లో ఉన్న అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం కొరకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నేషనల్ టి ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి అస్సేస్సార్ డాక్టర్ దినేష్ కుమార్ డాక్టర్ జి ఆర్ట్ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ అజయ్ వైద్యాధికారులు డాక్టర్ చందన డాక్టర్ మహోన్నత పటేల్ సిహెచ్ దిలీప్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం డిపిఓ స్వామి డిస్టిక్ హెల్త్ హెడిగేటర్ ప్రతాప్ గౌడ్ క్వాలిటీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్ సూపర్వైజర్ కొండపాక సదానందం క్వాలిటీ అసిస్టెంట్ అఖిల్ ఏఎన్ఎంలు వాణి మంజుల శ్రీముఖ మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి

● వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు పిలుపు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు పలాస నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
పలాస పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో



ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించాలని కోరారు.వైఎస్సార్ హయాంలో చేపట్టిన ఆరోగ్యశ్రీ, 108-104 సేవలు, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. ఆ పథకాల ద్వారా లబ్ధి పొందిన లక్షలాది కుటుంబాలు ఆయనను మహానేతగా స్మరించుకుంటున్నాయని తెలిపారు.
ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కలిసి రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వర్ధంతి వేడుకలను సేవా కార్యక్రమాలుగా జరపాలని సూచించారు. వైఎస్సార్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

# భోజనం చేసిన తర్వాత ఒక చిన్న బెల్లం ముక్క తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది.

**కూకట్పల్లి గ్రామం : (ప్రజావాణి) సెప్టెంబర్ 1 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**భోజనం చేసిన తర్వాత ఒక చిన్న బెల్లం ముక్క తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. మన పెద్దలు పూర్వకాలం నుండి పాటిస్తున్న ఈ అలవాటు వెనుక ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.ఎంజైముల ప్రేరణ: బెల్లం కడుపులో జీర్ణ ఎంజైములను



యాక్టివేట్ చేస్తుంది. దీనివల్ల తిన్న ఆహారం త్వరగా, సులభంగా అరుగుతుంది.గ్యాస్, అసిడిటీ దూరం: భోజనం తర్వాత వచ్చే కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలను ఇది నివారిస్తుంది.మలబద్ధకం నివారణ: ఇది సహజ విరేచనకారిగా పనిచేసి మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.రక్తహీనత (అనీమియా) నివారణఐరన్ సమృద్ధి: బెల్లంలో ఐరన్, ఫోలేట్ కంటెంట్ చాలా ఎక్కువ.రక్తం పెరుగుదల: రోజూ చిన్న ముక్క తీసుకోవడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగి, రక్తహీనత సమస్య తగ్గుతుంది.సహజసిద్ధమైన డీటాక్సిఫికేషన్లివర్ క్లీనింగ్: బెల్లం కాలేయం (కాలేజవతీ) నుండి హానికరమైన టాక్సిన్లను, వ్యర్థాలను బయటకు పంపి శుభ్రం చేస్తుంది.శ్వాసకోశ రక్షణ: ఇది ఊపిరితిత్తులు, గొంతును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. పొల్యూషన్ వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.స్వీట్ క్రేవింగ్స్ నియంత్రణభోజనం ముగిశాక చాలామందికి స్వీట్లు తినాలనిపిస్తుంది.ఆ సమయంలో చాక్లెట్లు, పంచదారతో చేసిన స్వీట్లకు బదులుగా చిన్న బెల్లం ముక్క తింటే బరువు పెరగకుండా క్రేవింగ్స్ అదుపులోకి వస్తాయి.

# పాలకులు మారినా మారని పలాస సర్కార్ ఆసుపత్రి పరిస్థితి

- ఈ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తీరులో మారడం లేదు
- మూడు సార్లు ఎమ్మెల్యేఆసుపత్రి ను ఆకస్మిక తనిఖీలు చేశారు.
- రెండు ఇల్లు సేవలు ల్లో సేవల ఇంట్లో చేస్తూ ఇక్కడ సంతకాలే?
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఇక్కడ వైద్యులు నిర్లక్ష్యం పై ఆరా తీస్తున్నారూ

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వము పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యము సేవలు అందించేందుకు కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నప్పటికీ ఆచరణలో అందుకు తగ్గట్టుగా ఇక్కడ సర్కార్ వైద్యము అందడము లేదని శ్రీకాకుళం జిల్లాలోని పలాస సర్కార్ ఆసుపత్రి నిదర్శనంగా నిలుస్తుందని చెప్పక తప్పదు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడ సర్కారు ఆసుపత్రి ను మూడు సార్లు ఆకస్మిక తనిఖీలు చేశారు. అయినా ఇక్కడ సర్కారు ఆసుపత్రి వైద్యులు తీరు మారడం లేదు.
ఇక్కడ సర్కార్ ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు రిజిస్టర్లో సంతకాలు పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తూ







లాభాలు పొందుతున్నారని ఇక్కడ విమర్శలు ఉన్నాయి .
సర్కార్ వద్ద జీతాలు ప్రైవేట్గా వైద్య సేవలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలీ



పలాస ప్రభుత్వ ఆసుపత్రి లో కొందరు సర్కారు డాక్టర్లు సర్కార్ వద్ద జీతాలు తీసుకొని, ప్రవేట్ ఆసుపత్రుల్లో ఆర్థిక ఆశతో వైద్యము చేయడం వల్ల సర్కార్ ఆసుపత్రి లో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులు పాడుతూ న్నారు. ఇక్కడ సంతకాలు పెట్టి రోగులకు తిప్పలు పెడుతున్న డాక్టర్లు పై చర్యలు తీసుకోవాలని బాదితులు కోరుతున్నారు.
ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహించిన ఉద్దానం డాక్టర్ జాబుకు రాజీనామా చేశారు ?పలాస కు చెందిన ఉద్దానం డాక్టర్ ప్రైవేటుగా ఆసుపత్రి పెట్టుకొని వైద్యసేవలు చేస్తూ ఇక్కడ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లకు ఐఎస్ఐహాల్ నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సు

● జిల్లా జనరల్ సెక్రటరీ బీఐఎస్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్



**జమ్మికుంట సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లకు ఐఎస్ఐహాల్‌మార్క్ తదితర నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారువినియోగదారుల చట్టం జిల్లా జనరల్ సెక్రటరీ బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) రిసోర్స్ పర్సన్ గరేపల్లి నిరూప రాణి ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశా వర్కర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారుఈ సందర్భంగా ముఖ్యంగా కిచెన్ వస్తువులు ఎలక్ట్రానిక్ పరికరాలు బంగారు ఆభరణాలు మందులు తదితర ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు ఐఎస్ఐ మార్క్ హాల్‌మార్క్ తదితర గుర్తులను పరిశీలించాలని సూచించారు వినియోగదారుల హక్కులు నాణ్యమైన వస్తువుల ఎంపిక మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారుఈ కార్యక్రమానికి ఎంఎల్‌హెచ్‌పీలు చందన సంధ్యారాణి హిమబిందు సంధ్య, ఏఎన్ఎం హెడ్ సరళ తదితరులు సహకరించారు ఆశా వర్కర్లకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించిన ఈ అవగాహన సదస్సు విజయవంతంగా ముగిసింది.

# సయ్యద్ పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 01:**పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.



ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎలినినో గురించి రైతులకు అవగాహన ఏవో.జి.సత్యనారాయణ

**వత్సవాయి సెప్టెంబర్ 1 మన ప్రజావాణి** మండలంలోని మక్కపేట మరియు గోపినేనిపాలెం గ్రామాల్లో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ తెలిపారు.మక్కపేట గ్రామంలో కేంద్ర సమగ్ర సస్యరక్షణ నిర్వహణ కేంద్రం( సి ఐ పి యం సి), విజయవాడ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ మానస , మౌనిక మరియు టెక్నికల్ అసిస్టెంట్ సోనాలి నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు పత్తి పంటలను పరిశీలించి, రసం పీల్చే పురుగుల ఉధృతి, ముఖ్యంగా పచ్చదోమ, తామర పురుగులు మరియు తెల్లదోమ ఉధృతిని పరిశీలించారు. పురుగుల నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు మరియు నివారణ చర్యలను రైతులకు వివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులందరూ తాము సాగు చేసిన పంటలన్నింటినీ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, అలాగే ఈ-కేవైసీ (ఈ-కెవై సి) కూడా



తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుత ఎల్‌నినో ( ఎ లినినో ) పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించి, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మక్కపేట సొసైటీ అధ్యక్షులు కట్టా దశరథ రామా



రావు,సొసైటీ సెక్రటరీ బాదినేని ప్రభాకర్ రావు , గోపినేనిపాలెం గ్రామశీలో కామినేని కిషోర్ కుమార్ , అలసకాని నవీన్ , కాకాని కోటేశ్వరరావు,వెటర్నరీ సిబ్బంది వెంకటరమణ, హనుమంతరావు ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.చక్రవర్తి ,గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న మరియు రైతులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ (KPHB) మెట్రో స్టేషన్ వద్ద రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు




**కూకట్పల్లి : (ప్రజావాణి) సెప్టెంబర్ 1 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**రాత్రి 10 గంటల తర్వాత మొదలయ్యే ఈ కార్యకలాపాలు అర్ధరాత్రి వరకు నిరంతరం కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.”పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదని వారు అంటున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com